సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి మే 30- ఆదివారం 5 జూన్, 2016 సంపుటి : 1 సంచిక 36 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

రోహిణీ కార్తెతో రాష్ట్రం అగ్నిగుండం

రాజధాని ప్రతినిధి : తీవ్రమైన ఎండ, వడగాలులు, ఉక్కపోత, కరెంటు కోతలతో జిల్లా వాసులు బెంబేలెత్తిపోతున్నారు. జూన్ 8 వరకు ఇదే పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. బైక్‌పై ప్రయాణం చేసేటప్పుడు, ఎండల్లోనూ ఫోన్లలో మట్లాడవద్దని ఎందుకంటే ఈ ఎండవేడిమికి అవి పేలిపేయే ప్రమాదం ఉందని సెల్‌ఫోన్ల యాజమాన్యాలు తెలియచేస్తున్నాయి. బైక్‌ల్లో టాంక్ నిండుగా పెట్రోలు కొట్టించినా ప్రమాదమేనని మెకానిక్‌లు చెబుతున్నారు. ఎండవేడిమికి పెట్రోలు ఆవిరయ్యి అగ్నిప్రమాదాలు జరుగుతాయంటున్నారు. ఇటీవల రెండు మూడు రోజులు అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఒక మోస్తరుగా చల్లబడినా, మూడు రోజుల నుంచి భానుడు హడలెత్తిస్తున్నాడు. ఏరోజుకారోజు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలతో పట్టణాలు, గ్రామాలు అల్లాడుతున్నాయి. ఇంట్లో నుంచి బయటికిరావాలంటేనే భయపడిపోతున్నారు. దీనికితోడు రోహిణీ కార్తికూడా తోడు కావటంలో జిల్లాలో అత్యధికంగా నందిగామలో 46 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. బందరులో 44, గన్నవరంలో44, విజయవాడలో44, గుంటూరు 43.5, కాకినాడ 46, నూజివీడులో44, తిరువూరులో 44, చల్లపల్లిలో 43 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. అలాగే తీవ్రమైన ఎండ, వడగాలుల తీవ్రతకు వృద్ధులే కాకుండా యుక్తవయసు వారి సైతం అనారోగ్యానికి గురై మృత్యువాత పడుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాలు గత నాలుగు రోజుల నుంచి నిప్పుల కొలిమిలా మారాయి. ఎండవేడిమి తాళలేక ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎన్నుకుంటున్నారు. ఎండకు వడగాలులు కూడా తోడవడంతో రాత్రి 11

వడగాలులతో అల్లాడుతున్న జనం

గంటల వరకూ వేడిగానే ఉంటోంది.

ఇప్పటివరకు ఒక్క నందిగామ నియోజకవర్గంలోనే దాదాపుగా 40 మంది వడదెబ్బకు గురై మృతి చెందారు. వీరుకాక మరెంతో మంది అనారోగ్యాలకు గురై ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతాన్నారు. రోహిణి కారై మొదలవడంతో వేసవి ఉష్ణోగ్రతలు మరికొన్ని రోజులు నిప్పల కొలిమిని తలపించనున్నాయి. ఈ ప్రభావంతో వడదెఎబ్బల మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉంటాయని తెలుస్తుంది. ఒకవైపు మండుటెండల తీవ్రత.. మరోవైపు తాగునీటి ఎద్దడితో జనంతో పాటు నశుపక్షాదులకు ప్రాణ సంకటంగా మారింది. ఈ ఉష్ణోగ్రతలు కారణగా తొమ్మిది గంటలకల్లా రహదారులన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. నిత్యకూలీలు, భవన నిర్మాణ కార్మికులు, చిరువ్యాపారులు, గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.ప్రస్తుతం వీస్తున్న వడగాల్పులు చాలా ప్రమాదకరమైనవని ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ మంచినీళ్లు తాగాలని అత్యవసరపరిస్థితుల్లో తప్ప ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బయటకు రావద్దని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.గంటగంటకు పెరిగే ఉష్ణోగ్రత వేసవి గాలులతో ప్రజలు తల్లడిల్లిపోయారు. శీతల పానీయాలకు, తాటిముంజలకు విపరీతమైన గిరాకీ పెరిగింది. పైరులు మలమల మాడిపోతున్నాయి. రోహిణికార్తెలో ఎండలకు రోళ్ళుపగులుతాయన్న నానుడి ఈఏడాది నిజమయ్యే పరిస్థితి సంభవించింది.

ఈవారం రాజధాని

- జూన్ 15 నుంచి విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మె
- జూన్ 5 వ తేది మైనారిటీలకు జాబ్ మేళా
- రాజధానిలో మరో 100 అడుగుల రోడ్డు నిర్మాణం
- పుష్కర పనులకు రూ.18.25 కోట్లలో టెండర్లు
- అద్దెలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటానన్న చంద్రబాబు.
- సచివాలయం తరలింపుపై గందరగోళం
- పుష్కర ఘాట్లను పరిశీలించిన డీజీపీ రాముడు
- జూన్ 8 నుంచి ఉద్యోగుల బదిలీ ప్రక్రియ
- విజయవాడ నుండి అమరావతికి వచ్చే ఏడాదికి రైల్వే లైన్ సర్వే పూర్తి : రైల్వే మేనేజర్ వేణుగోపాలరావు
- జూన్ 2నుంచి8 వరకు చంద్రన్న వారోత్సవాలు
- అగ్రవర్ణ పేదలకూ రిజర్వేషన్లు :ఏపీ సీఎం
- తెలంగాణ ప్రాజెక్టులు విభజన చట్టానికి వ్యతిరేకమే : సీఎం
- ప్రత్యేక హోదా కోసం కలసి పోరాడుదాం : చంద్రబాబు

తుళ్ళూరు మండలంలోని లింగాయపాలెం వద్ద అన్న ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోన్న దృశ్యం

రాజధానిలో అన్న క్యాంటీన్లు ఏర్పాటుకు సన్నాహాలు

రాజధానిప్రతినిధి, తుళ్ళూరు : నావ్యాంధ్రప్రదేశ్ అమరావతి రాజధాని ప్రాంతంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాజధాని ప్రాంతంలో భవన నిర్మాణ రంగం విస్తరించడంతో పాటు ప్రభుత్వపాలన ఈ ప్రాంతంనుంచే ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా రూ.5 లకే భోజనం అందించే ఏర్పాటు చేయడం జరుగుతుందని రాజధాని ప్రాంత రైతులు, వ్యవసాయ కూలీలలకు హామీ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల్లో ముందుగా ఎంపిక చేసిన 3-4 గ్రామాల్లో క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తుళ్ళూరు మండలంలోని రాయపూడి - లింగాయపాలెం గ్రామాల మధ్య ఉన్న కల్పన ప్యాబ్రిక్స్ భవనంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి .హైదరాబాద్‌కు చెందిన అక్షయపాత్ర పౌండేషన్ ద్వారా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తున్నారు. క్యాంటీన్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకునేందుకు అక్షయపాత్ర పౌండేషన్ నిర్వాహకులు సీఆర్‌డీఏ అధికారులు ద్వారా ప్రయత్నాలు జరుపుతున్నారు. ఇప్పటికే గ్రామపంచాయితీల మైకుల ద్వారా ప్రచారం చేయుంచారు. రాజధాని ప్రాంతంలోని రైతులు,వ్యవసాయకూలీలకు ప్రభుత్వం కొన్ని ప్రయోజనాలు కల్పిస్తానని హామి ఇచ్చింది.ఉచిత విద్య, వైద్యం,వృద్ధాశ్రమాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీలు ఇప్పటికి పూర్తి స్థాయిలో అమలు కాలేదు. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాజధాని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే భవన నిర్మాణ రంగంలో ఇతర జిల్లాల నుంచి కార్మికులు, కూలీలు పెద్ద సంఖ్యలో రాజధాని ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారని,భోజనానికి అధిక మొత్తం చెల్లించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహిస్తే కార్మికులు,కూలీలకు ఉపయోగకరంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. కాగా అన్న క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వం రూ.5లకే భోజనం ఏఏ వర్గాల ప్రజలకు అందిస్తారో ఇంకా స్పష్టత రాకపోవడం కొంత అయోమయంకు గురి చేస్తోంది.

లాంచీ ప్రయాణం పునరుద్ధరణ

కృష్ణానదిలో నీటి మట్టం గణనీయంగా తగ్గడంతో గత 20 రోజులుగా లాంచి ప్రయాణం నిలిచిపోయింది. తిరిగి కృష్ణానదిలోకి కొంత మేరకు నీరు వచ్చి చేరడంతో లాంచి ప్రయాణం మళ్ళీ మొదలైంది.

4లో

స్వరాజ్యం ఇక పరరాజ్యం

రాజధాని ప్రతినిధి, విజయవాడ : అభివృద్ధంటే ఆకాశహర్మ్యాలు జిలుగువెలుగులు, కార్లు, విదేశీయులు మొత్తం మీద ఒక్కమాటలో చెప్పాలంటే కేవలం కాంక్రీటు జంగిల్ కాదు. సామాన్యులు కూడా బ్రతకగలిగేది పేదలు కూడా పట్టెడన్నం రెండుపూటలూ తినగలిగేదని ఎపుడు గుర్తిస్తారు పాలకులు... అసలే విజయవాడ... ఆదో కీకారణ్యం.. ఎటుచూసినా అపార్టుమెంట్లే ..దానిలో వాహనాలు పెట్టుకునే సౌకర్యమే అంతంత మాత్రం ఏదో చీమలు పుట్టల్లో నుంచి వచ్చినట్లు అపార్టుమెంట్ల నుంచి జనాలు రావడం ఆఫీసులకు వెళ్లటం, పిల్లలు ఉదయం 7.30 నుంచి రాత్రి 7.30 వరకు కార్ఖానాలాంటి కార్పొరేట్ బడుల్లో పాఠాలు బట్టీ పట్టే యంత్రాలుగా మారి రాత్రి ఇంటికి వచ్చి టీవీలో వచ్చే డబుల్‌మీనింగ్ జబ్బర్‌దస్తులు చూసి పడుకోవడం మళ్లీ తెల్లారితే ఇదే తంతు...ఎప్పుడో ఒకటి రెండు రోజులు సెలవులు వస్తే పీడబ్ల్యుడీ గ్రౌండ్‌లకు వెళ్లి అపార్టుమెంటు పిల్లలంతా ఆడుకోవడం... అదే నగర బాలలకు పెద్ద భాగ్యం అని చెప్పుకోవాలి. ఇప్పటికే ఈ తరం పిల్లలు వెన్నెల్లో మంచాలేసుకుని కబుర్లు చెప్పుకుంటూ పడుకోవడం, ఆరున్నర ఏడుగంటలకే భోజనాలు చేసి నేలబండా, లేదంటూ చికుచుకుపుల్ల , దొంగపోలీస్ లాంటి ఆటలు ఆడుకోవడం తెలీదు. ఏతావాతా వారానికి ఒక్కసారి వచ్చే ఆదివారానికో, పండగలు పబ్బాలకు సెలవులు ఇచ్చినప్పుడు ఆడుకోవడానికి స్వరాజ్ మైదానానికి వెళ్లే అవకాశం కూడా లేదు. ఎందుకంటే ప్రభుత్వం చైనావారికి ఆ స్థలం కట్టబెట్టేసింది.... పీవీపీ లా అభివృద్ధి చేస్తాం ఇప్పుడున్న స్థలం కంటే రెండింతలు ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఊదరకొడుతుంది. ఎంతుంటే

➤ మిగతా 2లో..

స్వరాజ్ మైదానం

స్వరాజ్ మైదానంలో నిర్మాణాలు అక్రమం : ఈఏఎస్‌శర్మ

రాజధాని ప్రతినిధి,విజయవాడ : స్వరాజ్ మైదానాన్ని ప్రైవేటీకరణ చేసి వ్యాపారాభివృద్ధికి మార్చడం చట్టవ్యతిరేకం అని విశ్రాంత ఐఏఎస్ ఆఫీసర్ ఈఏఎస్ శర్మ అన్నారు. విజయవాడ కార్పొరేషన్ ఎట్టి పరిస్థితిల్లోనూ ప్రజలకు చెందిన భూముల్లో వ్యాపారాలకు అనుమతి ని ఇవ్వకూడదని స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్‌కల్లంకు లేఖ రాశామని ఆయన తెలిపారు. ప్రభాభీష్టం లేకుండా స్థలాలను ధారదత్తం చేస్తే న్యాయపరంగా సవాళ్లు ఎదుర్కోవలన్నారు. పబ్లిక్ సంస్థల స్థలాలు వాడుకోవాలంటే ప్రజల ఆమోదం ఉండాలన్న కోర్టు తీర్పు ఉందన్నారు. గతంలో

➤ మిగతా 2లో..

ఈ కూపన్‌తో 10% డిస్కౌంట్

SOUTHERN GRAND HOTELS
style. comfort. enjoy.
(Managed by Southern Travels Pvt. Ltd.)



Opp. Registrar's Office, GandhiNagar, Vijayawada
Call: 0866 - 66 77 777 | 96036 96030
www.hotelsoutherngrand.com

• Centralised A.C. with Banquet Hall • Complimentary Breakfast
• Complimentary Pick & Drop from
Railway Station / Airport / Benz Circle / Bus Stand

శాఖాహార వంటకాల్లో రారాజు
'సదరన్ గ్రాండ్'

సదరన్ గ్రాండ్ హోటల్స్ అందిస్తున్న పూర్తి శాఖాహార వంటకాలను ఆహారప్రియులు ఆస్వాదిస్తున్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశానికి చెందిన వంటకాలు, పూర్తి శాఖాహారంతో తయారైన తందూరి,చైనీస్, చాట్‌లతో పాటు, సాంప్రదాయక వంటకాలు, పరిశుభ్రమైన వాతావరణంలో నోరూరిస్తూ తయారవుతున్నాయి. దేశం అంతటా విస్తరించిన సదరన్ గ్రాండ్ హోటల్స్ తమ కస్టమర్లకు విలువైన సేవలు అందిస్తూ తమ భోజనశాలను 'ఆర్య'గా పరిచయం చేసింది.

రాజధాని వార్తలు
కలం

తట్టాబుట్టా సర్దుకు వచ్చేయండి...

జూన్ 27కల్లా ఉద్యోగులు రాజధాని వచ్చేయాలని ముఖ్యమంత్రి హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నిర్మాణ తొలిదశలోనే ఉన్న సచివాలయాలకు వెళ్లటం ఎలా, టేబుల్స్ ఏమిటి ? కంప్యూటర్లకు కరెంటు ఎలా? కనీస సౌకర్యాలు లేని ఈ సచివాలయంలో ఉండటం ఎలా అని ఉద్యోగులు తల్లడిల్లి పోతున్నారు. ఇదే సమయంలో అందరూ అద్దె భవనాలను చూసుకోవాలని, మూడు ఏళ్లకు లీజుకు తీసుకోవాలని కూడా ప్రభుత్వం ఆదేశించడంతో వారికి ఏమి చేయాలో పాలుపోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మనకు ఇంకా ఏడేళ్లు హైదరాబాద్‌లో ఉండటానికి అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు ఖాళీచేయాల్సిన అవసరం లేదు... మరోవైపు శరవేగంగా తాత్కాలిక సచివాలయం నిర్మాణమవుతుంది. ఇదంతా పక్కాగా పూర్తయిన తర్వాత వెళ్లవచ్చనుకుంటే మరీ ఆత్రంగా నెలరోజుల్లోపు రావాలనే హుకుం జారీ చేశారు. దీంతో ఉద్యోగులకు, అధికారులకు, రాజకీయనాయకులకు ఏంజరుగుతుందో అర్థంకాక తికమకమకతిక అవుతున్నారు. సచివాలయం పూర్తిచేస్తాం రమ్మంటే అదొక పద్ధతి, లేదూ... ప్రస్తుతానికి నిర్మాణాలు లేవు అద్దెభవనాల్లో కొనసాగుదాం అంటే అదొకపద్ధతి... అటూ ఇటూ కాకుండా సచివాలయం మొదలు బెట్టి, ఇప్పుడు మూడేళ్లవరకు అద్దెభవనాలు తీసుకొండని సర్క్యులర్ జారీ చేయడం ఉద్యోగుల్లో అసహనం పెరుగుతోంది. ఉద్యోగుల్లో చాలావరకు బీపీ, షుగర్ లాంటి జబ్బులతో సతమతమయ్యేవారే ఎక్కువ...దీంతో వారంతే వైద్యసదుపాయాలు కూడా దగ్గరలో ఉండాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతం రోడ్డు, బస్సు సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. షెడ్యూల్ 9,10 ఉద్యోగులు తప్ప మిగతావారంతా జూన్ 27నాటికి తాత్కాలిక రాజధాని నుంచి విధులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ కాగానే ఉద్యోగులంతా ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఎలా వెళ్లేదని, వారి సంఘాల నాయకులను నిలదీయడం జరిగింది. అయితే వారెవరు ప్రభుత్వాన్ని నిలదీసి అడిగే సాహసం చేయకుండా ఉద్యోగులకే నచ్చచెప్పే ప్రయత్నం చేస్తున్నారు. తమ పిల్లల స్థానికత్వం పై కూడా తెలుపకుండా ఇప్పటికిప్పుడు రాజధానికి తరలిరావాలనడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. వెలగపూడి వెళ్లాలంటే విజయవాడ నుంచో, లేదంటే గుంటూరు నుంచో వెళ్లాల్సి ఉంటుందని, అయితే అందుకు తగ్గ బస్సు వసతులు కూడా లేవని వారు వాపోతున్నారు. విజయవాడ నుంచి అరగంటకు ఒక బస్సు ఉండటం, ఇప్పటికే అవి రాజధాని ప్రాంతంలో నెలకొల్పిన బ్యాంకు ఉద్యోగులు వాటిలో వెళ్లటంతో బస్సులు క్రిక్కిరిసి ఉన్నాయని, అందునా అరగంటకు ఒక బస్సుంటే ప్రస్తుతం వెళ్లే 2,500 మందికి ఏమాత్రం కుదరదని వారు ఉద్యోగ సంఘాల లీడర్లను నిలదీస్తున్నారు. అయితే ఇంతవరకు రాష్ట్ర మంత్రివర్గం ఆర్టీసీ బస్సుల గురించి ఏ మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. తక్షణమే ఆర్టీసీ బస్సు సౌకర్యాలు వెంటనే తగిన విధంగా పెంచాలని వారు కోరుతున్నారు. అలాగే బ్యాచిలర్ రూములను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తే బావుంటుందని కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మహిళా ఉద్యోగులు ఇంతకు ముందు వచ్చినప్పుడు మంత్రి కామినేని శ్రీనివాస్‌ను మౌలిక సదుపాయాలపై నిలదీసారు. దానికి స్పందించిన ఆయన నీళ్లను ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామని, విద్యుత్‌ను యుద్ధప్రాతిపదికన అందిస్తామన్నారు. అంతేకాకుండా సచివాలయానికి రోడ్డు మార్గాన్ని త్వరితగతిన నిర్మిస్తామన్నారు. ప్రస్తుతానికి ఆ ఏర్పాట్లు ఏమీ జరగలేదు. సరికదా సమయం మాత్రం ఆసన్నమవుతోంది. ఏది ఏమైన ప్రభుత్వం ఉద్యోగులను వెతలకు గురిచేయకుండా సమగ్ర అభివృద్ధి జరిపి, వారికి సదుపాయాలు కల్పించిన తర్వాతే ఇక్కడికి వారిని ఆహ్వానించడం సరైన పద్ధతి... ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకం అనే అభిప్రాయం నాటుకు పోయింది. దాన్ని నివారించాలంటే వారిని అర్థం చేసుకొని వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత నివ్వడమే ప్రభుత్వ తక్షణ కర్తవ్యం కావాలి.

టెర్రరిజం పై సమిష్టి పోరాటం

చైనా సహకారం కోరిన ప్రణబ్

బీజింగ్ : టెర్రరిజం పై పోరాటం జరిపేందుకు ఐక్యరాజ్య సమితిలాంటి అంతర్జాతీయ వేదికలపై సహకరించాలని సమితిలాంటి అంతర్జాతీయ వేదికలపై సహకరించాలని చైనాను భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కోరారు. టెర్రరిస్టులలో మంచి చెడు అన్నదేమీ లేదు. అణుసరఫరాల గ్రూపులో భారతదేశం చేరాలని కోరుకుంటున్నదని, ఆచరణ సాధ్యమైన అణ్వస్త్ర వ్యవస్థ ఏర్పాటుకు చైనా సానుకూల పాత్ర నిర్వహించాలని ప్రణబ్ ముఖర్జీ బీజింగ్‌ని కోరారు. చైనా అధ్యక్షులు జిన్‌పింగ్,ప్రధాన లీ కెకియాంగ్‌లతో గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య 80 నిముషాలపాటు చర్చలు జరిగాయని భారత విదేశాంగ శాఖ కార్యదర్శి ఎస్. జయశంకర్ మీడియాకు తెలియజేశారు. నేతలు అరమరికలు లేకుండా మాట్లాడుకున్నారని, రెండు దేశాలకు సంబంధించిన సున్నితమైన ఆందోళన కరమైన అంశాలను పరస్పరం గౌరవించుకోవాలని రాష్ట్రపతి కోరినట్టుగా జయశంకర్ తెలిపారు.

స్వరాజ్ మైదానంలో నిర్మాణాలు అక్రమం : ఈఏఎస్‌శర్మ

➢ మొదటి పేజీ తరువాయి

పంజాబ్ కమ్యూనిటీ ల్యాండ్‌ను ప్రైవేటు పరం చేయడం కుదరదని కోర్టు తీర్పు ఉందన్నారు. ప్రభుత్వం ట్రస్టీగా ఏర్పడి ప్రభుత్వ భూములను ప్రజోపయోగంగా వాడాలని ఆయన అన్నారు. టాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ సాంబిరెడ్డి మాట్లాడుతూ స్వరాజ్ మైదానాన్ని ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు అప్పగించడం ప్రజల్ని మోసగించడమేనన్నారు. గతంలో అనేక ప్రజాకార్యక్రమాలకు వేదికగా ఈ మైదానం నిలిచిందన్నారు. ఎగ్జిబిషన్లు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు, రాజకీయ, సాంస్కృతిక , సామాజిక కార్యక్రమాలు ఇక్కడ జరిగేవన్నారు. నిర్మాణాల అనంతరం ఇక్కడ 1,7500 మందికి మాత్రమే వెలుసుబాటు ఉంటుందని, ప్రభుత్వం చెప్పినట్టు 2.5 శాతం ఎక్కువ స్థలం వచ్చే అవకాశం లేదన్నారు.

స్వరాజ్యం ఇక పరరాజ్యం

కూల్చివేతకు గురయ్యే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, నీటిపారుదల శాఖ, ఆయకట్ట అభివృద్ధి శాఖ భవన సముధాయములు

➢ మొదటి పేజీ తరువాయి

మాత్రం ఏమిటి అదంతా డబ్బున్న వారిచేతిలోకి వెళిపోతుంది... ఏం ఆడాలన్న డబ్బులు కట్టాలి... కళ్లముందే పిల్లల స్వర్గం రెక్కలు కట్టుకొని ఎగిరిపోతుంది... వారి అభిప్రాయాలు

గగన్ : మేం అపార్టుమెంటుల్లో ఉంటున్నాం...ఎప్పుడైనా సెలువలు వచ్చినప్పుడు ఇక్కడికి వచ్చి ఆడుకుంటాం...ఏదో గంటాగంటన్నర ఆడుకోవాలంటే అపార్టుమెంటు సెల్లార్లలో ఆడతాం అయితే అది చాలా కష్టం ఎవరోఒకరు అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు....అయితే స్కూలు తెరిచిన ప్పుడు, పరీక్షలప్పుడు పూర్తిగా ఆటలు బంద్ చేస్తాం... సెలవలప్పుడు మాత్రమే ఇక్కడికి వెళ్లి ఆడతాం... ఇప్పుడు అదికూడా లేదంటే ఏంచెయ్యాలో తెలియడం లేదు... అక్కడ ఆ స్థలం ఆడుకుంటానికి వదిలిపెడితే నే బావుంటుంది...

అమీర్ : నేను మా అపార్టుమెంటు పిల్లలు ఇక్కడ ఆడుకుంటానికి వస్తాం... ఇప్పటికే అపార్టుమెంటుల్లో ఇరుకుగానూ, రోడ్లపై ట్రాఫిక్‌తోనూ ఆడుకోవడం కుదరక నానా అవస్తులు పడుతున్నాం...ఇక పీడబ్ల్యుడీ గ్రౌండ్‌ను కూడా ఇచ్చేస్తే ఏం చేస్తాం... ఇది చాలా దారుణం...

ఫాతిమా : మేము ఈ ఇంట్లో గత 50 ఏళ్లుగా ఉంటున్నాం... మా ఆయన ఇరిగేషన్ డిపార్టుమెంటులో పనిచేసేవారు... ఆయన చనిపోయిన తర్వాత మా అబ్బాయికి కాంట్రాక్టు ఉద్యోగం ఇచ్చారు. వచ్చే జీతం అంతంత మాత్రమే... ఇప్పుడు పీడబ్ల్యుడీస్థలంలో ఉన్న ఇళ్లు, ఆఫీసులను కూడా ఖాళీ చేయమంటున్నారు. ఈ ఆఫీసు ఫైళ్లు పట్టుకొని ఎక్కడ తిరుగుతాం.. చెప్పండి... మాకు ఇంకా ఏ ప్రత్యామ్నాయం చూపలేదు... ఏ ఇంటి అద్దె అడిగినా పదివేలు, పదిహేనువేలు అడుగుతున్నారు. మేం ఎలా బ్రతకాలి అంటూ కన్నీరు పెట్టుకున్నారు.

ధనుష్ : (9వ, తరగతి)నేను నాఫ్రెండ్స్ హాలిడేస్ అప్పుడు ఇక్కడికి వచ్చి ఆడుకుంటాం... ఇప్పుడు దీని చుట్టూతా గోడకట్టడంతో రైతుబజారు నుంచి తిరిగిరావాల్సి వస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని కూడా పూర్తిగా మూసి కాంప్లెక్సులు నిర్మిస్తే ఎక్కడ ఆడుకోవాలో తెలియడం లేదు.

ఎస్‌కే ఫాతిమా : సింగ్‌నగర్, చిట్టీనగర్ పోరంకి, ఇంకా చాలా దూరంనుంచి ఇక్కడికి టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ నేర్చుకుంటానికి ఇక్కడికి వస్తారు. దాదాపు అరడజను కార్ డ్రైవింగ్ స్కూళ్లు ఈ మైదానంలోనే డ్రైవింగ్ నేర్పుతున్నాం... ఇప్పుడు ఇక్కడ తీసివేస్తే ఇంకెక్కడ నేర్పాలో తెలియడం లేదు. మహాసభలు, ఎగ్జిబిషన్లు అన్నీ ఇక్కడ నిర్వహిస్తారు. నగరం నడిబొడ్డున ఉన్న స్థలం ప్రభుత్వం విదేశాలకు అప్పగిస్తే రాబోయే అవసరాలకు ఎంతోదూరం వెళ్లవలసి వస్తుంది. కాబట్టి ఇక్కడ స్వరాజ్ మైదానాన్ని ప్రభుత్వం వదిలేస్తేనే ప్రజోపయోగంగా ఉంటుంది.

పొట్నూరి. రమేష్ : స్వరాజ్ మైదానం విస్తీర్ణం 21 ఎకరాలు. రహదారులు పోనూ ప్రస్తుతం 18.5 ఎకరాలు ఉంది. కృష్ణలంక పరిసర ప్రాంతాల నుంచి పిల్లలు మైదానంలో ఆడుకోవడానికి వస్తారు. రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన కార్యాలయం కోసం ఇరిగేషన్ శాఖలోని ఒక ఆఫీసును క్యాంపుకార్యాలయంగా ఏర్పాటు చేసుకున్నారు. అయితే భద్రతా దృశ్యా మిగతా ఇరిగేషన్ కార్యాలయాలను కూడా స్వరాజ్ మైదానంలోకి తరలించారు. ఇందుకోసం నూతన నిర్మాణాలు చేశారు. ఇరిగేషన్ శాఖకు రాష్ట్రంలో చాలా చోట్ల స్థలాలు, నిధులు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగీకరిస్తే వేరేచోట ఇరిగేషన్ కార్యాలయాలు నిర్మించుకుంటాం... ముఖ్యమంత్రి దీనిపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటున్నా....

ప్రజల మనిషి

గౌ॥ కె.ఇ.కృష్ణ మూర్తి (ఉప ముఖ్యమంత్రి) రెవిన్యూ,స్టాంప్స్,రిజిస్ట్రేషన్ల శాఖల మంత్రివర్యులు	
సెల్	: 94404 29999
మెజారిటీ	: 7,639
నియోజకవర్గం	: పత్తికొండ
జిల్లా	: కర్నూలు
పుట్టినతేది	: 1938 అక్టోబరు 2
జన్మస్థలం	: కంబాలపాడు
విద్యార్హత	: యం.ఎ.,యల్.యల్.బి.
తల్లిదండ్రులు	: మారమ్మ,మాదన్న
భార్య	: పద్మావతి
సంతానం	: శ్యాంబాబు, హరిబాబు,ఉమ,విజయ

డోన్ నుంచి పలుమార్లు విజయం సాధించిన కె.ఇ.కృష్ణమూర్తి విషయంలో అనేక విలక్షణతలు కనిపిస్తాయి. అయిదుసార్లు డోన్ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ప్రజల అభిష్టానికి అనుగుణంగా రాజకీయ జీవితాన్ని మలుపులు తిప్పినట్లు ఆయన తీరును పరిశీలించిన వారికి అవగతమవుతుంది. 1978లో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా గెలుపొందిన ఆయన, 1983 నాటికి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 1985లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసినపుడు విజయలక్ష్మి ఆయన్నే వరించింది. అయిదేళ్ళు వ్యవధిలో తిరిగి 1989లో కాంగ్రెస్ తరుపున నిలబడినా కూడా విజయం సొంతం చేసుకున్నారు. ఇవన్నీ పార్టీల మార్పిడికి సంబంధించినవని విమర్శకులు అభిప్రాయపడినా, ప్రజల అభిప్రాయాలు, అనుయాయుల ఆలోచన మేరకే ఆయన నడచుకొంటూ విజయాలను అందుకొంటున్నారన్న విషయం స్పష్టమౌతుంది. సమర్థుడైన నాయకునికి పార్టీల అండదండలు అవసరం లేదని ప్రజల సమస్యల పరిష్కారదిశగా పయనిస్తే ఆదరిస్తారని రుజువు చేశారు. రెండుసార్లు గెలుపు అధికారపక్షానికి 1983,2009 చెందినవి కాకపోవటంవల్ల పూర్తి కాలాన్ని ప్రజాసేవకే కేటాయించారు. అటు ఓటర్లలో అభిమానాన్ని పెంచి నాల్గు సార్లు వరస విజయాలను అందించింది. ఆయన విజయాల్లో, వ్యవహారశైలిలో ఏ విధంగా విలక్షణత స్పష్టమౌతుందో ఆయన పేరు కూడా అలానే వుంటుంది. ఆయన పూర్తి పేరు కంభాలపాడు ఈడిగ కృష్ణమూర్తి. అలాచెప్పితే ఆ నియోజక వర్గంలో ఇప్పటికీ చాలామంది తెలియదు. కె.ఇ.కృష్ణమూర్తి గానే చిరపరచితుడు, స్థిరపరచితుడు.

విద్యాభ్యాసం ఉద్యోగం

స్వగ్రామం కంఢాలపాడులోనే అయిదవ తరగతి పూర్తిచేశారు. ఆపైన కర్నూలుకు చేరి బి.ఎ.పూర్తిచేశారు. యం.ఎ.పూర్తిచేశాక, యల్. యల్.బి.పై దృష్టిపెట్టారు. అందుకోసం మధ్యప్రదేశ్‌లోని సాగర్ విశ్వ విద్యాలయంలో చేరారు. ప్రాథమిక విద్యదశలో చదువుపై దృష్టినిలిపిన రోజులు చాలా తక్కువ. చదువుల్లో వెనకబడినా ఆటల్లో కూడా పాల్గన్నారు. స్నేహితులను వెంటేసుకొని ఆటలాడటానికి,షికార్లు చెయ్యటానికి ఎక్కువ సమయం కేటాయించే వారు. సాగర్ విశ్వవిద్యాలయంలో చేరాక,అలాంటి దినచర్యకు పుల్‌స్టాప్ పెట్టాల్సి వచ్చింది. సాగర్ కళాశాల అడవి మధ్య వుంది. ఇతర ప్రపంచంతో సంబంధంలేనట్లు వుంటుంది. సౌకర్యాలుండేవి కావు. సీనియర్ విద్యార్థులు తెలుగువారిని చిన్నచూపు చూసేవారు. అలాంటి వాతావరణంలో ఆటలాడే అవకాశం వుండేది కాదు. చదువుపై దృష్టి కేంద్రీకరించక తప్పింది కాదు. అక్కడ నుంచి వచ్చాక ఆల్విన్ కంపెనీలో ఆడిటర్‌గా ఉద్యోగంలో చేరారు. అదికూడా దామోదరం సంజీవయ్య రికమెండెషన్‌తో నెలకు అయిదువందల రూపాయల జీతం. తిండిఖర్చు, ఇంటిఖర్చు వుండేదికాదు. తండ్రి మాదన్నకు ప్రభుత్వ క్వార్టరు వుంది అందెలో వుంటూ,తిటూ జీతం స్నేహితులకుఖర్చు చేసేవారు. గ్రూప్‌వన్ పరీక్షలకు ప్రిపేరయ్యారు. మార్కులు తగ్గాయి. అవకాశం దక్కలేదు. చిన్నతనం నుంచి స్నేహితులతో కలిసి తిరగటం,వారిని కమాండ్ చేయటం అలవాటయింది. అదే ఆయనలో నాయకత్వ లక్షణాలు ప్రభలటానికి కారణమైంది.

కె.ఇ.కృష్ణ మూర్తి (ఉప ముఖ్యమంత్రి)

ఉట్టిపడే తెలుగుదనం

కృష్ణమూర్తి వేషధారణలో తెలుగుదనం ఉట్టిపడుతుంది. తెల్లచొక్కా, తెల్లపంచెతో హుందాగా కనిపిస్తారు. కళాశాలలో చదువుకునే కాలంలోనే, కొద్దిరోజులు ఉద్యోగంలో కొనసాగినపుడు ఆయన ఫ్యాంటు ధరించి వుంటారు. రాజకీయ ప్రవేశం పంచెకట్టుతో మొదలైంది. మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితం పంచెకట్టుకే పరిమితమైంది. నందమూరి తారక రామారావును ఆకర్షించటానికి ఇదే కారణమని కృష్ణమూర్తి అభిప్రాయపడుతుంటారు. నిశ్చలమైన అభిప్రాయాలు ఆయనకున్నాయి. ముక్కుసూటిగా వ్యవహరించటం ఆయనతత్వం. నచ్చకపోతే వైదొలగటం ఆయన నైజం. అదే ఒకానొకపుడు తెలుగుదేశంకు దూరంగా నడిపింది. పార్టీనుంచి బయటకు వెళ్ళటానికి దారితీసిన పరిస్థితులను ఆయన ఏకరువు పెట్టినపుడు, ఆయనది ఎంత సున్నిత మనస్వత్వమో అవగతమౌతుంది. ఒకానొకదశలో మంత్రివర్గ నిర్ణయాలు బయటకు వెళ్ళటం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి ఆగ్రహించి, మంత్రులతో రాజీనామా చేయించారు. ఒక విధంగా చెప్పాలంటే అది అవసరమే కావచ్చు. అలాకాకుండా సున్నితంగా చెప్పి తప్పుద్రోవకు మళ్ళిన వారిని మందలించాల్సింది. ఆ సంఘటనే పార్టీని వీడటానికి కూడా కారణమంటారు కృష్ణమూర్తి. ఆ సంఘటన ఆయనకు పెద్దమచ్చను ఆపాదించి పెట్టింది. "ముఖ్యమంత్రి నియంత" అని ప్రతిపక్షాలు బహుళంగానే ప్రచారం చేశాయి. ఆసంఘటన ఆయనకే 'డేమేజ్' అయింది. నేను పార్టీకి వీగినా తీర్చిదిద్దారు. శాసనసభలో మహారథుల్లాంటి ప్రతిపక్షనేత లుండేవారు.డా॥ రాజఖరరెడ్డి, మైసూరారెడ్డి, దివాకరరెడ్డి,రాంభుపాల్‌రెడ్డి లాంటి వారిని ఎదిరించే విధంగా నన్ను రామారావు తీర్చిదిద్దారు. నా విషయ పరిజ్ఞానానికి ,వాక్పటిమను మెచ్చుకుని భుజం తట్టిన సందర్భాలెన్నో వున్నాయి. నాకూ కొంచెం ఆవేశం ఎక్కువే కావచ్చు. అందువల్లనే అప్పుడు పార్టీని వదిలాను అంటారు కృష్ణమూర్తి గతాన్ని నెమరు వేసుకుంటూ.

ఉమ్మడి కుటుంబం

కర్నూలు జిల్లాలో అతి పెద్దకుటుంబంగా మాదన్నగారి కుటుంబం గుర్తింపు పొందింది.కృష్ణమూర్తి నల్గురు సోదరులు, నల్గురు సోదరీమణులు. చిన్నా పెద్ద కలిసి యాభైమంది వరకు వుంటారు. మాదన్న మరణించాక కృష్ణమూర్తి కుటుంబపెద్ద . ఇంట్లో ఏవిషయంలో నైనా తుది నిర్ణయం వారిదే. కుటుంబంలోని వారు ఎక్కడ,ఎలావున్నా ,ఏడాదిలో కనీసం రెండుసార్లు స్వగ్రామానికి,స్వంత ఇంటికి చేరాలి. గౌరినోము,దసరా పండుగలు కలిసికట్టుగా నిర్వహించాలి. అంతా ఐకమత్యంగా ఉంటారు.

డోన్ నియోజకవర్గ ప్రత్యేకతలు

డోన్ నియోజకవర్గంకు వి.ఐ.పి. నియోజకవర్గంగా గుర్తింపు వుంది. 1962లో విజయం సాధించిన నీలం సంజీవరెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అటు తర్వాత 1967లో హిందుపూర్ లోక్‌సభ స్థానం నుంచి 1977లో నంద్యాల నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. కేంద్రమంత్రిగా, పార్లమెంటు స్పీకరుగా కొనసాగటమే కాక భారత ప్రథమ పౌరుని హోదా కలిగగిన భారత రాష్ట్రపతి గాకూడా బాధ్యతలు నిర్వహించురు. కోట్ల విజయభాస్కరరెడ్డి డోన్ నుంచి శాసనసభకు ఎన్నికకావటమే కాక ఒకసారి శాసనమండలికి, ఆరుసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభాకర్‌లు మంత్రులుగా కొనసాగిన చరిత్ర డోన్ నియోజకవర్గానికి సొంతమైంది.

అనుకోకుండానే రాజకీయాల్లోకి అడుగు

కె.ఇ. కుటుంబం రాజకీయ నేపధ్యం కలిగించే కృష్ణమూర్తి తండ్రి మాదన్న కర్నూలు శాసనసభ్యునిగా పనిచేశారు. ఆ తర్వాత శాసనమండలి సభ్యునిగా కూడా కొనసాగారు. వీటన్నంటికి మించి ఆయనకు దామోదర సంజీవయ్యతో సన్నిహిత సంబంధాలుండేవి. బదుగు బలహీన వర్గాలవారు తరచుగా వారి ఇంటికి వచ్చి, ఇబ్బందులను చెప్పుకొనేవారు. అన్నాయం జరిగినట్టు గ్రహిస్తే మాదన్న సహించేవారు కాదు. చిన్నా పెద్ద,ధనిక బీద అనే తేడాలు లేకుండా అందర్నీ మందలించేవారు. మంచిగా బ్రతకమని సలహాలిచ్చేవారు. ఇలాంటి సంఘటనలు తరచుగా ఇంటిలో చూస్తున్న కృష్ణమూర్తి వాటిలో తలదూర్చేవారు కాదు. ఎవుడైనా కల్పించుకొంటే తండ్రి మందలించేవారు. అందువల్ల చిన్నతనంలోనే రాజకీయంపట్ల విరక్తి పెంచుకొని , స్నేహితులతోనే కాలం గడిపేవారు. కాంగ్రెస్ పార్టీరెండుగా చీలింది. ఇందిరాగాంధీ నాయకత్వంలోని వారు కాంగ్రెస్ (ఐ) గాను, మరొకగ్రూపు వారు. కాంగ్రెస్ (ఆర్)గా స్థిరపడిపోయారు. 1978లో కాంగ్రెస్ (ఐ) ఆభ్యర్థిగా డోన్ నియోజక వర్గంలో కె.ఇ మాదన్నను నిలబెట్టటానికి ప్రయత్నాలు జరిగాయి. ప్రయత్నాలే కాదు ఆయన పేరును అధిష్టానం ఖరారు చేసిందికూడా. ఆవాంతరం వచ్చిపడింది. ఆయన ఆనారోగ్యం పాలయ్యారు. పోటీ చేయగల స్థితిలో లేరు. రాత్రింబవళ్ళు శ్రమించి, పలు గ్రామాలు పర్యటించి, తన అభ్యర్థిత్వం గురించి చెప్పి, తనకు ఓటేయమని అభ్యర్థించారు. ఆతిరుగుడే ఆయన్ని అనారోగ్యం కు గురించేసిందని అనుయాయుల నమ్మకం. అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోవటంతో అధిష్టనం కృష్ణమూర్తికి కబురు పెట్టింది. డోన్‌నుంచి పోటీ చెయ్యమంది. అయిష్టత వ్యక్తం చేసినా ఫలితం తక్కలేదు. పలువురు ఒత్తిడి మేరకు నామినేషన్ వేశారు.

"ఇష్టంలేని పెళ్ళికి బాజాలెందుకని" అనే సామెతలా ప్రచారానికి కూడా వెళ్లలేదు. అయినా విజయం సాధించారు. అదికూడా భారీ మెజారిటీతో ఆరోజుల్లో ఒక శాసనసభ్యుడు 30 వేల మెజారిటీతో గెలుపొందటం అద్భుతం క్రింద లెక్కపైగా ఆయన ఓడించింది కాంగ్రెస్ అభ్యర్థి మాజీ శాసన సభ్యుడు మేకల శేషన్నను, 1978 ఎన్నికలకు కొన్ని ప్రాంతాలో జనతా పార్టీ గాలివీచి, కొందరు అభ్యర్థులు గెలిచినా, డోన్‌లో మాత్రం జనతా అభ్యర్థి మూడవ స్థానానికే పరిమితమయ్యారు. ఆవిధంగా అనుకోకుండా రాజకీయ ఆరంగేట్రం చేసిన కృష్ణమూర్తి శాసనసభలో అడుగు పెట్టారు. తొలిగెలుపులోనే మంత్రివర్గంలో కాలుపెట్టారు. ఆయన శాసనసభకు మాత్రమే పరిమితం కాలేదు. 1999లో కర్నూలు నుంచి పార్లమెంటుకు పోటీ చేసి ఘనవిజయమే సాధించారు. కాంగ్రెస్ కాకలుతీరిన యోధుడుగా గుర్తింపు పొందిన కోట్ల విజయభాస్కరరెడ్డి ఓడించారు.

మనుషులు కనపడకుండా నగలు వేసుకున్న వీరు తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డు కాంట్రాక్టర్ల కుమార్తెలు..
చూడండి ఈ తండ్రి కూతుళ్ళ నగలు... ఒక్కసారి ఆలోచించండి మన సమాజంలో అనాధబాలలు,వృద్ధులు ఎంతో మంది ఉన్నారు.
వారికి సహకరించడం మానవత్వమని గుర్తించండి... మానవ సేవే మధవ సేవ

అంబేద్కర్ విగ్రహం ప్రారంభానికి సన్నాహాలు

రాజధానిప్రతినిధి, తుళ్ళూరు : మండల కేంద్రమైన తుళ్ళూరు దళితవాడలోని కమ్యూనిటీ హాలు వద్ద నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు.అంబేద్కర్ విగ్రహానికి రంగులు వేయడం,ఫెన్సింగ్ తదితర ఏర్పాట్లు పూర్తి చేస్తారు.జూన్ మొదటి వారంలో అంబేద్కర్ గ్రామ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహణ కమిటి ప్రప్రథమంగా తెలిపింది.

రాజధానిలో ప్రపంచ బ్యాంకు బృందం పర్యటన

రాజధానిప్రతినిధి, తుళ్ళూరు : రాజధాని ప్రాంతంలో గురువారం ప్రపంచ బృందం పర్యటించింది. రాజధానిలో రహదారుల నిర్మాణం, కొండవీటి వాగు స్థితిగతులు భూములు ఇచ్చిన రైతులు,వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు సీఆర్‌డీఏ అధికారులను అడిగి వివరాలు సేకరించారు. రాజధానిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణం,ఉద్యోగుల రాక తదితర విషయాలపై సమావేశంలో చర్చించారు. సిఆర్‌డీఏ ల్యాండ్ డెరెక్టర్ బియల్. చెన్నకేశవులు, ఐటి డెరెక్టర్ యన్ ప్రభాకర్ రెడ్డి రాజధాని అంశాలను ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులకు వివరించారు.

తల్లిదండ్రుల కలల పంట హేమ

ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత స్థానంలో చూడాలని అహరహం కష్టపడుతుంటారు. అడక్కముందే అన్నీ అమర్చుతారు. మంచి మంచి స్కూళ్లలో చేర్చుతారు. ఖర్చు ఎంతైనా సరే ఉన్నత స్థానంలో తమ పిల్లల భవిష్యత్‌ను చూడాలనుకుంటారు. అయితే వారి కష్టాన్ని తమ కష్టంగా అర్థం చేసుకొని వారి ఆకాంక్షలలను నెరవేర్చాలనే పిల్లలు చాలా కొద్దిమందే ఉంటారు. అలాంటి పిల్లలున్న మాచాని వీరన్న , కళావతి నిజంగా అదృష్టవంతులే...

హేమలతను అభినందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

టాప్ ర్యాంక్ వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..

ఈ దంపతులకు ముగ్గురు ఆడపిల్లలు సౌజన్య, హేమలత, జయశ్రీ. సౌజన్య అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతుంటే... హేమలత ఈ ఏడు మెడిసిన్‌లో ఫస్టుర్యాంకు తెచ్చుకుంది. మూడో అమ్మాయి జయశ్రీ మంచి మార్కులతో పదవ తరగతి పాస్ అయ్యింది. మా బిడ్డలు ముగ్గురు సరస్వతులే అని ఎంతో దర్పంగా చెబుతారు ఈ దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు. కర్నూలు పట్టణంలో వీరన్న ఒక బట్టల దుకాణంలో గుమస్తాగా చేస్తున్నారు. ఆయన భార్య సాదాసీదా గృహిణి. భర్తకు, పిల్లలకు ఏంకావాలో చూడటం తప్ప ఇంకేమీ తెలియదు. చదువులో పిల్లలకున్న శ్రద్ధను గమనించిన తల్లిదండ్రులు పిల్లలను మరింత ప్రోత్సహించారు. దీంతో అందరూ మంచి మార్కులు ర్యాంకులు తెచ్చుకుంటున్నారు. వీరి రెండో అమ్మాయి హేమలత మాత్రం పదవతరగతిలో పది పాయింట్లు తెచ్చుకుంది. దీంతో కర్నూలు శ్రీచైతన్యాలో ఉచిత సీటు లభించింది. గత ఏడాది 245 ర్యాంకు తెచ్చుకున్నా, వయస్సు తక్కువ కావడంతో సీటును వదులుకోవలసి వచ్చింది. కాస్త డిప్రషన్‌కు గురైనా కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నెల్లూరు రత్నం కోచింగ్ సెంటర్‌లో లాంగ్ టెర్మ్ కోచింగ్‌లో చేర్చారు. అంతే వేరేమీ ధ్యాస పెట్టుకోకుండా ఎంసెట్ ఫస్ట్‌ర్యాంకు సాధించింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాక మంత్రి గంటా శ్రీనివాసరావు,వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆమె

చదువులో ఇంత శ్రద్ధ కనపరచడానికి మానాన్న శ్రమే కారణమని చెబుతోంది హేమ. ఉదయం ఏడింటికి నాన్న బట్టల దుకాణానికి వెళ్లే నాన్న రాత్రి పదింటివరకు పనిచేస్తారు. ఇదంతా మా కోసమే కదా...అంతకష్టపడ్డా మళ్లీ మా యోగక్షేమాలను నవ్వుతూ కనుక్కుంటారు. మమ్మల్ని చూసిన ఆనందం ముందు ఆయన పడ్డాలుగు గంటల పని అలసట కనిపించదు. అందుకే నాన్నను సంతోషపెట్టాలని బాగా చదివాను. అంతకంటే నాన్నకు ఏమివ్వగలను అంటుంది హేమ...ఎయిమ్స్‌లో న్యూరాలజీ చదవాలనుకునే హేమ మంచి డాక్టరుగా స్థిరపడి పేదసాదలకు సేవ చేస్తుందనే ఉచితంగా సేవలదించాలని కోరుకుందాం.... ఆల్ ది బెస్ట్ హేమ..

ప్రతి నీటి బొట్టునూ కాపాడుకుందాం

న్యూఢిల్లీ : రానున్న వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టు పరిరక్షించేందుకు నడుం కట్టాలని ప్రధాని నరేంద్రమోడీ ప్రజలకు పిలుపునిచ్చారు. అడవులను రక్షించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. నెలవారీ జరిగే' మన్ కీ బాత్ ' కార్యక్రమంలో నీటి సంరక్షణతోపాటు మరికొన్ని ఇతర అంశాలపై ఆయన ప్రస్తావించారు. జూన్ 21న జరిగే యోగాడే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కోరారు. వ్యాధులు లేని జీవనం కోసం యోగాభ్యాసం చేయాలని కోరారు. దేశంలో తీవ్రంగా ఉన్న ఎండలను ప్రధాని ప్రస్తావిస్తూ రుతుపవనాలు వారం రోజులు ఆలస్యమవుతాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఎండల ధాటికి మనుష్యులు, పశువులు, పక్షులు అల్లాడుతున్నాయని చెప్పారు. పర్యావరణ సమస్యలు పెరగడమే దీనికి కారణమని గుర్తించాలన్నారు. అడవులు తగ్గడం, చెట్లు నరికి వేయడం కొనసాగుతూనే ఉందన్నారు. ఇటీవల ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్ అడవులో సంభవించిన అగ్నిప్రమాదాలకు ఎండిన ఆకులు,

కొంతమేర మానవ నిర్లక్ష్యం కారణమని చెప్పారు. అందుకే అడువుల రక్షణ,నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యాత అని ప్రధాని అన్నారు. ప్రతి నీటిబొట్టును కాపాడుకోవాలని, అది దేవుడి ప్రసాదం వంటిదని పేర్కొన్నారు. 'రుతుపవనాల కాలంలో ఒక్క బొట్టు నీటిని కూడ వృథా కానివ్వమని దేశంలో ప్రతి ఒక్కరూ నిర్ణయించు కోవాల్సిందిగా అభ్యర్థిస్తున్నాను. ఇది రైతులకు సంబంధించిన అంశమే కాదు, అందరి బాధ్యత' అని ప్రధాని తెలిపారు. నీటి సంరక్షణ విషయంలో కొన్ని రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను ఇటీవల

- అడవుల రక్షణకు ప్రాధాన్యత
- ఇది పౌరులందరి బాధ్యత
- కరవు, ఎండలు ఎదుర్కోడానికి ఇదే మార్గం
- మన్ కీ బాత్‌లో ప్రధాని

జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో మోడీ ప్రశంసించారు. ఇలా అమలవుతున్న విధానాలలో మంచి వాటిని అధ్యయనం చేసి వాటిని దేశవ్యాప్తంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్‌కు సూచించారు. 'రాష్ట్రాలలో ఏ పార్టీ అయినా అధికారంలో ఉండనివ్వండి. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాలు వెదకాలి' అని ముఖ్యమంత్రులకు సూచించారు. దేశాన్ని నగదు రహిత సమాజంగా మార్చడానికి సాంకేతికత వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక భారత్‌ను పారదర్శకంగా నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని, ఉందు కోసం పాత అలవాట్లను మార్చుకోవాలన్నారు.

మూడు రోజుల శిశువుకు రక్తనాళాల్లో కరిగే స్టెంట్

దేశంలోనే తొలిసారి

రాజధాని ప్రతినిధి, (గుంటూరు) : భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మూడు రోజుల నవజాల శిశువుకు బయో అబ్జార్బబుల్ స్టెంట్‌ను (కొంతకాలనికి రక్తనాళాల్లో కరిగిపోయే) అమర్చి రక్త ప్రసరణ సాఫీగా జరిగేటట్టు చేయటం జరిగిందని గుంటూరు పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఒంగోలుకు చెందిన 3 రోజుల శిశువుకు పుట్టుకతో గుండె జబ్బు ఉందని స్థానిక పిల్లల వైద్యుడు నిర్ధారించి రమేష్ హాస్పిటల్‌కు సిఫార్సు చేయటం జరిగిందన్నారు. కేసును పరిశీలించగా శిశువుకు గుండెకు రక్తం చేరవేసే బృహద్ధమనికి సమస్య ఏర్పడిందని, ఫలితంగా హృదయాంనికి వెళ్ళే ప్రధాన రక్తనాళం సన్నబడి హృదయ స్పందనలు తగ్గినట్లు చెప్పారు. పిడియాట్రిక్స్ కార్డియాటజిస్టులు డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ జ్యోతి ప్రకాష్ రెడ్డి, ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు డాక్టర్ విజయ్‌సింగ్ పాటిల్, చిన్నపిల్లల మత్తు వైద్యు నిపుణులు డాక్టర్ రాజావిశ్వనాథ్ చికిత్సలో పాల్గొని బయో అబ్జార్బబుల్ స్టెంట్‌ను అయర్చి, ఒక రోజు వెంటిలేటర్‌పై ఉంచి సాధారన స్థితికి తీసుకురావటం జరిగిందన్నారు. ఇటువంటి ఆపరేషన్ దేశంలోనే గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో జరిగిందని, అంతేకాకుండా చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్స విభాగంలో 100 గుండె శస్త్ర చికిత్సలు దిగ్విజయంగా పూర్తి చేసినట్లు చెప్పారు.

ఖరీఫ్ నుంచి 'ఫసల్ బీమా' భరోసా

రాజధాని ప్రతినిధి,(గుంటూరు) : జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి వాతావరణ పరిస్థితుల కారణంగా సంభవించే పంటష్టాల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కృపాదాసు తెలిపారు. ఈ పథకంలో రైతులు చెల్లించే ప్రీమియం అతి తక్కువగా నిర్ణయించి మిగిలిన ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరిస్తాయని తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంట వేయలేనప్పుడు, వడగళ్ళు, మట్టిపెళ్లలు విరిగి పడటం, నీటి మునిగిపోవడం వంటి స్థానిక విపత్తులు జరిగినప్పుడు, పంట కోతల అనంతరం పొలంలో ఉంచబడిన పంటలకు 14 రోజుల వరకూ అకాల వర్షాలు, తుఫానుల వల్ల కలిగే నష్టానికి బీమా రక్షణా కల్పించడం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో ఫసల్ భీమా యోజన పథకంలో వరి, మినుము, ఆముదం,చెరకు, పసువు, పంటలకు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సాగు చేస్తున్న వరికి భీమా మొత్తం రూ. 28,000 ఉండగా రైతు చెల్లించాల్సిన ప్రీమియం రూ.560, కందికి భీమా మొత్తం రూ.14,000 ఉండగా ప్రీమియం రూ.280, మినుముకు రూ.9,000 ఉండగా ప్రీమియం రూ.180, ఆముదం పంటలకు భీమా మొత్తం రూ.10,000 ఉండగా,ప్రీమియం రూ.200, చెరకు పంటలకు (మొక్కకు) రూ.55,000 (కార్మికి) రూ.45,000 ఉండగా ప్రీమియం మొక్కకు రూ. 1,375, కార్మికి రూ. 1,000, పసుపుకు రూ.80,000 ఉండగా ప్రీమియం మొత్తం రూ.3,600 చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న నష్టాల నుంచి రక్షణ పొందాలని సూచించారు.

పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కిరణ్ బేడీ

ఢిల్లీ : పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా బీజేపీ నాయుకురాలు, మాజీ ఐపీఎస్ అధికారిణి కిరణ్ బేడీ నియామితులయ్యారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జారీ చేశారు.కిరణ్ బేడీ గతంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. రిటైరైనా తర్వాత సామాజిక ఉద్యమకారుడు అన్నా హజారేతో కలిసి పలు ప్రజా ఉద్యమకారుడు అన్నా హజారేతో కలిసి పలు ప్రజాఉద్యమాల్లో పాల్గొన్నారు. ఏడాది క్రితం జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగి ఘోర పరాజయం పొందారు. కృష్ణానగర్ నియోజకవర్గం నుంచి ఢిల్లీ సీఎం క్రేజీవాల్ చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పటి నుంచి కిరణ్ బేడీ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక ఎన్నికల్లో పోటీ చేసే ప్రసక్తే లేదని అప్పట్లో ఆమె స్పష్టం చేశారు. కాగా ప్రజా సేవ మాత్రం చేస్తానన్నారు. ఎట్టకేలకు బీజేపీ అధిష్టానం ఆమెకు లెఫ్టినెంట్ గవర్నర్ పదవిని కట్టబెట్టింది. తాజా పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో 30 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, డీఎంకే కూటమి 17 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనున్న విషయం తెలిసిందే.



కృష్ణమ్మకే దాహం

రాజధాని ప్రతినిధి,(విజయవాడ) : రాష్ట్రంలో కృష్ణానదీజలాలపై ఆధార పడిన నాలుగు జిల్లాల ప్రజలు తాగునీటి సమస్యతో సతమతమ వుతున్నారు. రాష్ట్ర వాటగా మే నెలలో విడుదల చేయాల్సిన నీటిని తెలంగాణ వివిధ సాకులతో అడ్డుకుంది. చివరకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు జోక్యం చేసుకోవడంతో స్వల్పంగా విడుదల చేసిన నీరు కాస్తా భూమిలో ఇంకిపోయింది. జలవనరులశాఖ రాష్ట్ర వాటా కోసం తెలంగాణ ప్రభుత్వంతోపాటు బోర్డుపై ఒత్తిడి తేవడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.తాగునీటి సమస్యలున్న ప్రాంతాల్లో ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ అరకొరగనే అందుతున్నాయంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. డెల్టాలో కృష్ణా, గుంటూరుజిల్లాల్లో కొంత భాగం తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఏప్రిల్‌లో ఎగువ నుండి ప్రకాశం బ్యారేజ్‌కు వచ్చిన 4 టీఎంసీల పీటితో ఏదో విధంగా నెట్టుకొచ్చిన ప్రభుత్వం మేనెల అవసరాల కోసం 6 టీఎంసీల నీటిని విడుదల చేయాలని బోర్డును కోరింది. దీంతో తెలంగాణ కోసం 3 టీఎంసీల నీటితో కలిపి మొత్తం 9 టీఎంసీల నీటిని శ్రీశైలం నుండి ఈనెల 9న విడుదల చేశారు. సాగర్‌కు చేరిన ఈ నీటిలో రాష్ట్ర వాటాగా ఇవ్వవలసిన 6 టీఎంసీల నీటిని తెలంగాణ విడుదల చేయలేదు. హైదరాద్‌తోపాటు నల్గొండ జిల్లా తాగునీటి

- ఇంకిపోయిన 1.4 టీఎంసీల నీరు
- వాటా నీరు 6 టీఎంసీలు హుళక్కే!
- సాగర్ నుండి విడుదల అనుమానమే
- జలవనరులశాఖ వైఫల్యంపై విమర్శలు
- తాగునీటి కోసం డెల్టా ఎదురుచూపులు

స్వరాజ్యమైదానంలో సిటి స్క్వేర్

రాజధాని ప్రతినిధి,(విజయవాడ) : తాత్కాలిక రాజధాని విజయవాడ నగరంలో ప్రపంచస్థాయి నిర్మాణం రాబోతుంది. నగర సుందరీకరణలో భాగంగా మహాత్మాగాంధీరోడ్డులోని స్వరాజ్యమైదానంలో ప్రభుత్వం "సిటీ స్క్వేర్'ను నిర్మించాలని నిర్ణయించింది. దీనిని చైనా కంపెనీ డిజైన్ చేసింది. ఉండవల్లిలోని సీఎం నివాసం లో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి బంద్రబాబు డిజైన్ నమూనాను ధృవీకరించారు. విజయవాడలో నిర్మించే ఈ సిటీస్క్వేర్‌లో షాపింగ్ కాంప్లెక్స్‌లు, పార్కింగ్ ప్రదేశాలుంటాయి. చైనా సంస్థ జీఐసీసీ రూపొందించిన ఈ నిర్మాణం వలన

చైనా కంపెనీ నమూనాకు సీఎం ఆమోదం

స్వరాజ్యమైదానంలో సమావేశాలు. ప్రదర్శనలు నిర్వహించాకోవడానికి గతంలో కంటే రెండున్నర రెట్ల అధికంగా స్థలం అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు. దీని నిర్మాణాన్ని వివిధ దశల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. నిర్మాణం పూర్తయిన తర్వాత ఇది ఒక పర్యాటక కేంద్రంగా అవతరించడం ఖాయమంటున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం మైదానంలో ఉన్న ప్రభుత్వ భవనాలన్నింటినీ తొలగించాలని నిర్ణయించారు. కాగా ప్రస్తుతం స్వరాజ్యమైదానంలో ఉన్న రైతుబజార్‌ను అలంకార్ థియేటర్ సమీపంలోని రైవస్ కాలువ ఒడ్డుకు తరలిస్తారు. ఈ ప్రాంతంలో రూ.4 కోట్ల వ్యయంతో నూతన మోడల్ రైతు బజార్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడ 350 స్టాళ్లను అత్యంత ఆధునాత రీతిలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరులశాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, సీఎంఓ ముఖ్యకార్యదర్శి సతీష్‌చంద్ర, కృష్ణాజిల్లా కలెక్టర్ బాబు ఎ, సగరపాలక సంస్థ కమిషనర్ వీరపాండ్యన్, జలవనరులశాఖ అధికారులు, చైనీస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న నల్లబియ్యం

గువాహటి: బియ్యం ఏ రంగులో ఉంటాయి ? అదేం ప్రశ్న.. తెల్లగా ఉంటాయంటారా. అయితే మీ అభిప్రాయం మార్చుకోవాల్సిందే. అస్సాంలోని గోల్‌పరా రాష్ట్రంలో రైతులు నలుపురంగు బియ్యాన్ని సాగు చేస్తూ అధిక దిగుబడి పొందుతున్నారు. సుమారు రెండు వందల మంది రైతులు ఈ పంటను పండిస్తున్నారు. అమ్‌గురిపరా గ్రామానికి చెందిన యువ రైతు ఉపేంద్ర కృషి ఫలితమే నల్లబియ్యం సాగు. స్థానిక కృషి విజ్ఞాన్ కేంద్ర (కేవీకే) సంస్థ సహకారంతో ఉపేంద్ర 2011లో నలుపు రంగు బియ్యం పంటని సాగు చేయడం ప్రారంభించాడు. '2011లో కేవీకే సంస్థకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ ఉత్తమ్ కుమార్ బారువా నాకు నలుపు రంగు బియ్యం విత్తనాలను అందించారు. నాకున్న కొంత స్థలంలో ఈ విత్తనాలను సాగు చేశాను. మంచి ఫలితం వచ్చింది' అని ఈ రైతు అన్నారు.



నల్లబియ్యం ఇక్కడి రైతుల జీవితాలను మార్చేసింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో బియ్యం రూ.100 పలుకుతోంది. బ్లాక్ రైస్‌లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. స్వీట్స్ తయారీల్లో కూడా నల్లబియ్యాన్ని ఉపయోగిస్తున్నారని ఉపేంద్ర వివరించారు.

రైతుబజార్ తరలింపు

- ఇరుకైన స్థలంలో 350 స్టాళ్లకు ప్రతిపాదన
- రూ.4 కోట్లతో ఆధునీకరణకు నిర్ణయం
- సీఎం ఆమోద ముద్ర
- 'వీ-స్క్వేర్'గా స్వరాజ్యమైదాన్
- వ్యతిరేకిస్తున్న వామపక్షాలు, ప్రతిపక్షం

రాజధాని ప్రతినిది,(విజయవాడ) :

స్వరాజ్యమైదనానికి అనుబంధంగా ఉన్న రైతుబజారు కనుమరుగు కానుంది. దీనికి ప్రత్యామ్నాయంగా నగరంలోని అలంకార్ సెంటర్ దగ్గర రూ.4 కోట్ల వ్యయంతో 350 స్టాళ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. స్వరాజ్యమైదానం దగ్గర రైతు బజార పరిసర ప్రాంతం ప్రజలందరికీ అనువుగానూ, వ్యాపారం లావాదేవీలకు ఎంతో విశాలంగా ఉంది. కృష్ణలంక, లబ్బీపేట, గవర్నరుపేట, సూర్యారావు పేట ప్రజల రవాణాకు, కాలినడకకు అతి దగ్గరగా ఉండటంతో, నిత్యం స్వరాజ్య మైదానికి మహిళలు పెద్దఎత్తున కొనుగోళ్లు చేసేవారు. ఇక్కడనుంచి అలంకార్ సెంటర్‌కు రైతుబజారును తకలించనుండటంతో ఆ ప్రాంత ప్రజలకు ఇది దూరంకానుంది. కొత్తగా నిర్మిస్తున్న మోడల్ రైతు బజారుకు సరైన పార్కింగ్‌లేద. ఇరుకైన ప్రాంతంలో దీన్ని నిర్మించడం, లోపల స్థలం లేకపోవడం, కొనుగోలుదారులకు అసౌకర్యంగా మార నుంది. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో చరిత్ర కలిగిన స్వరాజ్యమైదానాన్ని వీస్క్వేర్‌గా మార్చడం, దానికి అనుబంధంగా ఉన్న రైతు బజారు తరలింపుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది.



వీ-స్క్వేర్‌గా స్వరాజ్యమైదాన్...

ఇక విజయవాడ సిటీ స్క్వేర్ రూపాంతరం చెందనుంది. ఎంతో చరిత్ర కలగిన స్వరాజ్య మైదానం అభివృద్ధి పనుల పేరిట చైనా కంపెనీల ప్రతినిధుల చేతుల్లోకి వెళ్లనుంది. స్వరాజ్యమైదానం ఆధీనంలోని రైతుబజారునూ అలంకార్ సెంటర్ వద్దకు ప్రభుత్వం తరలిస్తోంది. ఈ తరలింపును వ్యతిరేకిస్తూ, వామపక్షాలు పెద్దఎత్తున ఉద్యమించాయి. ఈ తరలింపు సముచిత నిర్ణయం కాదని..అన్ని వర్గాల ప్రజలూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని తూర్పారబట్టారు. ప్రజా నిరసనల్ని, వామ పక్షాల ఆందోళనల్ని సైతం సీఎం చంద్రబాబు ఆలకించకుండా, మొండివైఖరితో వ్యవహరించడం పై సర్వత్రా నిరసనలు వ్యక్తమయ్యాయి. సీఎం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులు, సంబంధిత కంపెనీల ప్రతినిధులతో చర్చించి విజయవాడ సిటీ స్క్వేర్ (వీస్క్వేర్) లోగోను విడుదల చేశారు. ఇక నుంచి స్వరాజ్యమైదానం (పీడబ్ల్యూడి గ్రౌండు) పేరు కాస్తా... విజయవాడ సిటీ స్క్వేర్‌గా అవతరించునుంది.

సుదీర్ఘ అనుబంధం....

సుదీర్ఘకాలం నుంచి.. విజయవాడ, గుంటూరు నగర ప్రజల వినోదానికి నిలయంగా నిలుస్తోంది. స్వరాజ్య మైదాన్. ప్రతి వేసవిలోనూ ఇక్కడ ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి, ప్రజలకు ఆహ్లాద, వినోదమైన కార్యక్రమాల్ని అందించింది. పుస్తకపండుగల పేరిట పెద్దఎత్తున స్టాళ్లను నిర్వహించి, పుస్తక ప్రియుల మనస్సుల్ని ఇది దోచుకుంది. విజ్ఞాన, వినోద, ఆధాత్మిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. వివిధ సామాజిక, మత సంస్థల సమావేశాలు, బహిరంగ సభల్ని నిర్వహించాలంటే, ఒక్క స్వరాజ్యమైదానమే కన్పించేంది. రాజకీయ పార్టీల బహిరంగ సబలకు ప్రత్యేక వేదికగా నిలిచింది. అమరావతి రాజధాని నిర్మాణం తరహాగా, వీస్క్వేర్‌లోనూ చైనా కంపెనీల ప్రతినిధులతో బాబు చేతులు కలిపి, పనులు నిర్వహిస్తున్న తీరుపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వామపక్షాలు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం విదితమే.. కొత్తగా ప్రభుత్వం ప్రతిపాదించిన వీస్క్వేర్ విస్తీర్ణం.. గతం కంటే రెండు రెట్లు అధికంగా ఉంటుందని,సమావేశాలు, ఎగ్జిబిషన్ల నిర్వహణకూ ఇందులో చోటు కల్పిస్తామని, పూర్తయిన తర్వాత ఇదో పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతుందని సీఎం ప్రకటించారు. రాజధాని నిర్మాణం తరహాగానే, వీస్క్వే కూడా కొనసాగుతుందన్న అనుమానాలు ప్రజల్లో బలంగా నెలకొన్నాయి.

క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేభ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE
అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్‌ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

దేవాలయాల చరిత్ర మాస పత్రికకు ముఖ్య కేంద్రాలలో ఏజెంట్లు, విలేకరులు కావలెను. ఆసక్తిగలవారు తమ బయోడేటా, వివరాలను మెయిల్‌కు పంపించండి
మెయిల్ అడ్రస్ : gopuram2015@gmail.com
సెల్ నంబర్ : 9553412727, 8688664064

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

నాడీ జ్యోతిష్యం

12 రాశుల ఫలితాలు
మే - 22 జూన్- 04

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 9032450197

మేషరాశి: 07 నుండి 13సం॥ వయస్సు వారికి ప్రతికార్యము వ్యవహారంలో వృత్తి ఉద్యోగంలందు అభివృద్ధి ఆలస్యముగా పనులు నెరువేరును టెక్నికల్ రంగం ఇంజనీరింగ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ రంగంలో అభివృద్ధి నాయకత్వ లక్షణాలు ఉంటాయి. స్త్రీలకు అత్యంతబలం వివాహాది శుభకార్యములు నెరవేరుటకు అవకాశం అంతా లాటరీ యోగంగా జీవితం సాగుతుంది.

వృషభరాశి: 14 నుండి 20సం॥ వయస్సువారికి మొండితనం పట్టుదలతో ధైర్యసాహాసాహసాలతో జీవితంలో ముందుకు సాగుతారు . ముందు భవిష్యత్తు ఉహాశక్తి రూపంలో వస్తుంది. తల్లి తండ్రుల నుండి ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులు ఉన్నప్పటికి బందుమిత్ర సహకారంతో ముందుకు వెళ్తారు.స్త్రీలు మహారాణిలాగ చటామణి చేస్తారు. పురుషులకు యేగం శుభకార్యములకు అవకాశం.

మిథునరాశి: 21 నుండి 26 సం॥ వయస్సు వారికి ధైర్యం బలహీనం ధనబలంతో సర్వకార్యాలు వృత్తి ఉద్యోగాలు యందు సదా ఎల్లవేళ్ళలా లాభం పొందుతారు ఉహాశక్తి అనుకూలించుతుంది.బహీర్గత: అంతర్గిత: సంతృప్తి ఉంటుంది. టెక్నికల్, సాఫ్ట్‌వేర్ రంగాల యందు అభివృద్ధి, అదృష్టం లాటరీ యోగం న్యాయకత్వం లక్షణాలు స్త్రీలకు అనుకూలం పురుషులకు మిశ్రమం.

కర్యాటక రాశి: 27 నుండి 32 సం॥ వయస్సు వారికి సదా ఎల్లవేళ్లలా స్త్రీలవల్ల తల్లి, గృహం, వాహనం, సర్వసుఖములు వివాహాది శుభకార్యములు వల్ల లాభం అంతా లాభములు ఏ బహిర్గత: అంతర్గిత: సంతృప్తి జీవనం సంతానం వల్ల లాభం వివాహాది శుభకార్యములు కొనసాగుట వృత్తిలో సంసారసౌఖ్యంలో పాలు కావలసినంత వరకు ప్రాప్తి అనుకూలతలు.

సింహరాశి: 33 నుండి 39 సం॥ వయస్సువారికి ఉహాశక్తి జ్ఞానం, వృత్తి ఉద్యోగంలందు అభివృత్తి సర్వ విధాలుగా అందిరవల్ల సదా ఎల్లవేళ్ళల లాభము వాహన విషయంలో జాగ్రత్తలు తల్లి, తండ్రి అరోగ్య సమస్యలు అంతర్గిత: సంతానం చదవు వల్ల సమస్యలు సన్యాసయోగంలో రాజయోగం మొత్తం మీద సంతృప్తి లభించుట.వృత్తియందు స్త్రీలు మహారాణి,పురుషులు మిశ్రమం యోగం.

కన్యరాశి : 40 నుండి 45సం॥ వయస్సువారికి ఆత్మస్థైర్యంతో జీవనం ముందుకు సాగుట ప్రతి విషయములో పోరాటం న్యాయకత్వ లక్షణాలుకు ప్రయత్నించుట వ్యతిరేకమాయే వేషదారులు టిఫ్ ఫర్ ట్యాట్ అంతర్గిత: లోపల అనేక మానసిక ఒత్తిడులు గృహ,వాహనాది సుఖ సౌఖ్యాలు కోల్పోవుట లేదా జీవితంలో అనేక అనుభవములు చోటు చేసుకోనుట ఇలాంటి పరిస్థితి మళ్లీ ఎపుడు వద్దు అనుకుండుట స్త్రీల వల్ల లాభముపడుట.

తులారాశి: 46 నుండి 52 సం॥ వయస్సువారికి తల్లి,గృహం,వాహనం,సంతానం వృత్తి ఉద్యోగం వ్యవహారాలు సర్వసుఖములు యందు ఒక్కసారి జీవితం తలుసుకుంటే భయం,ఆందోళన,అతురత, తోతరపాటు పరిస్థితులు అగమ్యగోచరం అర్థంకాని పరిస్థితులు బందుమిత్ర,సోదర,'రీ'మణలతో మాట పట్టింపులు ఆస్తిపాస్తులు వ్యవహారాలు అంతర్గిత: శారీరక మానసిక బలహీనంపడుట.

వృశ్చికరాశి: 53 నుండి 58 సం॥ వయస్సువారికి అనేక టెంక్షన్స్ అన్ని పరిస్థితుల మనసును తొలచివేయుట ఆ పరిస్థితులలో కూడా వివాహది శుభకార్యములు గురించి అలోచించుట మొండితనం పట్టుదలతో కొద్ది ఆలస్యము అయినప్పటికి కార్య అనుకూలతలు పొందుట స్త్రీలు అనుకూటించి సర్వశుభకార్యములు నెరవేరుట కావలసినంతవరకు ప్రతిది దక్కుట ఆత్మసంతృప్తితో జీవించుట.

ధనస్సు రాశి: 59 నుండి 65 సం॥ వయస్సు వారికి ధైర్యం సన్నగిల్లినప్పటికి ప్రతి విషయములో డైరెక్టర్‌గా వ్యవహరించి సర్వ శుభకార్యములు చేకూర్చుకొనుదురు. అవసరమైతే వాక్ చలామణితో సాధించుట అంతర్గిత: బహీర్గత: సంతృప్తి చెందుట, సంతాన విషయంలో చికాకులు వివాహాది శుభకార్యములులో ఆందోళనలు నిదానంగా కార్యసానుకూలతలు లభించుట, ఫలించుట.

మకరరాశి: 66 నుండి 72సం॥ వయస్సు వారికి శత్రు క్షేత్రంలో, ప్రతి ఒక్కరు మోసగాళ్లు, శత్రువులు అన్ని భావాలు భయాందోళనలు ఉన్నప్పటికి మెల్లగా సుతి మెత్తగా వాక్ చలామణితో ప్రతి కార్యము నిదానంగా సాధించుకొనుట స్త్రీలు భార్యయోగం అదృష్టం వల్ల సదా ఎల్లవేళల లాభం పొందుట నిల్వధనం లభించుట ధర్మ,శుభకార్య ఆచరణలు చేయుట సంతాన విషయంలో శుభకార్యములు కావలసినంత ధనప్రాప్తి.

కుంభరాశి : 73 నుండి 80సం॥ అనేక టెంక్షన్స్ సన్యాసయోగంలో మహారాణి/రాజుయోగం గృహ అలంకరణలకు ధనము ఖర్చు చేయుట గొప్ప లక్జరీ నెగ్‌విటీస్ చేయుట వ్యవహారిక ఆర్థిక సమస్యలు కొంత ఎదుర్కొనుట అవమానాలు అపనిందలు బందుమిత్రులతో పొందుట బహీర్గత: అసంతృప్తి అంతర్గిత: సంతృప్తి పొందుట అనుకున్నది లాభము పొందుట అంతా సంతోషము.

మీన రాశి: 0 నుండి 6 సం॥ వయస్సు వారికి అనుకోకుండా వివాహాది కార్యములు జరుగుట బందుమిత్ర సపరివారం అనుకూటించుట దైర్యంగా ప్రతి కార్యక్రమంలో స్త్రీలు ఉండి ముందుకు సాగించుట ప్రతి ఒక్కరు సహకరించుకొనుట ప్రతిది ముందుకు సాగించుకొనుట బహీర్గత: బలములేకున్నప్పటికి అంతర్గిత: బలం, సంతృప్తి మంచి భవిషత్ ఆలోచించి ముందుకుసాగుట విశేషం పెద్దలు పిన్నలు ఒక్కరికి ఒక్కరు సహకారం లభించుకొనుట.

లాంచీ ప్రయాణం పునరుద్ధరణ

రాజధానిప్రతినిధి, తుళ్ళూరు : మండలంలోని రాయపూడి కృష్ణానది రేవు నుంచి లాంచి ప్రయాణం తిరిగి ప్రారంభమైంది. కృష్ణానదిలో నీటి మట్టం గణనీయంగా తగ్గడంతో గత 20 రోజులుగా లాంచి ప్రయాణం నిలిచిపోయింది. తిరిగి కృష్ణానదిలోకి కొంత మేరకు నీరు వచ్చి చేరడంతో లాంచి ప్రయాణం మళ్ళీ మొదలైంది. తుళ్ళూరు, రాయపూడి,దొండపాడు,అబ్బరాజుపాలెం, బోరుపాలెం గ్రామాల నుంచి ప్రయాణీకులతో పాటు రైతులు, వ్యవసాయ కూలీలు పంట ఉత్పత్తులను లాంచి ప్రయాణం ద్వారా కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో నదిలో నీటి మట్టం తగ్గిన కారణంగా 20 రోజులకు పైగా లాంచి ప్రయాణం నిలిచిపోవడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేవలం 20 రూ.లకు అరగంటలో జరిగే ప్రయాణం లాంచి నిలిపివేతతో బస్సుల్లో గంటలతరబడి ప్రయాణం చేయాల్సి వచ్చిందని ప్రయాణీకులు వాపోయారు.కృష్ణా నదిలో నీటి మట్టం తగ్గటం కారణంగా గతంలో ఎప్పుడూ లాంచి ప్రయాణం నిలిపివేయడం జరగలేదని ఈ ప్రాంత ప్రజలు చెబెతున్నారు.ముమ్ముందు నదిలో నీటి మట్టం తగ్గి ఇలాంటి పరిస్థితులు తలెత్తితే ఇబ్బందులు పడక తప్పదని వివరిస్తున్నారు.

కాలుష్యం వల్ల శరీరానికి వచ్చే నష్టాలు

ఆరోగ్యం

డా॥ మంతెన సత్యనారాయణ రాజు

కంటిలో నలుపు, పంటిలో పీచు శరీరానికి ఇబ్బంది కలిగించకుండా ఉండాడనికి, వాటికి పూర్తిగా బయటకు గుంటే వరకూ శరీరనికి మనశ్శాంతి ఉండదు. అలాంటి గుణం ఉన్న మన శరీరం, తనలో పేరుకు పోతున్న నాలుగురకాల కాలుష్యం పదార్థాలను విసర్జకావయవాలనే మురుగు కాల్వల ద్వారా బయటకు గెంటడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తూ ఉంటుంది. ఆ కాలుష్య పదార్థాలు గేటు మరలా వెనక్కి పోతున్నాయి. ఇలా శరీరం ఎన్నో రోజులు ప్రయత్నించి, చివరకు విఫలమయ్యి ఈ చెత్తను గెంటడం ఇక నా వల్ల కాదు, దీన్ని ఎక్కడో ఒకచోట, అడ్డులేని చోట దాస్తే బాగుంటుందని నిర్ణయించుకుంటుంది. పొలంలో నీరు ఎక్కడ నిల్వ ఉంటుందీ అని అడిగితే ఎక్కడ పల్లం ఉంటే అక్కడ అని అందరూ సమాధానం చెబుతారు. అలాగే మనలో కూడా శరీరంలో ఎక్కడ బలహీనత (పల్లం) ఉంటే లేదా ఏ భాగంలో కదలికలు తక్కువగా ఉంటే, ఆ భాగంలో ఆ కాలుష్యం చేర్చబడుతుంది. అందుచేతనే, ఇంటో అందరూ ఒకే రకంగా తిన్నా, అందరికీ ఒకే రకమైన రోగాలు రాకపోవడంలో ఉన్న అర్థం ఇదేనన్నమాట. కాలుష్య పదార్థలు రోగ పదార్థాలుగా ఎలా మారతాయో తెల్పుకుంటాము. మంచినీటిని పదిరోజులు కదపకుండా అలా బిందెలో ఉంచితేనే అందులో ఎన్నో క్రిములు పుడుతున్నాయి. రాత్రి తినగా మిగిలిన అన్నాన్ని, కూరలను ఒక రోజు నిల్వ ఉంచితేనే కంటికి కనబడే క్రిములు అందులో పుడుతున్నాయి. నిల్వ ఉంచేసరికి మంచి నుండైనా చెడు పుట్టడం మనం చూస్తున్నాం. అలాంటివి, మన శరీరం అక్కర్లేదనుకుని బయటకు గెంటుకునే కాలుష్య పదార్థాలుగా రూపాంతం చెందుతాయి. మంచినీరు గోతిలో నిల్వ ఉంటే ముందు బురద నీరుగా మారి, ఆ తరువాత బురద నీరు క్రిమి కీటకాదులను పుట్టించే నిలయం అవుతుంది. అలాగే, కాలుష్య పదార్థాలనుండి తయారైన రోగపదార్థాలు నిదానముగా రోగక్రిములను పుట్టించడం మొదలుడపెతాయి. ఆ రోగ క్రిములు ఏ అవయవాన్ని, ఏ భాగాన్ని చేరితే ఆ భాగం రోగగ్రస్తమవుతుంది. దానినే వైద్య పరిభాషలో ఇన్‌ఫెక్షన్ అంటారు. ఆ రోగక్రిములు ఏ భాగాన్ని చేరి పాడుచేస్తుంటే, ఆ భాగానికి ఒక్కొక్క పేరు పెట్టారు. ఆ రోగ క్రిములు కీళ్ళమధ్యలో పేరుకుంటే ఆర్థ్రయిటిస్ (కీళ్ళవాతము) అని, గాలి గొట్టాలలో పేరుకుంటే బ్రాంఖైటిస్ అని, అదే ముక్కు చుట్టుప్రక్కల భాగంలో పేరుకుంటే సైనసైటిస్ (రొంప) అని ఇలా రకరకాలుగా పేర్లు మారుతున్నాయి. అది ఎలా ఉంటే, ఉదా॥కు బంగారపు ముద్దను కరిగించి ఒక ఆకారంగా పోసి దానిని చేతికి పెడితే గాజు అని, మెడలో వేస్తే గొలుసని, నడుముకి పెడితే వడ్డాణమని అంటుంటాం అన్నింటా ఉన్నది బంగారమే అయినా ఒక్కొక్క భాగాన్ని బట్టి ఆ బంగారానికక పేరు మారినట్లుగా మనలో కూడా జబ్బులు పేర్లు మారుతున్నాయి. ఆలోచిస్తే దానికి మూలకారణం రోగపదార్థం. దానికి ఆధారం వ్యర్థ పదార్థం (కాలుష్యం). చివరకు మనం తిన్న ఆహారం, త్రాగిన నీరు, పీల్చిన గాలి. లోపలకు సరిగా వెళ్ళడమే గానీ బయటకు పూర్తిగా రావలసిన విధముగా కారపోయే సరికి, అవే మన రోగాలకు పునాది రాళ్ళుగా మారుతున్నాయని ఎందురు తెలుసుకుంటున్నారు. మన కళ్ళను చేతులతోనే పొడుచుకున్నట్లుగా, మనిషి ఈ శరీరాన్ని తనే చేతులారా రోగగ్రస్తం చేసుకుంటున్నారు. తను చేసుకున్నది తనే అనుభవింపక తప్పదు కదా! అందుచేత తన తప్పును తనే సరిదిద్దుకోవాలి. తనే తన ఆరోగ్యానికి మంచి బాటను వేసుకోవాలి. తనలో కాలుష్యం పేరుకోవడానికీ వైద్యులకుగానీ, వైద్య విధానాలకు గానీ సంబంధం లేదు. తనలో కాలుష్యం పేరుకుపోవడానికి వాతావరణ కాలుష్యంగానీ, ఎరువులు, పురుగు మందులు కారణాలు కాదు. తనలో పేరుకునే కాలుష్యానికి తల్లిదండ్రులు పాత్రగానీ, వపసుతో గానీ సంబంధం లేదు. నీలో చెడు పేరుకోవడానికి నీవే బాధ్యడవు. ఈ వాస్తవాన్ని గుర్తించి చెడును వదిలిపెట్టడంలో శరీరానికి సహకరించండి.

బిచ్చగాడు.. ద మిలియనీర్..

ఇతడి పేరు పప్పూ కుమార్.. పట్నాలో బిచ్చమెత్తుకుని జీవిస్తుంటాడు.. మరి ఈ టైటిల్‌కు ఇతడికి ఏం సంబంధమనేగా మీ డౌటు. ఉంది.. పప్పూ కుమార్‌కున్న స్థిరాస్తి విలువ రూ.1.25 కోట్లు! అంతేకాదు.. అతడి బ్యాంకు ఖాతాల్లో రూ.5 లక్షలు ఎప్పుడూ మూలుగుతునే ఉంటుంది! ఇంతేనా.. రోజూ షాపుల చుట్టూ తిరుగుతూ తాను బిచ్చం అడుక్కునే వ్యాపారులకే రూ.10 లక్షల దాకా అప్పులిచ్చాడు!! రెగ్యులర్‌గా బిచ్చంతోపాటు వడ్డీ కూడా వసూలు చేసుకెళ్తూ ఉంటాడు. మీకో విషయం తెలుసా? పప్పూ యాదవ్ బీటెక్ చదివి ఇంజనీర్ కావాలనుకున్నాడు.. మరి బిచ్చగాడిలా ఎలా మారాడు.. తెలుసుకోవాలంటే.. ఓసారి ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లాల్సిందే..

పప్పూ యాదవ్ చిన్నప్పుడూ అందరిలాగే స్కూల్‌కు వెళ్లాడు. ఇంటర్ కూడా పాసయ్యాడు. గణితమంటే మక్కువ ఎక్కువ. అన్నిటికన్నా అందులోనే అతడికి 72 మార్కులు వచ్చాయి. ఇంజనీర్ కావాలనుకున్నాడు. కానీ ఓ ప్రమాదం అతడి జీవితాన్ని మలుపు తిప్పింది. పాక్షికంగా పక్షవాతం వచ్చింది. ఆ తర్వాత తండ్రి చనిపోయాడు. ఇంట్లో వాళ్లు పప్పూను పట్టించుకోవడం మానేశారు. చివరికి గతిలేక పట్నా రైల్వేస్టేషన్లో అడుక్కోవడం మొదలుపెట్టాడు.. ఏడేళ్లు గడిచాయి..

2015 సంవత్సరం.. ఓ రోజున.. రైల్వే పోలీసులు స్టేషన్లో బిచ్చగాళ్లను తరిమేయడం మొదలుపెట్టారు.. పప్పూ కుమార్ కదల్లేదు. భీష్మించుకుని కూర్చున్నాడు.. పోలీసులకు డౌట్ వచ్చింది. ఆరా తీశారు.. అసలు విషయం బయటపడింది.. రూపాయి రూపాయి దాచి.. అతడు ఒక్కోటి 2వేల చదరపు అడుగుల విస్తీర్ణమున్న రెండు ప్లాట్లు కొన్నాడు.. అతడికున్న 4 బ్యాంకు ఖాతాలు.. వడ్డీలకు అప్పులిస్తున్న విషయం బయటపడింది.. ఇంత డబ్బుంది కదా.. మామూ లు జీవితం జీవించమని చెప్పారు.. పప్పూ వినలేదు.. బిచ్చమెత్తుకోవడం మానలేదు. పోనీ.. ఆ పక్షవాతానికి చికిత్స చేయించుకోవచ్చు కదా అని చెబితే.. నేను చికిత్స చేయించుకుంటే.. ఇక నాకు బిచ్చమెవరు వేస్తారు అని ఎదురు ప్రశ్నించాడట.

వైజాగ్,తిరుపతి నుండి అంతర్జాతీయ విమాన సర్వీసులు

- వచ్చే నెల నుంచి అమలు
- అభివృద్ధి పథకాలకు రోల్‌మోడల్‌గా ఏపీ
- ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్

రాజధాని ప్రతినిధి,(విజయవాడ) : సాంకేతికరంగంలో మరో పెనువిప్లవం సృష్టించనున్న పైబర్ గ్రిడ్ పథకం జూన్ నెలాఖరుకల్లా రాష్ట్రంలో అమల్లోకి వస్తుందని ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి అజయ్‌జైన్ చెప్పారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ,ఐ అండ్ ఐ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన మధ్యాహ్నం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తమశాఖా పరంగా రాష్ట్రంలో చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల్లో భాగంగా ఎయిర్‌పోర్టు, పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్,లాజిస్టిక్ పార్క్స్,అర్బన్,సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు, ఫైబర్ గ్రిడ్,ఫ్లోటింగ్ స్టోరేజ్, గ్యాస్ పైప్‌లైన్,సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, ఎనర్జీ యూనివర్శిటీ తదితర అంశాలపై చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. కేవలం రూ.150 లకే ఫోన్, ఇంటర్నెట్,కేబుల్ కనెక్షన్‌లను ఇంటింటికీ అందజేసే పైబర్ గ్రిడ్ పథకం పనులు శరవేగంగా జరుగుతున్నాయని,జూన్ నెలాఖరుకల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈపథకం అమలును కేంద్ర ప్రభుత్వం అభినందించిందని, ఏపీని రోల్‌మోడల్‌గా తీసుకొని దీనిని ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని వివిధ రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని తెలిపారు. గడచిన రెండు సంవత్సరాల్లో విమాన ప్రయాణీకులు, జౌత్సాహికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని దాగర్తి, ఓర్వకల్లు,దొనకొండ,నాగార్జునసాగర్‌లలో చిన్నస్థాయి విమానాశ్రయాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. వైజాగ్, తిరుపతి విమానాశ్రయాల నుండి జూన్‌లో అంతర్జాతీయ విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్దుతామని,దీనికి హద్దో 1500 కోట్లురుణం మంజూరైనందున భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే మచిలీపట్నం పోర్టు పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఇంటింటికీ పంటగ్యాస్ సరఫరా చేసే ఏర్పాట్లు కూడా శరవేగంగా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అనంతపురంలో ఎనర్జీ,లాజిస్టిక్ యూనివర్శిటీల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే రెండేళ్ళలో 4వేల సౌర విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రంలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈసమావేశంలో కాకినాడ,మచిలీపట్నం పోర్టు డైరెక్టర్ రవికుమార్, భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఎండీ వెంకటేశ్వరరావు,ఎనర్జీ సీఈఓ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా సప్తాహాలు ప్రారంభం

రాజధాని – అవనిగడ్డ : స్థానిక వంతెన సెంటరులో నూతనంగా నిర్మితమైన అభయాంజనేయస్వామి దేవాలయంలో నేటి నుంచి ఈనెల 30వరకు ప్రతి రోజు 108పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణాలు జరుగుతున్నట్లుగా ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సోములు తెలియజేశారు. అవనిగడ్డలోని 4వ వార్డుకు చెందిన భారతీ నాగరాజు భక్తబృందం వారు పుట్టశ్రీను ఆధ్వర్యంలో ఈ హనుమాన్‌చాలీసా పారాయణం చేస్తారని ఆయన అన్నారు. ఈనెల 31న హనుమాన్ జయంతి సందర్భంగా మాచవరం గ్రామానికి చెందిన నరహరిశెట్టి వెంకటసుబ్బారావు(టీచర్) ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు 500గ్రాముల బరువైన వెండి కిరీటమును స్వామివారికి సమర్పిస్తున్నట్లుగా తెలియజేశారు.

ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు పెంపు

మండవల్లి : ఇంకుడుగుంతల ఏర్పాటుతో వర్షపు నీటినినిల్వచేసుకోవడం వలన భూగర్భజలాలు పెంపొందించుకోవచ్చని మాజీ ఎమ్మెల్యే, కైకలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని అల్లినగరం గ్రామంలో ఇంకుడు గుంతలను తవ్వే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భావితరలకు భూగరజేలాలు పుష్కలంగా ఉండాలంటే నేడు ఇంకుడుగుంతల ఏర్పాటు తప్పనిసరి అన్నారు.

నీరు చెట్టు పనులు ప్రారంభం : అల్లినగరం గ్రామంలోని నీరు–చెట్టు పనులను మంగళవారం జయమంగళ ప్రారంభించారు. 3లక్షల 50వేల రూపాయల అంచనాతో గ్రామంలోని మంచినీటి చెరువు పూడిక తీత పనులను నీరు–చెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తలారి వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ కాసగానికొండ, తదితర పార్టీనాయకలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు

గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీలు

సుమాలిగర్ రిఫైనరీ లిమిటెడ్ గ్రాడ్యుయేల్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **ఖాళీలు :** గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీల (కెమికల్–17 మెకానికల్ –3,ఇన్‌స్ట్రుమెంటేషన్–1)
- **అర్హతలు :** వయసు , ఎంపిక మొదలైన వివరాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.
- **దరఖాస్తు :** మే 15 నుంచి ఆన్‌లైన్‌లో.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జూన్ 6,2016
- **వెబ్‌సైట్ :** www.nrl.co.in

గోవా షిప్‌యార్డ్‌లో...

గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టులు :** జూనియర్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపరింటెండెంట్, నర్సింగ్ అసిస్టెంట్, జూనియర్ ఇన్‌స్ట్రక్టర్, సివిల్ అసిస్టెంట్, డీజిల్ మెకానిక్, బ్లాస్టింగ్ కమ్ స్ప్రే పెయింటర్, డిప్లమో ట్రెయినీ.
- **ఖాళీలు :** 231
- **ఆన్‌లైన్‌దరఖాస్తుకు చివరితేదీ :** జూన్ 7,2016
- **వివరాలకు :** www.goashipyard.com.in

బిపీసీఎల్‌లో 196 ఆపరేటర్ ఫీల్డ్ పోస్టులు

దరఖాస్తుకు ఆఖరు తేదీ జూన్ 6

మన దేశంలో నవరత్న హోదా కలిగిన ప్రభుత్వరంగ సంస్థలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) ఒకటి. చమురు–గ్యాస్ వెలికితీత,శుద్ధి, మార్కెటింగ్, పంపిణీలో ఈ రాష్ట్రాల్లోని తన ఎల్‌పీజీ ప్లాంట్లలో ఫీల్డ్ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

- **అభ్యర్థుల అర్హతలు**

అభ్యర్థులు 70 శాతం మార్కులతో ఎస్ఎస్‌సీ/ఎస్ఎస్ఎల్‌సీ లేదా అందుకు సమానం లేదా నేషనల్ కౌన్సిల్ ఆన్ ఒకేషనల్ ట్రైనింగ్ (ఎన్‌సీ వీటి) నుంచి హెచ్ఎస్‌సీ/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. ఐటీఐ ట్రేడ్ల

- **వివరాలు :** ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ (కెమికల్ ప్లాంట్)/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్ మెకానిక్/ మెకానిక్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ మెయింటినెన్స్ మెకానిక్(కెమికల్ ప్లాంట్) ఎలక్ట్రిషియన్.. ఎస్సీ,ఎస్టీ, పీడబ్ల్యూడీ కేటగిరీ అభ్యర్థులకు కనీస ఉత్తీర్ణత శాతంలో 5శాతం మినహాయింపు ఉంటుంది.
- **వయసు :** జూన్ 1,2016వ తేదీ నాటికి 18–23 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. గరిష్ట వయోపరిమితిలో ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు మినహాయింపు ఉంటుంది.
- **అనుభవం :** ఆయిల్,గ్యాస్, పెట్రో కెమినల్,ప్రాసెసింగ్,పవర్,ఫెర్టిలైజర్స్ వంటి సంస్థల్లో తప్పనిసరిగా సంవత్సరం పాటు పనిచేసి ఉండాలి.
- **ఎంపిక విధానం**

స్టేజ్1: ఐటీఐ/ఎన్‌టీసీ మార్కుల ఆధారంగా అభ్యర్థులను రాత పరీక్షకు ఎంపిక చేస్తారు.

స్టేజ్2: రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు స్కిల్ అసెస్‌మెంట్,ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్ష ఉంటుంది.

- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ ద్వారా
- **దరఖాస్తు తేదీలు :** మే 20,2016 నుంచి జూన్ 6, 2016 వరకు.
- **వెబ్‌సైట్ :** www.bharatpetroleum. com

ఖాళీలు ఉన్న రాష్ట్రాలు

ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,తెలంగాణ,తమిళనాడు, ఉత్తరప్రదేశ్,రాజస్థాన్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్ర.

ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో గ్రాడ్యుయేట్, టెక్నికల్ అప్రెంటీస్ పోస్టులు

తమిళనాడులోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో గ్రాడ్యుయేట్ అప్రెంటీస్, టెక్నీషియన్ అప్రెంటీస్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టులు :** గ్రాడ్యుయేట్ అప్రెంటీస్ టెక్నిషియన్ అప్రెంటిస్.
- **విభాగాలు :** మెకానికల్,ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్, కంప్యూటర్ సైన్స్,సివిల్, లైబ్రరీ సైన్స్,కమర్షియల్ ప్రాక్టీస్.
- **అర్హతలు :** ఇంజినీరింగ్/ టెక్నాలజీ/ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్/ వాటికి సమానమైన కోర్సులో బ్యాచిలర్ డిగ్రీ ఉండాలి.
- **ఆన్‌లైన్‌దరఖాస్తుకు చివరితేదీ :** జూన్ 1
- **వెబ్ సైట్ :** www.iprc.gov.in

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌లో

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) వివిధ విభాగాల్లో స్టైపండరీ ట్రెయినీస్/సైంటిఫిక్ అసిస్టెంట్(ఎస్‌టీ/ఎస్ఏ), స్టైపండరీ ట్రెయినీస్/ టెక్నీషియన్ (ఎస్‌టీ/టీఎం)ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **మొత్తం ఖాళీలు :**128
- **అర్హతలు :** ఎస్‌టీ/ఎస్ఏ అభ్యర్థుల వయసు జూన్ 4,2016 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్‌టీ/టీఎం అభ్యర్థులకు 18 నుంచి24 సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్‌టీ, ఎస్‌టీలకు ఐదు సంవత్సరాలు, ఓబీసీ అభ్యర్థులకు మూడు సంవత్సరాలు,పీడబ్ల్యూజీ జనరల్ అభ్యర్థులకు 10 సంవత్సరాలు, ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులకు 15 సంవత్సరాలు,ఓబీసీ అభ్యర్థులకు 13 సంవత్సరాల వయో సడలింపు ఉంటుంది. ఆయా పోస్టులకు అనుగుణంగా నిర్దేశిత విద్యార్హతలతోపాటు శారీరక ప్రమాణాలు ఉండాలి.
- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని, అన్ని వివరాలు నింపి,సంబంధిత అడ్రస్‌కు పంపాలి.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జూన్ 4.

వివరాలకు వెబ్‌సైట్ : http :// www.npcil.nic.in/

తాగునీటి పథకాలను మెరుగుపరుస్తాం

- రూ.1.53కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే శ్రీనివాసరావు

రాజధానిప్రతినిధి -కొయ్యలగూడెం : పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో గల తాగునీటి పథకాలు మరమత్తులకు, అభివృద్ధికి విస్తరణకు కోటి యాభై మూడు లక్షలు రూపాయలు మంజూ రయ్యా యని ఎం.ఎల్.ఏ. యమ్. శ్రీనివాస రావు చెప్పారు. శనివారము కొయ్యలగూడెం మండలం. అచ్యుతాపురం గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిధులు మంజూరు విషయం తెలిపారు. రక్షిత నీటి పథకాల ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్‌లు, చేతి పంపులు, మరమత్తులకు, నీటి సరఫరా పథకాల విస్తరణకు ఈ నిధులు వినియోగించుటం జరుగుతుందని ఎం.ఎల్ఏ. వివరించారు. ఏ గ్రామంలోనైనా నీటి సమస్యలెత్త కుండా తాగునీటిని ప్రజలకు తగినంతగా సరఫరా చేయటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు. మండలాలు, గ్రామాల వారీగా నీటి సరఫరా సమస్యలు ఉన్న పథకాలను అధికారులు గుర్తించి త్వరలో పనులు చేపడతారని ఎం.ఎల్.ఏ. అన్నారు.

'సీఎం సహాయనిధి' నుంచి ఆర్థిక సహాయం

రాజధాని ప్రతినిధి - కొయ్యలగూడెం : ఆ పన్నులకు, వైద్య, శస్త్రచికిత్సల ఖర్చులు నిమిత్తం పోలవరం నియోజకవర్గంలో గడచిన రెండు సంవత్సరాలలో కోటి రూపాయలకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు మంజూరు చేయించి బాధితులకు అందచేసినట్లు ఎం.ఎల్.ఏ. యమ్. శ్రీనివాసరావు చెప్పారు.

కొయ్యలగూడెం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన కామన్ దిండు మహేష్ అనే అయిదేళ్ల మూగ, చెవిటి బాలుడుకి శస్త్ర చికిత్స, స్పేచ్‌ధెరపే వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన ఆరు లక్షల రూపాయలు సి.యం.సహాయ నిధి చెక్కును శనివారం అచ్యుతాపురంలో బాలుని ఇంటి వద్ద బాలుడు,అతని తల్లి దండ్రులు కోటేశ్వరరావు దంపతులకు ఎం.ఎల్.ఏ. అందచేసారు. ఎ.ఎం.సి. చైర్మన్ పాలేపల్లి రామారావు,జడ్.పి.వైస్‌చైర్‌పర్సన్ చింతల వెంకటరమణ, ఎం.పి.పి. అయిన పర్తిచందన శ్రీదేవి, స్థానిక ఎం.పి.టి.సి.. దుర్గారావు,మాజీ సర్పంచ్ శేషారత్నం టి.డి.పి. నాయకులు లంకాసాయి, మాజీ ఎం.పి.పి. మట్టా సత్తిపండు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్హులందరికి ఇళ్లు ఇవ్వాలి : ఎమ్మెల్యే శ్రీనివాసరావు

రాజధాని, ప్రతినిధి-కొయ్యలగూడెం : గడిచిన ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ప్రజలకు ఇచ్చిన హామి మేరకు బేసిమెంటు దశ వరకు ఇళ్ళు నిర్మించుకున్న అర్హులైన లబ్దిదారులందరికి ఎన్.టి.ఆర్. గృహ పథకంలో గృహ పథకం ఇళ్లు మంజూరయ్యాయని, రూ.25 కోట్లు తోసి.సి. రోడ్డు నిర్మాణం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రుణ మాఫీ సక్రమంగా అమలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రభివృద్ధికి కార్యకర్తలు ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఎ.ఎం.సి.చైర్మన్ పాలేపల్లి రామారావు,జడ్.పి.వైస్ చైర్ పర్సన్ చింతల వెంకటరమణ, ఎం.పి.పి చందన శ్రీదేవి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జతవరపు శ్రీరామమూర్తి ఎ.పి.మహిళాకోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డెరెక్టర్ గంగిరెడ్ల మేఘాలదేవి ఏడు మండలాల పార్టీ అధ్యక్షులు,జడ్.పి.టి.సి.లు, ఎం.పి.పి.లు, వేదిక ప్రవేశకులయ్యారు. ఈ సమావేశంలో ప్రజా సమస్యలకు సంబంధించిన 20. తీర్మానాలను ఆమోదించారు.

నిడదవోలు అభివృద్ధికి ప్రతీఒక్కరూ సహకరించాలి

ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు

రాజధాని ప్రతినిధి - నిడదవోలు : నిడదవోలు మండల అభివృద్ధికి గ్రామసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు సమన్వయంతో పనిచేసినపుడే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు అన్నారు. బుధవారం మండలంలోని గ్రామంలో మండల పరిషత్ కార్యాలయం నందు మధ్యాహ్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు మన్యం సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా నిడదవోలు శాసనసభ్యులు బూరుగు పల్లి శేషారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రహదారులు నిర్మించి సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. అదేవిధంగా అంత్యోదయ అన్నపూర్ణ పథకంలో నిజమైన లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు రేషన్ బియ్యం అందేలా చూడాలని అన్నారు. ఆధార్‌కార్డును ఆన్‌లైన్ చేయించుకోక కొంతమందికి ఆధార్‌కార్డులేక మండలంలో 107 పించన్లు నిలిచిపోయాయని వాటిలో 23 మందికి ఆధార్ ఆన్‌లైన్ చేయించడం జరిగిందని మిగిలిన వారికి కూడా ఆ గ్రామసర్పంచ్‌లు ఎంపిటిసిలు సహకరించి ఆధార్ సీడింగ్ జరిగేలా చూస్తే ఎన్‌టిఆర్ భరోసా వారికి ఉపయోగపడుతుందని అన్నారు. ఇంకుడు కుంటలు త్రవ్వే క్రమంలో సరియైన కొలతలు క్రమపద్ధతిలో ఇసుక, మెటల్ వంటివి వేసి నిర్మించినపుడే భూగర్భ జలాలు అభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు శేషారావు

చెందుతాయని ఎంఎల్ఎ శేషారావు అన్నారు. నీరుచెట్టు కార్యక్రమంలో భాగంలో మొక్కలునాటి వాటి సంరక్షణకు కృషిచేస్తే రాబోయే కాలంలో ఎండతీవ్రత నుండి కాపాడుకోవచ్చునని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలవద్ద ఎఎన్ఎంలు తగు జాగ్రత్తలు తీసుకుని ఎండ తీవ్రతకు విద్యార్థులకు ఎటువంటి అనారోగ్యం కలుగకుండా ఒఆర్ఎస్ మంచినీటి సదు పాయాలు ఏర్పాటుచేయాలని అన్నారు. మండలంలోని తిమ్మరాజు పాలెం, రావిమెట్ల రెవెన్యూ భూములలో మండల సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి రైతులకు పాస్ పుస్తకాలు అందివ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం శంకరాపురం గ్రామం సర్వే నిర్వహిస్తున్నామని తహశీల్దార్, ఆర్‌డిఒ సమన్వయంతో పరిచేసి మండలంలోని అన్ని గ్రామాలు సర్వేపూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు.

ఇళ్ళ స్థలాల నిర్మాణంలో మట్టిని పూడ్చి చదునుచేయడానికి ఉనకరమిల్లి గ్రామానికి 15 లక్షలు, సింగవరం గ్రామానికి 17 లక్షల రూపాయలు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సూరాపురం, రావిమెట్ల గ్రామాల మధ్య రహదారి నిర్మాణానికి టెండర్లు పిలవడంజరిగిందని తెలిపారు. త్రాగునీరు విషయంలో ఎప్పటికప్పుడు పంచాయితీ సిబ్బంది క్లోరినేషన్‌చేస్తూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు పన్నులు వసూలుచేస్తూ సక్రమంగా ప్రభుత్వ ఖజానాకు జమచేస్తూ ఆ జమాఖర్చు వివరాలు రికార్డులలో సక్రమంగా పాటిస్తే ఆడిట్‌లో ఏవిధమైనా ఇబ్బందులు ఎదుర్కొనరని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామఅభివృద్ధితోపాటు మండల అభివృద్ధి జరుగుతుందని దానికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని ఎంఎల్ఎ శేషారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ ఆంజనేయులు, తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఎఒ జి సత్యనారాయణ, సివిల్ సప్లైస్ డిటి ప్రసాద్, ఆర్ఐ శేషగిరిరావు మరియు గ్రామసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రూ.67 కోట్లతో పూడికతీత పనులు

ప్రారంభించిన మంత్రి మాణిక్యాలరావు

రాజధాని ప్రతినిధి - తాడేపల్లి : జలసంరక్షణకోసం చెరువులు, కుంటలు త్రవ్వి విరివిగా చెట్లు పెంచాలని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖామంత్రి శ్రీ పైడికొండల మాణిక్యాలరావు కోరారు. జలసంరక్షణ, నీరు-చెట్టు కార్యక్రమాల్లో ప్రజలందరు భాగస్వాములై భూగర్భజల మట్టం పెంచాలన్నారు. నీరు-చెట్టు కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను, జగన్నాధపురం, దండగర్ర, మాధవరం, మోదుగూరు, వెంకట్రామన్నగూడెం, పెదతాడేపల్లి గ్రామాల పరిధిలో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులను మంగళవారం మంత్రి మాణిక్యాలరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లాలో నీరు-చెట్టు క్రింద ఈ ఏడాది 67 కోట్ల రూపాయలతో 374 చెరువులు పూడికతీత పనులు చేపట్టిన్నట్లు చెప్పారు. గోదావరి నది కాల్వలు చెంతనే ఉన్నా జిల్లాలోని భూగర్భ జలాల మట్టాలు 19 మీటర్ల మేర పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందన్నారు.

ప్రతి ఇంటా, బయట, కార్యాటయా ల్లోనూ, గ్రామల్లోనూ విరివిగా ఇంకుడు గుంటలు త్రవ్వాలని ప్రతి గ్రామంలో కనీసం 100 పంట కుంటలు త్రవ్వాలని శ్రీ మాణిక్యాలరావు కోరారు. చెరువుల పూడికలను తొలగించి వాటి కాల్వలను అభివృద్ధి చేసే పనుల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడి ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నాయని పేర్కొన్నారు.

కేంద్రం నీరు- చెట్టు కార్యక్రమానికి అవసరమైన నిధులను ఉపాధి హామి పథకం నుంచి కేటాయిస్తున్న దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జలసంరక్షణకు నీరు-చెట్టు కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి చెప్పారు. చెరువులు త్రవ్వి చెట్లు పెంచే

తాడేపల్లిగూడడెం మండలంలో చెరువుపూడికతీత పనులు ప్రారంభిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీ పైడికొండల మాణిక్యాలరావు

కార్యక్రమం సాగుతున్నా యాన్నారు. మహారాష్ట్రలో భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. దీంతో ఎంతో మంది ప్రజలు వలస పోతున్నారన్నారు. పొరుగురాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి రైలు ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో మూడు నుంచి 8 మీటర్ల లోతుగా భూగర్భజలాలు అందుబాటులో ఉండాలని ఇందుకు అనుగుణంగా నీరు-ప్రగతి క్రింద జలసంరక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారని మంత్రి మాణిక్యాలరావు చెప్పారు.

ముంపురాకుండా చర్యలు చేపట్టండి :

సాగునీటి చెరువుల నుంచి గ్రామాలు, పంటచేలు ముంపుబారిన పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జలవనరుల శాఖాధికారులను మంత్రి మాణిక్యా లరావు ఆదేశించారు.

కోట్లమ్మ చెరువు, ఇతర చెరువుల నుంచి వరదనీరు వచ్చి గ్రామంలోని కొన్ని ప్రాంతాలు మునిగే ప్రమాద మున్నదని గ్రామస్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. అలాగే కడియం చెరువును త్రవ్వి గట్టువేయడం వలన పంటచేలు ముంపు బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో యంపిడిఓ దోసిరెడ్డి, గ్రామసర్పంచ్ మలకా వెంకగ్రావు, యంపిటిసి సహదేవుడు,సొసైటీ అధ్యక్షులు నూకల బుల్లియ్య, ఉప సర్పంచ్ చిరంజీవి, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్ కె. బలరామమూర్తి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు,నీటి సంఘాల అధ్యక్షులు అడపా శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్,వర్క్స్ కమిటీ అధ్యక్షులు వట్టూరి రాంబాబు, తెలుగు విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మద్దిపాటి ధర్మేంద్ర, బెజెపి జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు ఏ.సత్తిబాబు, యువమోర్చ అధ్యక్షులు పన్నెంరెడ్డి నవీన్, జిల్లా నాయకులు పసుపులేటి నాగేశ్వంరావు, కొండపల్లి నగేష్, వెంపల మంగరాజు, గంధం బసవయ్య, రామావతారం, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నేపథ్యంలో అనేక సినిమాలు తీశా : వంశీ

రాజధానిప్రతినిధి,పాండుబాబు(కోనసీమ) : తూర్పుగోదావరి జిల్లాతో తనకు విడదీయరాని బంధం ఉందని గోదావరి నేపథ్యంలో అనేక సినిమాలు తీశానని అవన్నీ విజయవంత మయ్యాయని ప్రముఖ సినీ దర్శకుడు వంశీ అన్నారు. మల్కిపురం, మోరి గ్రామాల్లో ఆయన పర్యటించారు. తొలిరోజుల్లో రూపొందించిన సూపర్ హిట్ కామెడీ చిత్రాలైన లేడీస్ టైలర్, శ్రీకనక మహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్‌ట్రూప్ చిత్రాలు మోరి, శివకోడు గ్రామాల్లో చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు. ఆ గ్రామాలను కూడా ఈ సందర్భంగా ఆయన సందర్శించారు. తాను రచించిన పసలపూడి కథలు ఎంతో ప్రాచుర్యం పొందాయని అన్నారు. కోటిపల్లి-కాకినాడ సింగిల్ రైలుపై తాను రాసిన కథ ఎంతో పేరు తెచ్చిపెట్టిందన్నారు. తెలుగు సినీ పరిశ్రమకు ఎంతో మంది కామెడీ నటులను పరిచయం చేసిన ఘనత తనకే దక్కిందని ప్రముఖ సినీ దర్శకుడు వంశీ అన్నారు. కొత్త సినిమా కథను రూపొందించే క్రమంలో ఆయన ఈ ప్రాంతానికి వచ్చారు.

ప్రాంతీయ పరిపాలానాధికారిగా సుబ్రహ్మణ్యం

రాజధానిప్రతినిధి,పాండుబాబు(యానాం) : యానాం ప్రాంతీయ పరిపాలానాధికారిగా దవులూరి సుబ్రహ్మణ్యం నియమి తులయ్యారు. ఈ మేరకు పుదుచ్చేరి ప్రధాన కార్యదర్శి మనోజ్ ఫరీదా ఉత్తర్వులు జారీచేశారు. యానాంకు చెందిన దవులూరి సుబ్రహ్మణ్యం ప్రస్తుతం పుదుచ్చేరి డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ పనిచేసిన పార్థిబన్ ఎన్నికల అనంతరం పుదుచ్చేరి వెల్లడంతో ఆయన స్థానంలో సుబ్రహ్మణ్యం నియమితులయ్యారు.

అమలాపురం వేంకటేశ్వరుని హుండీ ఆదాయం రూ.7.12 లక్షలు

రాజధానిప్రతినిధి,పాండుబాబు(కోనసీమ) : అమలాపురం పట్టణ మహిపాలవీధిలో వేంచేసిన వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో సోమవారం హుండీని లెక్కించారు. దేవదాయ శాఖ ఈవొ బొక్కా వీరవెంకటేశ్వరరావు పర్యవేక్షణలో హుండీలను తెరిచారు. హుండీ ఆదాయం 53 రోజులకు గాను రూ.7లక్షల 12వేల 379 ఆదాయం, 32 గ్రాముల బంగారం లభించినట్లు ఈవొ వివివిఎస్ఎన్.మూర్తి తెలిపారు.

ఫొటోగ్రఫీ టెక్నాలజీ షో

రాజధాని ప్రతినిధి,పాండుబాబు(కోనసీమ) :జూన్ 3,4,5 తేదిలలో మూడు రోజుల పాటు ఫోటోగ్రఫీ టెక్నాలజీ షో హైదరాబాద్‌కు చెందిన ఫోటోగ్రాఫర్ల గుండెచప్పుడు మాసపత్రిక ఎడిటర్ పి.నారాయణస్వామి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ ఫోటోగ్రఫీ టెక్నాలజీ షో ఖమ్మం-స్వర్ణభారతి ఖమ్మంవారి కల్యాణ మండపంలో ఏర్పాటుచేశారు. ఈ షో ద్వారా ఫోటోగ్రాఫర్లకు నూతన ఉత్పత్తుల వేదికగా ఉండే విధంగా ఫోటోగ్రఫీ రంగానికి చెందిన స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఫోటోగ్రఫీ సీనియర్ ఫ్యాకల్టీలచే ఫోటోగ్రాఫర్లకు ఉచిత శిక్షణా శిబిరం, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఉచిత ఎంట్రీ పాస్‌లు కావాల్సిన వారు మాసపత్రిక డివిజన్ ఇన్‌ఛార్జ్ సెల్ : 9553412727లో సంప్రదించాలి. ఇతర ప్రాంతాలవారైతే ఎడిటర్ : 809 6053819, ఆంధ్రా ఇన్‌ఛార్జ్ : 8466818687 నంబర్లను సంప్రదించాలని కోరారు.

జూలై ఆఖరుకు పుష్కర పనులు పూర్తి

రాజధాని ప్రతినిధి- విజయవాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జూలై నెలాఖరుకు పుష్కరాల పనుల్ని పూర్తి చేస్తామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు చెప్పారు. తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

శ్రీవేంకటేశ్వరుని ఆలయానికి పూర్వవైభవం తీసుకొస్తా

దేవస్థానం చైర్మన్ కర్రి రామస్వామి

రాజధానిప్రతినిధి,పాండుబాబు(కోనసీమ) : తూర్పు గోదావరి అమలాపురం మహిపాల వీధిలో వేంచేసి యున్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి పూర్వవైభవం తీసుకొస్తానని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కర్రి రామస్వామి (దత్తుడు) పేర్కొన్నారు. అన్నవరం శ్రీసత్య నారాయణస్వామి దేవాలయం తరువాత అత్యధిక వివాహాలు జరిగే ఆలయం ఇదేనని, ఇప్పటి వరకు ఈ ఆలయం నిర్లక్ష్యానికి గురైందని, తాను ఛైర్మన్‌గా అనేక సంస్కరణలు తీసుకొస్తానని ఆయన అన్నారు. గత 20 సంవత్సరాల నుండి ఈ ఆలయ ప్రాంగణంలో తాను పుట్టి పెరిగానని, ఈ ఆలయానికి నిత్యం భక్తులు తాకిడి వచ్చేలా కృషిచేస్తానన్నారు.

పర్వదినాల్లో స్నానాలు ఆచరించి దీపాలు వదిలే కోనేరు మరుగునపడిపోయిందని, కోనేరును ఆధునీకరించి భక్తులు స్నానమాచరించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

ఆలయం మొత్తం వర్షానికి గురవుతుందని, ఆలయం మొత్తాన్ని పునః నిర్మించేలా అధికారులు, నాయకులతో మాట్లాడి గతంలో సువర్ణ యాగం నెలకొకసారి జరిగేదని, వారం వారం యాగం జరిగేలా ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు.

త్వరలో యాత్రికులకు నిత్యాన్న దానం సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

దూర ప్రాంతాల వారికి కాటేజీల్లో బెడ్‌లు ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధికి కృషిచేసి ఆదాయం పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, భక్తుల సహ కారంతో తమ కమిటీ కృషిచే యనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి..

కూరగాయల విత్తనాలు, నారు..!

- సేంద్రీయ ఎరువులతో సాగే లక్ష్యం
- ఆర్గానిక్ ఫుడ్‌తో ఆరోగ్య పరిరక్షణ
- రానున్న తొలకరిలో సాగుకు శ్రీకారం
- ఇదే ఉండి ఎమ్మెల్యే శివ ప్రణాళిక.

రాజధాని ప్రతినిధి- తాళం హనుమంతరావు: ఉండి తొలకరి ఆరంభంలోనే నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కూరగాయల విత్తనాల కిట్లను అందించనున్నారు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు. కిట్లతో బాటు వంగ, టమోటా, మిర్చి తదితర నారును కూడా పంపిణీ చేయనున్నారు. ఈప్రణాళికలో భాగంగానే మరో రెండు రోజుల్లో ఉండి క-షీ విజ్ఞాప కేంద్రం(కేవీకే)లో షేడ్ నెట్లలో ఆరోగ్యకరమైన పరిస్థితుల్లో నారును పెంచడానికి సన్నాహాలను ఉండి ఎమ్మెల్యే శివ ప్రారంభించనున్నారు. వీటితో బాటు మొక్కలను ప్రసిద్ధి గాంచిన కడియం నుంచి మునగ, కర్వేపాకు తదితర హైబ్రీడ్ వెరైటీ మొక్కలను రప్పించి ప్రజలకు పంచనున్నారు. ఎటు వంటి ఎరువులు వేయకుడా కేవలం సేంద్రీయ ఎరువులతోనే వీటిని సాగు చేయించాలని ఎమ్మెల్యే శివ సంకల్పించారు. ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించడం కోసం గత ఏడాదే ఈవినూత్న పథకానికి ఎమ్మెల్యే ఈపథకానికి శ్రీకారం చుట్టారు. అయితే ఈప్రయత్నంలో కొంత జాప్యం జరిగినందున ఆశించిన స్థాయిలో ఫలించలేదు. గత ఏడాదిలో వలంటీర్లు, విద్యార్థులు, శివ

స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులతో నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని సర్వే చేయించారు. ప్రతి కుటుంబానికి ఎంత విస్తీర్ణంలో పెరడు, దొడ్డి ఉన్నాయి. కుటుంబ సభ్యుల సంఖ్య ఎంత, ఇంటి ఆవరణ కాకుండా ఏమైనా మొక్కలు నాటేందుకు ఖాళీ, స్థలం ఉందా, అది ఎంత విస్తీర్ణం ఉంటుంది, అలాగే ఏరకం భూములున్నాయి తదితర అనేక అంశాలపై సర్వే జరిపించారు ఉండి ఎమ్మెల్యే శివ.తదనుగుణంగా ఖాళీ ప్రదేశాలను బట్టి చిన్న, మధ్య తరహా, లార్జ్ కిట్లను హైస్కూలు విద్యార్థుల ఖాళీ సమయాల్లో ఫ్యాక్ చేయించారు. . అయితే ఈతతంగం పూర్తి అయ్యే సరికి వర్షాలు తగ్గడంతో పూర్తి స్థాయిలో ఫలితాలు రాలేదు. ఈఅనుభవాలను ద-ష్టిలో ఉంచుకుని ఈఏడాది తొలకరి ఆరంభంలో వీటిని అందించేందుకు పక్కా ప్రణాళికతో కార్యాచరణకు సిద్ధమ య్యేరు ఉండి ఎమ్మెల్యే. మార్కెట్టులో విచ్చలవడిగా ఎరువులు, పురుగు మందులను వాడి పండిస్తున్న కూరగాయలే ముంచెత్తు తున్నాయి. గత్యంతరం, ప్రత్యామ్నాయం లేక విషతుల్యమైన కూర గాయలనే వినియోగించి జనం తరుచు అనారోగ్యాలకు గురౌతున్నారు.. జూన్ మొదటి వారంలోనే అంటే తొలకరి జల్లులకు ముందే 6 నుంచి 8లక్షల మొక్కలను,కిట్లను పంచేందుకు ఇటీవలే ఉండి కేవీకేలో హర్టీ కల్చర్ శాస్త్రవేత్తల, వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించి కార్యాచరణకు సమాయాత్తం చేసారు ఎమ్మెల్యే శివరామరాజు. రాబోయే కాలంలో ఉండి బ్రాండ్ కూరగాయలకు రాష్ట్రంలోనే మంచి డిమాండ్ ఏర్పడుతుందని ఆశిద్దాం!

ఆర్గానిక్ హబ్‌గా 'ఉండి'

నర్సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు

రాజధాని ప్రతినిధి-తాళం హనుమంతరావు : ఉండి నియోజకవర్గంలో సేంద్రీయ ఎరువులతో పండించిన కూంగాయల హబ్‌గా మారుద్దామని, దీనికి ఉండి ఎమ్మెల్యే శివ చేబట్టిన కార్యక్రమం నూరుశాతం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఉండి కృషీ విజ్ఞాన కేంద్రం(కేవీకే) షేడ్ నెట్‌లో వంగ, మిర్చి, టమోటాల నారును నిర్ధేశిత ట్రేలలో ఉండిన సేంద్రీయ ఎరువులతో ప్రత్యేకంగా తయారు చేసిన మట్టిలో విత్తనాలను చల్లారు. ఉండి ఎమ్మెల్యే శివ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపి మాట్లాడుతూ మన ప్రాంత వ్యవసాయానికి, ఆక్వా రంగ అభివ-ద్ధిలతో బాటు కూర గాయల ఉత్పత్తిని చేసి రాష్ట్రానికి మార్గదర్శిగా నిలుద్దా మన్నారు. మార్కెట్ ఇబ్బడి ముబ్బడిగా విచ్చిల విడిగా ఎరువులు, నిషేదిత పురుగుమందులను వాడి పండించిన కూరగాయాలు ముంచెత్తుతున్నాయన్నారు. వాటిని వినియో గించిన మనందరమూ ఆనారోగ్యాల బారిన పడుతున్నామని ఆందోళన వెలిబుచ్చారు. ఈనేపథ్యంలో ఉండి శివ గత ఏడాదే ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రతి ఇంటి పెరట్లో పండించేందుకు కార్యాచరణ చేబట్టారని

గుర్తు చేసారు. ఈకార్యక్రమంలో కేవీకే హెడ్ డా. దండు జగన్నాధరాజు, ఎఫ్ఆర్ఎస్ హెడ్ తుమ్మల సుగుణ, ఉండి ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాలక-ష్ణరాజు, సర్పుఉల చాంబర్ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసీలు కరిమెరక తులసి, బర్రె వెంకట రమణ, అనంతలక్ష్మి, జుజాత, సర్పంచులు ముదునూరి విజయ కృష్ణరాజు, ప్రియదర్శిణి విజయరత్నం, మంతెన రామసీత చంటిరాజు, దండు సుబ్బరాజు, నాగరాజు, శ్రీనివాస్, ఎంఎండివో లక్ష్మి, ఏఒ రాజేష్, బిజేసి నాయకులు పేరిచర్ల సుభాష్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఎమ్మెల్యే శివ సేవలు

అభినందనీయం

డీఎస్పీ పూర్ణచంద్రరావు

రాజధానిప్రతినిధి,ఉండి(తాళం హనుమంతరావు): గ్రామీణ యువకులు, మహిళలకు స్కిల్ డవలప్ మెంట్స్‌పై శిక్షణ కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకునేందుకు ఉండి ఎమ్మెల్యే శివ చేస్తున్న కారక్రమాలు అభినందనీయమని నర్సాపురం డిఎస్పీ పూర్ణ చంద్రరావు అన్నారు. ఉండి అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో శివ స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా యువకులకు డ్రైవింగ్‌పై శిక్షణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. డిఎస్పీ మాట్లాడుతూ ఎమ్మెల్యే శివ వినూత్నంగా చేబడుతున్న కార్యక్రమాలకు మావంతు సహకరం అందిస్తామన్నారు.

ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివ రామరాజు మాట్లాడుతూ డిజిటలైజేషన్, సిసి కెమెరాలే, ఆప్టికల్ సైబర్ నెట్ వర్కింగ్, డ్రైవింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను ట్రస్టు ద్వారా చేబడుతున్నట్లు చెప్పారు.

డ్రైవింగ్‌లో ఆసక్తి ఉన్న 300మంది యువకులను సర్వే ద్వారా గుర్తించి వారిని ఈశిక్షణ కార్యక్రమానికి రప్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొత్తపల్లి గోపాల కృష్ణ రాజు, జుత్తిగ శ్రీనివాస్, ఎంపిపి దలియ లక్ష్మి, జడ్‌పిటిసి తులసి పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

**రాజధాని ప్రతినిధి - పాండుబ

అభ్యుదవి కవి ఆరుద్ర

(జూన్ 4 ఆరుద్ర వర్ధంతి సందర్భంగా)

తెలంగాణా పోరాట ఇతివృత్తంతో రాసిన త్వమేవాహం (1949) కావ్యం చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర (ఆగస్టు 31, 1925 – జూన్ 4, 1998) పూర్తిపేరు భాగవతుల సదాశివశంకర శాస్త్రి . శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర అభ్యుదయకవి, పండితుడు, పరిశోధకుడు, నాటక కర్త మరియు విమర్శకుడు. ఈయన భార్య కె.రామలక్ష్మి కూడా ప్రముఖ తెలుగు రచయిత్రి.

తొలి జీవితం : ఆరుద్ర 1925, ఆగస్టు 31న విశాఖపట్నంలో జన్మించాడు. విశాఖపట్నం ఎ.వి.యన్. కాలేజీ ఉన్నత పాఠశాలలో, తర్వాత విజయనగరంలో యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశాడు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి 1943-47 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్?లో గుమ్మస్తాగా పనిచేశాడు.ఆ తర్వాత కొంతకాలం సంగీతంపై దృష్టిని నిలిపాడు. 1947-48 లో చెన్నై నుంచి వెలువడే ప్రముఖ వారపత్రిక ' ఆనందవాణి ' కి సంపాదకుడిగా ఉన్నాడు. ఈ పత్రికలో శ్రీశ్రీ,ఆరుద్ర వ్రాసిన కవితలు అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించాయి. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) వ్యవస్థాపకుల్లో ఒకడైన ఆరుద్ర ఆ సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడు. ఆరుద్ర మహాకవి శ్రీశ్రీకి వేలువిడిచిన మేనల్లుడు. ప్రముఖ రచయిత చాగంటి సోమయాజులు (చాసో) మార్క్సిస్టు భావాలను నూరిపోశాడని, ఆరుద్ర కవితాధోరణిలో శ్రీశ్రీ ప్రభావం కొంతవరకూ ఉందని సాహితీ విమర్శకులు అంటారు.

సాహిత్య సేవ : 1946 లో చెన్నై వచ్చిన ఆరుద్ర కొంతకాలం పాటు చాలా కష్టాలు అనుభవించాడు. తిన దానికి తిండిలేక పానగల్ పార్కులో నీళ్ళ త్రాగి కడుపు నింపుకోవల్సి వచ్చిన సందర్భాన్నాయని ఆరుద్ర చెప్పు కున్నారు. అయితే ఈ ఇక్కట్లు ఏవీ సాహిత్య సేవకు అడ్డం రాలేదని ఆయన అన్నారు. నెలకొకటి చొప్పున వ్రాస్తానని ప్రతిజ్ఞ చేసి డిటెక్టివ్ నవలలనుంచి మళ్ళీ అదే ప్రతిజ్ఞతో సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటాలవరకు ఆరుద్ర "దోహదం" తో పల్లవించని సాహితీ శాఖలేదు. త్వమేవాహంతో మొదలుపెట్టి వందలాదిగా గేయాలు, గేయ నాటికలు,కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసాలు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు ఇవన్నీ కాక తన అసలు వృత్తి సినీ గీత రచన..... ఇంత వైవిధ్యంగల సాహిత్యోత్పత్తి చేసిన ఆధునికుడు మరొకడు కనబడడు.

తెలుగు సాహిత్య ప్రపంచానికి ప్రాపంచిక దృష్టితోపాటు భౌతిక దృక్పథాన్ని పరిచయం చేసిన సాహితీ ఉద్యమం అభ్యుదయ సాహిత్యం . అభ్యుదయ సాహిత్యంలో పరిచయం అవసరం లేని సాహితీ మూర్తుల్లో ఆరుద్ర ఒకడు. వివిధ రంగాల్లోనే కాక వివిధ ప్రక్రియల్లో ఆరితేరిన అరుదైన వ్యక్తి ఆరుద్ర. త్వమేవాహం , సినీవాలి కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలు వంటి అనేక కావ్యాలతో పాటు వెన్నెల-వేసవి, దక్షిణవేదం, జైలుగీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీక కృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూప కాలుతో పాటు కొన్నికథలనూ, నవలలనూ కూడా రచించాడు. సమగ్ర ఆంధ్ర సాహిత్యం (14 సంపు టాలు) ఆరుద్ర పరిశోధనా దృష్టికి పరాకాష్ట. దీనికోసం మేధస్సునే కాకుండా, ఆరో గ్యాన్ని కూడా ఖర్చు పెట్టాడు. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతివాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి అద్దంపడతాయి.

సంగీతం పైనా, నాట్యం మీద రచించిన అనేక వ్యాసాలు ఇతర కళల్లో ఆరుద్ర అభినివేశాన్ని పట్టి చూపిస్తాయి. చదరంగం పైనకొన్ని దశాబ్దాలకు పూర్వమే ఒక గ్రంథాన్ని ప్రకటించడం ఆరుద్రలోని మరో ప్రత్యేకత. ఇలా పలు రచనా ప్రక్రియలలో చేపట్టి, కవిత్వం- పరి శోధనా రెంటినీ వినియోగిస్తూ కవి పరిశోధకుడిగా నవ్యత కోసం పరితపించిన నిత్య శోధకుడు హేతువాది ఆరుద్ర.

కవిత్వం : త్వమేవాహం - 1948. ఇది ముఖ్యమైన తెలుగు రచనలలో ఒకటి. తెలంగాణా నిజా పాలనలలో జరిగిన రజాకార్ల అకృత్యమాలు ఈ రచన నేపథ్యం. మృత్యువు ఒక వ్యక్తితో నువ్వే నేను (త్వమేవాహం) అంటుంది. ఒకచోట రచయిత సమాజంలోని ఘటనలను, దృక్పథాలను ఊహాజనితమైన గడియారంతో పోలుస్తాడు.

పరిశోధన, విమర్శలు, వ్యాసాలు : సమగ్ర ఆంధ్ర సాహిత్యం - ఇది తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారికి ఒక గొప్ప ఉపయుక్త గ్రంథం. ఇలాంటి రచన చేయడం అకాడమీలు, ప్రభుత్వ సంస్థలు వంటి వనరులు గలిగిన సంస్థలు మాత్రమే పూనుకొనగల పని. అటువంటి మహాకార్యాన్ని ఆరుద్ర ఒక్కడే తలకెత్తుకొని విజయ వంతంగా పూర్తి చేశాడు. ఇది 1965, 1968లలో 13 సంపుటాలుగా వెలువడింది.

ఆరుద్ర సినీ గీతాలు : 1949లో బీదల పాట్లు అన్న చిత్రంలో .. " ఓ చిలుకరాజా నీ పెళ్లెప్పుడు ' అనే గీతంతో మొదలుపెట్టి దాదాపు నాలుగువేల సినిమా పాటలు వ్రాసాడు. వీటి సంకలనాలు ఆరుద్ర సినీ గీతాలు అన్న పేరుతో ప్రచురితమయ్యాయి.

పురస్కారాలు : ఇతనికి 1985లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ (గౌరవ డాక్టరేట్) ప్రదానం చేసింది.

ఘనమైన చరిత్ర విజయనగరానికే సొంతం

(జూన్ 1 జిల్లా ఆవిర్భావం సందర్భంగా)

విజయనగరం పట్టణం భారత దేశములోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈశాన్యాన ఉన్నది. ఇది విజయనగరం జిల్లాకు ముఖ్యపట్టణం. రాష్ట్రంలోని జిల్లాలన్నిటికంటే, విజయనగరం జిల్లా అత్యంత కొత్తది. 1979 జూన్ 1న ఈ జిల్లా ఏర్పడింది. దీనితో రాష్ట్రంలోని మొత్తం జిల్లాల సంఖ్య 23కు చేరింది. విజయనగరం బంగాళా ఖాతము నుండి 18 కి.మీ.ల దూరములో, విశాఖపట్నం నకు 40 కి.మీ.లు ఈశాన్యమున ఉన్నది. విజయనగరం పట్టణం ప్రముఖ కూడలి గంటస్తంభం విజయనగరం పట్టణం చారిత్రక ప్రశస్తి కలిగినది. ప్రపంచప్రఖ్యాతి గాంచిన కన్యాశుల్కం నాటకంలోని ప్రధాన వేదిక విజయనగరమే! పట్టణంలోని కొన్ని ప్రధాన ప్రాంతాలు - అయ్యకోనేరు, బొంకులదిబ్బ మొదలైన వాటి ప్రస్తావన ఈ నాటకంలో ఉంది. ఆ నాటక రచయిత గురజాడ అప్పారావు విజయనగరం రాజావారి ఆస్థానంలో ఉద్యోగస్తుడే.

విజయనగర వైభవం పైడితల్లి అమ్మవారి ఆలయం : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాలు విజయనగరం పట్టణంలో 300 ఏళ్లుగా జరుగుతున్నాయి. బొబ్బిలియుద్ధం సమయంలో విజయనగర రాజుల ఆడపడుచైన పైడితల్లి ఆత్మాహుతికి పాల్పడి ఇలవేల్పుగా అవతరించినట్లు భావిస్తారు. అప్పటినుంచి ఆమెను భక్తితో పూజిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులు దీనికి హాజరవుతారు.

విజయనగరం పట్టణం మధ్యలో 'పెద్ద చెరువు' చాలా విశాలమైనది. 18వ శతాబ్దంలో కోట నిర్మాణానికి కావల్సిన మట్టి కోసం దీన్ని తవ్వించారు. ఈ చెరువులోని నీటితో ఆయకట్టు రైతులు ఏటా మూడు పంటలు పండిస్తుంటారు. ఈ చెరువు పశ్చిమ భాగంలోనే పైడిమాంబ విగ్రహం సాక్షాత్కారమైనది. ఈ చెరువులోనే అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు.

గంట స్తంభం కూడలి : విద్యుశ్చక్తి లేని రోజుల్లో నాటి పురపాలక సంఘం వారు 'మూడు లాంతర్లు కూడలి' లో మూడు వైపులా మూడు హరికెన్ లాంతర్లు ఏర్పాటుచేశారు. రాత్రిపూట నెల్లిమర్ల, ధర్మపురి, గంటస్తంభం దారులలో ఎడ్లబళ్ళతో వెళ్ళేవారికి, పాదచారుల సౌకర్యార్థం నెలకొల్పారు. విజయనగర రాజులు 'అమృతఖానా' ను పెద్ద పూలకోటలో నిర్మించారు. 'ఖానా' అంటే మదుము అని 'అవృత' అనే ఆంగ్లపదంతో కలిసి రూపొందింది. 'నీరు బయటకు పోయే మదుము' అని దీని అర్థం. ఇది గంటస్తంభం నమూనాలో ఉన్నది. పైభాగంలో స్నానానికి అనువుగా పెద్ద తొట్టె ఉన్నది. క్రిందిభాగంలో నుయ్యి, దిగడానికి మెట్లు వున్నాయి. మహారాజులు ఇందులో స్నానాలు చేసేవారని పెద్దలు అంటారు.

రాజావారి కోట : కోట ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని 'బొంకుల దిబ్బ' అంటారు. నాడు ఈ ప్రదేశాన్ని మహారాజులు సైనిక విన్యాసాలకు కవాతులకు వినియోగించేవారు. 'బంకు' అనేది మహారాష్ట్ర పదం దీనికి 'తలవాకిట పహరా' అని అర్థం. కాలక్రమేణా ఈ బంకులదిబ్బే బొంకులదిబ్బగా రూపాంతరం చెందింది. ఈ ప్రదేశానికి ఈ పేరు రావడానికి మరో కథనం కూడా ప్రచారంలో ఉన్నది. ఒక ఫ్రెంచి ఇంజినీరు భూగర్భ జలాల్ని బయటకు తెప్పిస్తానని గొట్టాలను తెప్పించి వాటిని ఇక్కడే భూమిలోకి దించాడట. తన ప్రయత్నం విఫలం కావడంతో చెప్పాపెట్టకుండా రాత్రికి రాత్రే పారిపోయాడట. ఆ ఇంజినీరు పలికిన బొంకు లేదా అబద్ధం ఆ ప్రదేశానికి స్థిరపడిందంటారు. మహాకవి గురజాడ అప్పారావు తన కన్యాశుల్కం నాటకాన్ని బొంకుల దిబ్బ సీనుతోనే ఆరంభించారు. ప్రస్తుతం ఈ ప్రదేశం కూరగాయల మార్కెట్ గా ఉపయోగపడుతుంది.

విజయనగరం రైల్వే స్టేషను వద్ద ఒక రైలు ఇంజను సమూన : విజయనగరం ఒక సంస్థానం. పూసపాటి వంశం వారు దీని పాలకులు. 1754 లో, విజయనగర పాలకుడైన పూసపాటి విజయరామ గజపతి రాజు, ఫ్రెంచి వారితో ఒప్పందం కుదుర్చుకొని, తన పాలన సాగించాడు. కానీ కొంత కాలానికే ఈ సంస్థానం బ్రిటిషు వారి ఏలుబడిలోకి వెళ్ళింది. స్వాతంత్ర్యం వచ్చేవరకు బ్రిటిషువారి ఏలుబడిలోనే ఉంది.

విజయనగరం కోట ప్రసిద్ధిచెందిన విజయనగరం కోట ముఖద్వారం : విజయనగర రాజులు మొదట్లో కుమిలి లోని మట్టి కోటలో నివసించేవారు. ఆనంద గజపతి రాజు విజయనగరం కోట నిర్మాణాన్ని క్రీ.శ. 1712-1714 ల మధ్య ప్రారంభించారు. అయిదు విజయాలకు చిహ్నంగా అనగా విజయ నామ సంవత్సరంలో, విజయదశమి, మంగళవారం నాడు (తెలుగులో జయవారం) ఈ కోట నిర్మాణం మొదలైంది. తన కుమారుడు విజయరామ రాజు పేరిట దీనికి 'విజయనగరం' అని పేరు వచ్చింది. అయితే 1717 సంవత్సరంలో ఆనందరాజు పరమపదించగఅ విజయరామరాజు కోట నిర్మాణాన్ని పూర్తిచేశారు.2012 నాటికి 300 సం. అయ్యాయి. విజయనగరం కోటను కొండరాళ్లతో నిర్మించారు. ఇది 26 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు కోణాల్లో నలుగు పెద్ద బురుజులతో నిర్మితమైనది. కోట చుట్టూ 19,653 చదరపు అడుగుల కందకం తవ్వించారు. నాడు కందకం నిండా నీరు ఉండేది. ఇది సుమారు రెండు ఏనుగులు మునిగేటంత లోతు ఉంటుంది. గోడలు సుమారు 30 అడుగుల ఎత్తు కలిగివున్నాయి.

భౌగోళికం : 18,12 ప్రాంతం లో ఉంది. ఇది 74 మీటర్ల (242 అడుగులు) సగటు ఎత్తులో ఉంది. ఆర్థికరంగం,వ్యవసాయం,పరిశ్రమలు,నియోజక వర్గాలు,విజయనగరం లోకసభ నియోజకవర్గం పూర్తి వ్యాసం విజయనగరం లోకసభ నియోజకవర్గంలో చూడండి.విజయనగరం భారత పార్లమెంట్ లో ఒక నియోజకవర్గం. 2007-8 పునర్వ్యవస్థీకరణ తర్వాత ఇది తయారైంది.

పోషణ ఆరోగ్య కార్యకర్తల పోస్టులు రద్దు

- నియామకానికి రాజకీయ గ్రహణం
- జిల్లాలో వెయ్యి పోస్టుల రద్దు
- తలలుపట్టుకుంటున్న అధికారులు
- దరఖాస్తుదారుల్లో ఆందోళన

రాజధాని ప్రతినిధి- మాచర్ల: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో వెయ్యి న్యూట్రీషన్ కౌన్సిలర్ (పోషణ ఆరోగ్య కార్యకర్తలు) పోస్టుల నియామకం అధికార పార్టీనేతల రాజకీయ అధిపత్యం కారణంగా రద్దయినట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లాలో సుమారు వెయ్యి ఆరోగ్య కార్యకర్తలు పోస్టుల కోసం నోటిఫికేషన్ వెలువడింది. దీంతో పలుకుబడి కలిగిన టీడీపీ నేతలు రెండు మూడు జాబితాలను రూపొందించి తాము చెప్పిన వారికే ఉద్యోగాలివ్వలని అధికారులను కోరారు. మాచర్లలో పొరుగు నియోజకవర్గ నేత జోక్యం ఎక్కువైందని భావించిన స్థానిక నేత తాను జాబితాను రూపొందించి లోకేష్ వద్ద సంతకం కూడా చేయించినట్లు తెలిసింది. లోకేష్ సంతకంతో కూడిన జాబితాను అధికారులకు స్థానిక నేత అందజేశారు. లోకేష్ సంతకం చేసిన వారికే పోస్టులు ఇవ్వాలని కోరినట్టు సమాచారం. మాచర్లలో ఆరోగ్య కార్యకర్తల పోస్టుల కోసం లోకేష్‌తో కలుపుకొని మూడు జాబితాలపై జాబితాలు పంపడంతో వేటిని ఖరారు చేయాలో అర్థంకాక అధికారులు తలలుపట్టుకుంటున్నారు. ఏ జాబితాను ఖరారు చేసినా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. పోసుటల భర్తీపై ఒత్తిడి తీవ్రం కావటంతో ఇంటర్వ్యూల ప్రక్రియ పూరై 2 నెలలు గడిచినా పల్నాడులో పోసుటల భర్తీ కాలేదు. కొన్నిచోట్ల నామమాత్రంగా జరిగినా, ఆ పోసులను రద్దు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వారికి రెండు మూడు నెలలు జీతాలు ఇవ్వకపోతే వారంతట వారే ఉద్యోగాల నుంచి తప్పుకుంటారని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. రాజకీయ ఆటంకాలతో నియామకాలు రద్దయితే బడ్జెట్ లేని కారణంగా రద్దు నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పోషణ ఆరోగ్య కార్యకర్తల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వేలాది మంది నిరాశ చెందుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి పోస్టులు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కోరుతున్నారు.

విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయ్..

రాజధాని ప్రతినిధి- విజయవాడ: యువజనులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా, రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హెచ్చరించారు. ప్రపంచంలో అణుబాంబు కన్నా విద్యార్థులే శక్తిమంతులన్నారు. అరండలపేటలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో చేపట్టిన విస్తృత స్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు దాసోహమైన చంద్రబాబు సర్కార్ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పనునతోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి లేని విద్యార్థి, యువజనుల బలం ఎయువజనుల బలం వైఎస్సార్‌సీపీకి ఉందన్నారు.

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పానుగంటి చైతన్య మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామన్నారు. అనంతరం పార్టీ యువజన విభాగం నగర ప్రధాన కార్య దర్శిగా షేక్‌వలి నియమితులైన సందర్భంగా ముస్తఫా, అప్పిరెడ్డి ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు జగన్‌కోటి, విద్యార్థి విభాగం నేతలు విఠల్, వినెద్, గంటి రవి, షేక్ రబ్బాని, సతీష్, నాగూర్, సంతోష్, సాయిగోపి, విజ్ఞాన్ కళాశాల అధ్యక్షుడు సూర్యారెడ్డి, ఏసీ కళాశాల అధ్యక్షుడు వినోద్, హిందూ కళాశాల అధ్యక్షుడు రాము తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్‌తో.. ఆలస్యానికి చెల్లుచీటి

- ఉపాధ్యాయుల సమయపాలన తప్పనిసరి
- ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ హాజరుకు ఏర్పాట్లు

రాజధాని ప్రతినిధి- పిడుగురాళ్ళ : ప్రభుత్వ ఉపాధ్యాయులు బడులకు సకాలంలో వచ్చేలా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. అన్ని స్కూల్స్‌లో ఈ విద్యా సంవత్సరం నుంచి బయోముట్రిక్ విదానాన్ని అమలు జేసేందుకు శ్రీకారం చుడుతున్నారు. ప్రభుత్వ యాజమాన్య, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు చుట్టుపుచూపు హాజరుకు ఈ బయోమెట్రిక్ ద్వారా చెల్లు చీటిపడునుంది. జిల్లా వ్యాప్తంగా మూడు వేల పాఠశాలలో ఈ విధానం పక్కాగా అమలు చేయాలని విద్యాశాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మొదటి దశలో సుమారు 300 పాఠశాలలు బయోమెట్రిక్ హాజరు పరిధిలోకి రానున్నాయి. ఉపాధ్యాయులు, సిబ్బంది. వరకే బయోమెట్రిక్ హాజరు వార్తించునుంది. మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ, ఇతర ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలను అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని విద్యాశాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సేవలు మెరుగుపడితే విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయని ప్రభుత్వ ఆలోచన. జిల్లా వ్యాప్తంగా 3695 ప్రభుత్వపాఠశాలలు ఉంటే ఇందులో సగానికి పైగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు హాజరు కావడంలేదని ఇటీవల విద్యాశాఖ అధికారులు నిర్వహించిన సర్వేలో తేలింది. రోజూ ఉదయం 9 గంటలకు పాఠశాలకు రావాల్సి ఉండగా 15 నిమిషాల నుంచి అరగంట వరకు ఉపాధ్యాయులు ఆలస్యంగా వస్తునట్లు విద్యాశాఖ అధికారుల పరిశీలనలో స్పష్టమైనట్లు తెలుస్తుంది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏకంగా విధులకు హాజరు కాకుండా బుమ్మా కొట్టేస్తూ సీఎల్, ఓడీలు నమోదు చేసుకుంటున్నారు. అంతంత మాత్రంగా సదుపాయాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బాధ్యతారహితంగా ఉండటంలో ఈ ప్రభావం ఫలితాలపై పడుతుందని జిల్లా విద్యాశాఖ ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే సిబ్బందికి బోధన అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే తొలుత బయోమెట్రిక్ మిషన్ల ఏర్పాట్లుకు సర్వం సిద్ధం చేస్తుంది.

రాజధానిలో గాలివాన బీభత్సం

గాలివానకు ఊగుతున్న చెట్లు..

రాజధానిప్రతినిధి-తుళ్ళూరు: రాజధాని ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం వరకు నిప్పుల కొలిమిలో ఉన్న వాతావరణం సాయంత్రానికి ఒక్కసారిగా మారిపోయింది. వర్షంతో పాటు బలమైన గాలులు వీయడంతో అనేక ప్రాంతాలలో చెట్లు విరిగిపోయాయి.తుళ్ళూరులో హనుమాన్ చాలీసా పారాయణం నిమిత్తం ఏర్పాటు చేసిన టెంట్లు పడిపోయాయి. రాయపూడి విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో గాలుల ఉధృతికి చెట్లు విరిగి ద్విచక్రవాహనాలపై పడటంతో స్వల్పంగా నష్టం వాటిల్లింది.గాలిధాటికి విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఉద్దండరాయినిపాలెంలో రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంలో యాగశాల కుప్పకూలి పోయింది. లింగాయపాలెం బస్టాఫ్ వద్ద తాటిచెట్టుపై పిడుగు పడటంతో దగ్గరలో ఉన్న వల్లాభాపురం కోటేశ్వరమ్మ ఇంటిలో టివి, విద్యుత్ మీటరు, సెట్‌ఆఫ్‌బాక్స్, ఫ్యాన్ కాలిపోయాయి.పిడుగు శబ్దంతో కుటుంబ సభ్యులు భయంతో ఇంటి నుంచి బయటకు పరుగు తీశారు.బలంగా వీచిన గాలులతో విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.దీంతో శుక్రవారం రాత్రి రాజధాని ప్రాంతంలో అంధకారం అలుముకుంది.శనివారం మధ్యాహ్నం సమయానికి విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి.

ఉద్దండురాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో కుప్పకూలిన యాగశాల

కాలుష్యంతో.. జాగ్రత్త..!

ప్రతి మనిషికి టీ టైము, టిఫీన్, భోజనము టైము, స్నాక్స్ టైము అని తినడానికి, త్రాగడానికి సమయం పెట్టుకోవడం ఉంది కానీ శరీర అనవసరాలైన మల మూత్రాదులను వదలడానికి ఇది మోషన్ టైము, ఇది మూత్రం టైము అని మూత్రం ఎక్కడా లేదు. ఇదే కాలుష్యం పేరుకోవడానికి పెద్ద కారణం. మనిషి ప్రతిరోజూ తినడానికి గానీ త్రాగడానికి గానీ 2 నుండి 3 గంటల సమయాన్ని వాడుకుంటాడు. అంత సమయంలో ఒక వంతు సమయాన్ని కాలుష్యాన్ని వదులు కోవడానికి రోజులో కేటాయించినా కాలుష్యం అయితే ఆవుకోవడం చేతకాక కాలుష్యం పేరుకోదు. ఎక్కువ మంచినీరు త్రాగితే మూత్రం ఎక్కువగా వచ్చి ఎక్కువ సార్లు బాత్‌రూమ్‌కి తిరగవలసి వస్తుందని, అసలు నీరు త్రాగటమే దగ్గించి వేస్తున్నారు.

మూత్రం ద్వారా బయటకు పోవలసిన చెడు బయటకు పోయేది తక్కువ,పేరుకు పోయేది ఎక్కువ అవుతుంది. రోజుకి 3,4 సార్లు ఏదో ఓకటి తింటాము. దాని ద్వారా తయారైన మలాన్ని మూత్రం రోజుకొకసారి కూడా సాఫీగా వదలడం లేదు. ప్రతిరోజూ మలం ద్వారా 25 శాతం చచ్చిపోయిన సూక్ష్మ జీవులు బయటకు పోవాలి. విరేచనానికి వెళ్ళే ఖాళీ లేక 2,3 రోజుల కొకసారి దొడ్లోకి వెళ్లడం వలన ఆ చెడు శరీరంలో పేరుకుపోతున్నది. ఎక్కడ చెమట వడితే పౌడర్ పోతుందనో, ఇస్త్రీ నలిగిపోతుందనో, చిరాకనో చెమటను కారనివ్వకుండా ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు వేస్తాము. వేరే రూపంలో చెమట పట్టే పని ఉండదు. దాంతో చర్మ రంధ్రాలలో చెమట రూపంలో బయటకు పోవలసిన చెడు పేరుకుపోతున్నది. రెక్కలు కదిలే పని చేసే వారికి ఎక్కువ గాలి దీర్ఘంగా ఊపిరితిత్తులలోనికి వెళ్ళి, తిరుగు ప్రయాణంలో లోపల నుండి కార్బన్-డై-ఆక్సైడ్‌ను ఎక్కువ మొత్తంలో మోసుకు వస్తుంది. ఈ రోజులలో అన్నీ వ్రేళ్ళు కదిలే పనులేనయ్యే, దాంతో చెడ్డ వాయువు శరీరంలో ఎక్కువగా పేరుకుపోతున్నది. ఈ విధముగా నాలుగు విసర్జకావయవాల ద్వారా (మురుగు కాల్వ లాంటివి) పోవలసిన చెడు మన లోపల ఎంతో తయారవుతుంటే, దానిలో ఒక వంతు మాత్రం బయటకు వదులుతూ, మూడు వంతుల చెడుని శరీరంలోనే మిగిల్చి పేరుబెట్టుకుంటున్నాము. శరీరంలో చెడు పేరుకుంటే ఎంత నష్టమో మనకు తెలియడం లేదు. దానిని తెలుసుకునే ప్రయత్నం చేద్దాము.

కాలుష్యం వల్ల శరీరానికి వచ్చే నష్టాలు

కంటిలో నలుపు, పంటిలో పీచు శరీరానికి ఇబ్బంది కలిగించకుండా ఉండాడనికి, వాటికి పూర్తిగా బయటకు గుంటే వరకూ శరీరనికి మనశ్శాంతి ఉండదు. అలాంటి గుణం ఉన్న మన శరీరం, తనలో పేరుకు పోతున్న నాలుగురకాల కాలుష్యం పదార్థాలను విసర్జకావయవాలనే మురుగు కాల్వల ద్వారా బయటకు గెంటడానికి సర్వవిధాలా ప్రయత్నిస్తూ ఉంటుంది. ఆ కాలుష్య పదార్థాలు గేటు మరలా వెనక్కి పోతున్నాయి. ఇలా శరీరం ఎన్నో రోజులు ప్రయత్నించి, చివరకు విఫలమయ్యి ఈ చెత్తను గెంటడం ఇక నా వల్ల కాదు, దీన్ని ఎక్కడో ఒకచోట, అడ్డులేని చోట దాస్తే బాగుంటుందని నిర్ణయించుకుంటుంది. మంచినీటిని పదిరోజులు కదపకుండా అలా బిందెలో ఉంచితేనే అందులో ఎన్నో క్రిములు పుడుతున్నాయి. తనలో కాలుష్యం పేరుకుపోవడానికి వాతావరణ కాలుష్యంగానీ, ఎరువులు, పురుగు మందులు కారణాలు కాదు. తనలో పేరుకునే కాలుష్యానికి తల్లిదండ్రులు పాత్రగానీ, వపసుతో గానీ సంబంధం లేదు. నీలో చెడు పేరుకోవడానికి నీవే బాధ్యడవు. ఈ వాస్తవాన్ని గుర్తించి చెడుని వదిలిపెట్టడంలో శరీరానికి సహకరించండి.

ఒకటి నుంచి ఇ- ఆఫీస్ విధానంలో

కార్యకలాపాలు

రాజధాని ప్రతినిధి- గుంటూరు : జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలు జూన్ ఒకటో తేదీ నుంచి ఇ-ఆఫీసు విదానంలో కార్యకలాపాలు చేపట్టేందుకు ఒకటో తేదీ నుంచి తీసు కుంటున్నట్లు జిల్లాపరిషత్ డిస్యూటీ సీఈవో గంగవరపు జోసఫ్ కుమార్ తెలిపారు. జెడ్పీ కార్యాలయ సమావేశపు మందిరంలో మండల పరిషత్ కార్యాలయాల పర్యవేక్షకులు, ఈఓపీఆర్‌డీలతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జోసఫ్‌కుమార్ మాట్లాడుతూ ఇ-ఆఫీసు విధానంలో కార్యాలయాలఫైళ్లు అన్నీ ఆన్‌లైన్‌లోనే క్లియరెన్స్‌లు ఇవ్వాల్సి ఉంటుం దన్నారు. ఈపూరు, బొల్లాపల్లి, మాచవరం, రాజుపాలెం, పెదనంది పాడు, రెంటచింతల, బెల్లంకొండ, అచ్చంపేట మండలాల్లో ఇంకా బయో మెట్రిక్ హాజరు నమోదు చేయకపోవడం పట్ల ఆయన అసం తృప్తి వ్యక్తం చేశారు. ఆయా మండలాలు వెంటనే బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సంబంధిత కార్యాలయాల పర్య వేక్షకులను ఆదేశించారు. జిల్లాపరిషత్, మండల పరిషత్‌లకు 13వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.10 కోట్లను క్లియరెన్స్ లభిం చిందని, డిసెంబర్ 31 నాటికి ఆ నిధులు వినియోంచాలని ఆయన కోరారు. తొలుత జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో బి. శ్రీనివాసరావు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జెడ

మోడీ విజయోత్సవాలకు 200 కేంద్రాలు

న్యూఢిల్లీ : రెండేళ్ల పాలనాకాలాన్ని పూర్తిచేసుకున్న ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డీఏ దేశవ్యాప్తంగా 200 ప్రధాన కేంద్రాలను ఏర్పాటు చేసి తాము సాధించిన విజయాలను ప్రచారం చేయనుంది. 21 రోజుల అంటే మే 26 నుండి జూన్ 15 వరకు బీజేపీ 'వికాస పర్వ' పేరిట విజయోత్సవాన్ని జరుపుకోనుంది. ఇందుకోభాగంగా 33 బృందాలు ఎంపిక చేసిన ఆరేడు కేంద్రాలను సందర్శించి ఎన్‌డీఏ విజయగాథను వినిపిస్తారు. ఒక్కో బృందంలో ఓ కేబినెట్ మంత్రి, సహాయ మంత్రి, జాతీయ, రాష్ట్రస్తాయి నేత ఉంటారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే తాము సాధించిన విజయాలు ఎదుర్కొన్న అడ్డంగలు, పలు చట్టాలను ప్రతిపక్షాలు అడ్డుకున్న వైనాన్ని ప్రజలకు తెలియజెప్పాలని మంత్రులు, విభాగాల అధికారులకు పంపిన అంతర్గత సూచన పేర్కొంది. మే 26తో మోడీ ప్రభుత్వం రెండేళ్ల పాలనాకాలాన్ని పూర్తిచేసుకోనుంది.

మహానగరాలకు ముంపు ముప్పు

న్యూఢిల్లీ : 2050 నాటికి సముద్ర మట్టాలు పెరగనుండటంతో దాదాపు నాలుగు కోట్ల మంది భారతీయులకు ముప్పు పొంచి ఉందని యూఎన్ వాతావరణ నివేదిక పేర్కొంది. జనాభా, అభివృద్ధి కారణంగా ప్రధానంగా ముంబై కోల్‌కతా వరద ముప్పు ఎక్కువగా ఉందని తెలిసింది. ది గ్లోబల్ ఎనిరాన్‌మెంటల్ అవుట్‌లుక్ (జీఈవో-6) అంచనాల ప్రకారం ప్రధాన వాతావరణ మార్పులు మొత్తం పసిఫిక్, ఆగ్నేయ ఆసియా ప్రాంతాల్లో సంభవింస్తాయని వివరించింది. సముద్ర మట్టాలు పురగటంతో నష్టపోయే మొదటి పదిదేశాల్లో ఏడు ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే ఉన్నాయని ఈ నివేదిక పేర్కొంది. వీటిల్లో కూడా నాలుగు కోట్ల మంది జనాభాకు ముప్పుతో భారత్ మొదటి స్థానంలో ఉంది. రెండున్నర కోట్ల మందికి ముప్పుతో బంగ్లాదేశ్ ద్వాతీయ స్థానంలో.. రెండు కోట్ల మందితో చైనా మూడో స్థానంలో.. 1.5 కోట్లమందికి ముప్పుతో ఫిలిప్పీన్స్ నాలుగు స్థానంలో ఉన్నాయి. సముద్రతీర సహజమైన తీర ప్రాంతానికి ముప్పు వాటిల్లుతోంది.

రాష్ట్రపతి అవుతా : సీబీఎస్ఈ టాపర్

భోపాల్ : కావడమే కావడమే తన లక్ష్యమని మధ్యప్రదేశ్ రాష్ట్ర సీబీఎస్ఈ టాపర్ రిజూ శ్రీవాత్సవ చెబుతున్నారు. సీబీఎస్ఈ 12వ తనగతి ఫలితాల్లో 98 శాతం మార్కులతో స్టేట్ టాపర్గఆ ఆమె నిలిచింది. భారత రాష్ట్రపతి పదవి అంటే తనకు ఎంతో ఇష్టమని, అందుకే రాష్ట్రపతి కావాలని తాను కోరుకుంటున్నారు. శ్రీవాత్సవ అంటున్నది. రాష్ట్రపతి కావాలని కోరికున్నా ప్రత్యక్ష రాజకీయాల్లోకి మాత్రం రాబోనని తెగేసి చెప్పింది. నామినేటెడ్ పద్ధతి ద్వారానే తాను రాష్ట్రపతి పదవి చేపడతానని తెలిపింది. ఇటీవల కన్నుమూసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవల్ తనకు ఆదర్శమని శ్రీవాత్సవ వెల్లడించింది. వారిద్దరూ వారివారి రంగాల్లో రాణించాకని, ఆ తర్వాతే రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టారని గుర్తు చేసింది. అదే స్ఫూర్తితో తాను రాష్ట్రపతి అవుతానని చెప్పింది. దీనికోసం రాజకీయ శాస్త్రం, న్యాయశాస్త్రాన్ని డిగ్రీలో ఎంచుకుంటానని ఆమె వివరించింది. రాష్ట్రపతి కావడానికి ముందు ఐఏఎస్‌కు ఎంపికై ప్రజలకు సేవ చేస్తానని శ్రీవాత్సవ ధీమాగా చెప్పింది.

2017 నాటికి భారత్‌లో సూపర్ కంప్యూటర్

న్యూఢిల్లీ : అతి త్వరలో మన దేశంలోనే సూపర్ కంప్యూటర్ తయారుచేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రపంచంలోనే అతి ప్రముఖ దేశాల చెంతన భారత్ చేరనుంది. రూ.4,500 కోట్ల ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా వచ్చు ఏడాది మన దేశంలో మొదటిసారిగా సూరప్ కంప్యూటర్ నిర్మాణం జరగనున్నట్లు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రతరీ అశుతోష్ శర్మా వెల్లడించారు. సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ 'పరామ్' నిర్మాణాన్ని చేపట్టనుంది. ఇది ప్రపంచంలోనే అతి శక్తివంతమైన సూపర్ కంప్యూటర్‌గా రూపొందనుంది. 2017 ఆగస్టు నాటికి మొదటి కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని అశుతోష్ వెల్లడించారు. వీటికయ్యే ఖర్చు సుమారు రూ. 1,000 కోట్లు అవుతుందని పేర్కొన్నారు. వీటివల్ల ఉత్పత్తియ్యే వేడిని ఎలా నియంత్రించాలా అనే వానిపై పరిశోధన కోనసాగిస్తున్నానమని తెలిపారు వాతావరణ మార్పులను సైచించేందేకు, మందుల తయారీలోను అత్యంత సహాయకారిగా ఉంటుంది.

హోదా కోసం 'సహాయ నిరాకరణ'కు సంసిద్ధం

రాజధాని ప్రతినిధి-విజయవాడ : ఏపీకి ప్రత్యేక హోదా సాధన పమితి ఆధ్వర్యంలో నగరంలోని రాష్ట్ర సదస్సు జరిగింది. విద్యార్థులు, యువతులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, రైతులు, కార్మికులు నిర్మించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించాలని జరిగిన సదస్సులో వ్యక్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైస్ డీలర్స్ అసోసియేషన్ హాలలో విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక హోదా ఆవశ్యకతను వివరించేందుకు సదస్సులు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. కేంద్రప్రభుత్వంపై సహాయ నిరాకరణ ఉద్యమానికి సైతం సిద్ధం కావాలన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నులు నిలిపివేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏపీ ప్రత్యేక హోదా సాధన సమితి ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ, కేంద్రంలో ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చి రెండేళ్ళయినా విభజన చట్టంలోని హామీల అమలులో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. ఇటీవల ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని నుంచి ఏఏ అంశాలలో స్పష్టంమైన హామీ పొందారో ప్రటించాలని కోరారు. 12 అంశాలు ప్రధాని ముందు ఉంచినట్టు చెబుతున్నారే తప్ప వాటిలో ప్రధాని అంగీకరించిన అంశాలు ఎన్నో వెల్లడించటం లేదని అన్నారు. ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువే ఇచ్చామని రాష్ట్రంలోని బీజేపీ నాయకులు చెబుతున్నారని, ఏం ఇచ్చారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలన్నారు.

పార్లమెంటు సాక్షిగా ప్రధాని చేసిన ప్రకటనకు హక్కు లేదనే వాదన బీజేపీ నాయకులకే చెల్లుబాటయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు కేంద్రం చేస్తున్న నమ్మకద్రోహాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యపర్చి ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. 'చదువు... పోరాడు... అవగహన పెంచుకో' అనే నూతన నినా దంతో విద్యార్థుల వద్దకు వెళ్ళనున్నట్లు చెప్పారు.

నాగార్జున విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ కె. వియన్నారావు మాట్లాడుతూ, గ్రామ, మండల, నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక హోదా, ప్రత్యేక తరగతి హోదా, ప్రత్యేక ప్యాకేజిపై అవగాహన కల్పించాలని సూచించారు.

తీర్మానాలు : రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో సమితికి కార్యదర్గాన్ని ఏర్పాటు చేయాలని, జూన్ 2న 175 నియోజకవర్గాలలో అమరావతి శంకు స్థాపనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన నీరు- మట్టి ఫోటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమాన్ని పురస్కరించుకుని, అన్ని విశ్వ విద్యాలయాల్లో సదస్సును, ఆగస్టు 14న విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వాహించాలని తీర్మానించారు.

ఈ సదస్సులో మాజీ వైస్ చాన్సలర్‌లు జార్జి విక్టర్, విశ్రాంతి ఐపీఎస్ అధికారి గుర్రప్ప, బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వైవీ రావు, ప్రత్యేక హోదా సాధన సమితి జిల్లా అధ్యక్షులు పీవీమల్లిఖార్జున రాదు, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు చలసాని రామారావు, ఉప ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు గని, పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధన సమితి నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా సాధన సమితికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమితి అధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణ, గౌరవ సలహా మండలి సభ్యులుగా మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశ్రాంతి వైస్ చాన్స్‌లర్‌లు కె.వియన్నారావు, కొలకలూరి ఇనాక్, జార్జి విక్టర్, మాజీ ఎమ్మెల్సీ కె. ఎస్ లక్ష్మణరావు, ఎన్.ఎస్ రాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పీవీపీ. శర్మ, జి. అప్పల నాయుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి గుర్రప్ప, డాక్టర్ శర్మ ఎన్నికయ్యారు. కార్యదర్శి లోక్‌సత్తా పార్టీ నాయకులు చింతలపూడి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. నర్సింహారావు, సాంస్కృతిక కార్యక్రమాల విభాగం నాయకులుగా గని, హరి నాథరెడ్డి, యువజన విభాగం నాయకులుగా దేవినేని అవినాష్, రాయపాటి జగదీష్, ఉపాధ్యాయ విభాగం నాయకులను రామకృష్ణ ప్రతిపాదించారు. రైతు విభాగం, అడిటర్ల విభగం, న్యాయవాదుల విభాగం వంటి విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో విభాగానికి అన్ని సంఘాల నుంచి 10 మంది నాయకులను ఏర్పాటు చేసేందుకు ప్రస్తుతం ఎన్నుకున్న నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

సీఎంకు వికలాంగుని విరాళం

రాజధాని ప్రతినిధి- విజయవాడ : విజయవాడకు చెందిన వికలాంగుడు రాజధాని నిర్మాణానికి తన వంతుసహాయాన్ని ముఖ్యమంత్రికి అందజేశాడు. కృష్ణలంకలో నివాసముంటున్న ముత్తి జమలయ్య పొదుపుచేసి దాచుకున్న రూ. 5 వేలును రాజధాని అమరావతి అభివృద్ధి, నిర్మాణానికి ఈ మొత్తాన్ని సీఎం క్యాంప్ కార్యాలయానికి చంక్రాల కుర్చీలో వచ్చి స్వయంగా చంద్రబాబుకు అందచేసి తన పెద్దమనసును చాటుకున్నాడు. ఈ సందర్భంగా జమలయ్యను ముఖ్యమంత్రి అభినందించారు. తనకు ఇల్లు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని సమర్పించగా దానిని పరిశీలించిన చంద్రబాబు సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధితులకు ఆర్థిక సహాయం

వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురకి ముఖ్యమంత్రి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న విజయవాడకు చెందిన త్రిపుర శ్రీనివాస్‌కు రూ.25 వేలు, పేదరికంలో మగ్గుతున్న గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన టి. భావనారాయణకు రూ. 20 వేలు మంజూరు చేశారు. విజయవాడ సమీపంలోని కొండపల్లికి చెందిన వి. సునీతకు అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆమెకు రూ. 25వేలు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న తిరుమలేశ్వరికి రూ. 25వేలు పేదరికంలో మగ్గుతున్న పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల వాసి సి. వెంకట శ్రీనివాస్‌కు రూ. 10వేలు మంజూరు చేశారు. గుండె ఆపరేషన్ కోసం కె. వెంకటకృష్ణకు ఆసుపత్రికి రిఫర్ చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

స్వామి కళ్యాణంలో అపశృతులు

నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు

రాజధాని ప్రతినిధి - అన్నవరం : లక్ష్మీ వీరవెంకట సత్యనారయణ స్వామి కళ్యాణ మహోత్సవమంలో జరిగిన తప్పిదాలపై ఈ.ఓ.కె. నాగేశ్వరరావు చర్యలు తీసుకొని అధికారులకు చార్జ్ మెమోలు ఇచ్చారు.. ఈ చర్యలలో భాగంగా, పర్యవేక్షణ అధికారిణి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వీఐపీల పట్ల అలక్ష్యం వ్యవహరించి నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగుల బంధువులకు సదుపాయాలు ఏర్పాటు చేయడంతో ఇఇ వి.మకరత్నానికి చార్జ్ మెమోలు అందజేశారు. ప్రధాన అర్చకుడు కొండవీటి సత్యన్నారాయణకు వారం రోజుల సస్పెన్షన్, కళ్యాణంలో జరిగిన తప్పిదాలపై వేసిన కమిటీ సభ్యుల్లో ఒకరైన ఎండి నర్సింహ మూర్తికి కళ్యాణంలో జరిగిన లోటుపాట్లను ఈ.ఓ. కి అందజేయడం కంటె ముందుగా మీడియాకు వెల్లడించడంలో స్పెషల్ గ్రేడ్ వ్రత పురోషితుడు భావం భట్ల రవిశర్మలను విధుల నుండి తాత్కలికంగా తొలగించారు. అంతేకాకుండా నాగభట్ల రవిశర్మ ఫేస్‌బుక్‌లో స్వామి వారి కళ్యాణ తలంబ్రాలను, ముత్యాలను భక్తులు ఎవరికైనా కావలంటే తనను సంప్రదించాలని పోస్టు చేసినందుకు ఆయనను విధుల నుండి తొలగించారు. మరొక పురోహితుడు వి.వి.శర్మను ముందస్తు సమాచారం లేకుండ విధులకు హాజరు కాకపోవడంపై పూర్తిగా సర్వీసు నుండి తొలగించారు.

మొఘల్ చెరువులో.. ఆక్రమణల పర్వం

- నిద్దరోతున్న ఇరిగేషన్ అధికారులు
- ప్రత్యామ్నయం చూపినా కదలని ఆక్రమణదారులు
- నేటి నుంచి సర్వే : కమిషనర్ రవీంద్ర
- సబ్‌కలెక్టర్ సీరియస్

రాజధాని ప్రతినిధి- నూజివీడుటౌన్ : తాగు, సాగు, నీటి కోసం ఏర్పాటు చేసిన చెరువు... మెదట్లో ప్రజల దాహార్తని తీర్చినా.. రానురాను పట్టణం పెరుగుతుండటంతో ప్రజలు వాడిన మురుగు నీటిని దీన్లోకి మళింపారు. అనంతరం కొద్దికొద్దిగా ఆక్రమణలకు గురైంది. దీనికి తోడు భూముల విలువలు గణనీయంగా పెరగడంతో అక్రమార్కులకు ఇది వరంగా మారింది. ఇంకేముంది.. ఎవరి ఇష్టంవచ్చినట్లు పంచేసుకుని ప్లాట్లు అమ్మేసుకున్నారు. తాజాగా దీన్ని అభివృద్ధి చేద్దామనుకున్న ఆక్రమణల విషయం తెలిసి... అధికారులపై మండిపడ్డిరు. చెరువు వివరాలు సేకరిస్తున్నారు.

దీని అభివృద్ధిపై దృష్టి పెట్టారు. నూజివీడు పట్టణ నడిబొడ్డున ఉన్న మొఘల్ చెరువు దశాబ్దాల కాలం నుంచి ఆక్రమణలకు గురైంది. దీన్ని అరికట్టాల్సిన ఇరిగేషన్ అధికారులు చోద్యం. చూస్తున్నారు. ఫలితంగా సుమారు ఎనిమిది ఎకరాలకుపైగా చెరువు ఆక్రమణలకు గురైందన్న వాదనలు వినిపిస్తున్నాయి. నూజివీడు పట్టనంలోని మొఘల్ చెరువు ఆర్.ఎస్.నం.757 సుమారు 39 ఎకరాల విస్తీర్ణంలో పట్టఫ ప్రజల సాగు, తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేశారు. అయితే రానురాను పట్టణం పెరగడంతో పట్టణంలోని మురుగు నీటిని మొఘల్ చెరువులోకి వళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొద్ది దశాబ్దాల నుంచి చెరువు ఆక్రమణలకు గరవుతూ వచ్చింది నూజివీడు పట్టణం రోజు రోజుకూ పెరగటం, భూముల విలువ కూడా గణనీయంగా పెరుగుతుండటంతో కబ్జాదారుల కన్ను మొఘల్ చెరువుపై పడింది. పట్టణం పడిబొడ్డున ఉండటంతో పాటు మచిలీపట్నం-కల్లూరు రహదారి పక్కనే ఉండటంతో మొఘల్ చెరువు భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇంకే ముంది... రోడ్డు పక్కన గల చెరువు లెక్కన కబ్జాదారులు ఆక్రమించి గజాలు లెక్కన అమ్మకాలు ప్రారంభించారు. మరోపక్క కబ్జాచేసిన స్థలాల్లో శ్వాశత కట్టడాలు నిర్మింస్తుంటే అడ్డుకోవాల్సిన మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఇచ్చే మామూళ్ల మత్తులో జోగుతుండటంతో చెరువు కట్టపై అక్రమ శ్వాశత కట్టడాలు యథేచ్ఛగా జరిగిపో తున్నాయి. మరో పక్క చెరువు అంతర్భాగంలో రోజు రోజుకు ఆక్రమణలు చేస్తూ గజాల లెక్క రాజాల్లాగా అమ్మేస్తున్నారు. దీంతో మొగల్ చెరువు రోజురోజుకి కుంచించుకుపోతుంది. ఏ కొద్దిపాటి వర్షం కురిసిన చెరువు నిండి ఇళ్లలోకి నీరు రావడంతో వారిని మళ్లీ సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితులు ఉర్పడుతున్నాయి.

ఇది ఇలా ఉండగా నూజివీడు సబ్ కలెక్టర్‌గా బాధ్యతు స్వీకరించిన జి. లక్ష్మీశాదృష్టి మొఘల్‌చెరువు అభివృద్ధి పడింది. మొఘల్ చెరువు కట్ట ప్రాంతంలో పార్కును ఏర్పాటు చేసి మంచి పర్యాటక కేంద్రగా తీర్చిదిదాలన్న ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన చెరువు ఆక్రమణలపై, సంబంధిత అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. చెరువు విస్తీర్ణం ఎంత? ఎంతమంది ఆక్రమణదారులు ఉన్నారు. ఎంత ఆక్రమణలకు గురైంది? తది తర వివరాలతో తనకు పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలనీ, ఎట్టి పరిస్థితుల్లో చెరువును అభివృద్ధి చేయాలని ఆయన కమిషనర్‌ను ఆదేశించినట్టు తెలిసింది. చెరువును ఆక్రమించి ఇళ్లు కట్టిన వారి వివరాలను సేకరిస్తున్నాం. అసలు ఈ చెరువులో ఎంతమంది. ఇళ్లు నిర్మించుకున్నారు.. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు ఎక్కడ కేటాయించింది అనే విషయం సర్వేలో తేలుతుంది. ఇరిగేషన్ అధికారులు ముందు కొస్తే మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి ఆక్రమణలు తొలగించేందుకు మేం ఎల్లవేళాలా సిద్ధం.

రిజిస్ట్రేషన్లు సులభాంతరం

రాజధాని ప్రతినిధి- విజయవాడ : రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రెవెన్యూశాఖ యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా ముఖ్యమంత్రికి పంపిస్తామని అధికారులు తెలపారు. సీఎం ఆమోతం లభించగానే ప్రయోగాత్మకంగా విజయ వాడ, గుంటూరు, విశాఖపట్నంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయిచా మన్నారు. ఇందుకు సంబంధించిన పనులను వేగవతం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అధిక శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు నగర, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్నందున తొలిదశగా నగరాలు, పట్టణా ల్లోనే సేవా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఆపై మండాలకు విస్తరింపచేస్తారు. రిజిస్ట్రేషన్ కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతమే గాక సులభంతర మౌతుంది. ప్రధానంగా దళారులను నిరోధించడంతోపాటు డాక్యుమెంట్ రైటర్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని, ముఖ్యంగా భూముల రిజిస్ట్రేషన్ పత్రాల తయారీలో అవినీతి, అక్రమాలకు చెక్‌పెటొచ్చునని, అలాగే ఫోర్జరీ, నకిలీ పత్రాలను సృష్టించడాన్ని అరికట్టవచ్చునని అధికారులు చెబుతున్నారు. ఈ సేవా కేంద్రాల్లో స్టాంప్‌వెండింగ్ యంత్రాలు, అన్ని రకాల రిజిస్ట్రేషన్లకు అవసనమైన స్టార్జ్జ్ డాక్యుమెంట్లను ముందుగానే సిద్ధంగా ఉంచుతారు. ఇందుకు సంబంధించిన డిజిటల్ బ్యాకప్‌ను నేషనల్ ఇన్‌పర్‌మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) సమ కూరుస్తుంది. ఆస్తి రిజిస్ట్రేషన్ జరుగుతుందని చెప్పారు. ప్రత్యేకంగా తయారు చేసిన పత్రాలపై ముద్రించి ఆస్తుల కొనుగోలుదారునికి స్వయంగా అందచేస్తారు. ఈ పత్రాలను స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ (ఎస్‌హెచ్‌సీ) ద్వారా తయారు చేయిస్తున్నట్లు రెవెన్యూశాఖ అధికారులు తెలిపారు. ప్రతి రిజిస్ట్రేషన్ సేవా కేంద్రంలో ఈ సంస్థకు చెందిన ఉద్యోగులు ఉంటారని, వీరు డాక్యుమెంట్ ప్రింటింగ్ వ్యవహారాన్ని పర్య వేక్షిస్తారని చెప్పారు. ఇందుకు సంబంధించిన లావావేవీలకు వీరే బాధ్యులుగా వ్యవహరిస్తారన్నారు.

అద్దెలు పెంచితే కఠిన చర్యలు

- కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రభుత్వ కార్యాలయాల విషయంలో అద్దె నియంత్రణ చట్టాన్ని ప్రయోగిస్తాం
- పెట్టుబడుల కోసం ఆగస్టు, సెప్టెంబరులో జపాన్‌లో రోడ్‌షో

రాజధాని ప్రతినిధి- విజయవాడ : ప్రభుత్వ కార్యాలయాలకు అద్దెల భారం పెంచి ఇబ్బంది పెడితే కఠినంగా వ్యవహరిస్తామని, అద్దెనియంత్రణ చట్టాన్ని ప్రయోగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చారించారు. రెండోరోజు కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ జూన్ 27 నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత రాష్ట్రం నుంచే పరిపాలన సాగించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎల్ఈడీ బల్బులవాడకం మొదలుపెట్టాలని, ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థల కార్యాలయాల్లో తప్పనిసరిగా ఇంగుడుగుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. బకింగ్‌హామ్ కెనాల్ ప్రాజెక్టు అభివృద్ధికి సీఈవో స్థాయి అధికారిని నియమించాలని సూచించారు.

ఇకపై వారానికోసారి గృహ నిర్మాణాల ప్రగతిని సమీక్షిస్తానన్నారు. ప్రతి జిల్లాలో అభివృద్ధికి సంబంధించిన ఆయా జిల్లాల మంత్రులు, ప్రజాప్రతినిధులు, స్థానిక విశిష్ట వ్యక్తులతో సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. విశాఖపట్నం, కృష్ణా, పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, ప్రకశాం జిల్లాల వృద్ధి రేటు సగటు కంటె ఎక్కువగా ఉండగా తూర్పుగోదావరి, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల వృద్ధి రేటు తక్కువగా ఉందన్నారు. నీటి సమస్యతో బాధపడే ప్రకాశం జిల్లా తలసరి ఆదాయం.. నిరంతరం నీటితో కళకళలాడే తూర్పుగోదావరి జిల్లా తలసరి ఆదాయం కన్నా ఎక్కువగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు కేంద్రం కేటాయించిన రూ.50 కోట్ల నిధులు, 13 14వ ఆర్థిక సంఘం నిధులను సత్వరమే ఖర్చు చేయాలని సూచించారు.

15 రోజుల్లో ప్రత్యేక యూత్ పాలసీ :

జిల్లాలో ఏడు వేల అంగన్‌వాడీ భవనాల నిర్మాణం సత్వరమే చేపట్టాలని, ఒక్కో భవనానికి రూ .7.5 లక్షల ఖర్చు కానుందని చెప్పారు. వీటిని పంచాయితీరాజ్ లేదా తల్లుల కమిటీల ద్వారా నిర్మించాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో రూ. 5 లక్షల ఖర్చుతో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని, 15 రోజుల్లో రాష్ట్రంలో ప్రత్యేక యూత్ పాలసీని రూపొందించి మంత్రివర్గం ఆమోదానికి సమర్పించాలని సూచించారు.

ఆగస్టు సెప్టెంబరులో పెట్టుబడులు ఆకర్షించెందుకు జపాన్‌లో రోడ్‌షో నిర్వహిస్తా మన్నారు. పర్యాటక రంగంపై ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇంధన, మౌలిక వసతులపై ఆ శాఖ ప్రచురించిన వనామీ రొయ్యల పెంపకంలో మంచి యాజమాన్య పద్ధతులు, సుస్థిర సముద్ర చేపల వేట పుస్తకాలను, మన అంగన్‌వాడీ పిలుస్తోంది. పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తాను దేవుడు, నమ్మకాలపై మాట్లాడిన మాటలను ఒక పత్రిక వక్రీకరించి వేరే అర్థంలో రాసిందని పరోక్షంగా సాక్షిపై అక్కసు వెళ్లగక్కారు.

రాజధాని పేరుతో అరచేతిలో స్వర్గం

రాజధాని ప్రతినిధి- రాజమహేంద్రవరం : రాజధాని పేరుతో అరచేతిలో స్వర్గం చూపిస్తున్నారు... మీ పాలన నాజధానికే పరిమితమా? రాజధాని నిర్మాణంలో ఏ లొసుగులున్నాయో తెలియటంలేదు... ముందు సింగపూర్ అన్నారు... ఇప్పుడు జపాన్ అంటున్నారు' అని మాజీ ఎంపీ హర్షకుమార్ సీఎం చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన చంద్రబాబుకు లేఖ రాశారు. విదేశీ టూర్ల పేరుతో ప్రజాధానాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రైతు, డ్వాక్రా రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి వంటి హమీలను విస్మరించారని ఆ లేఖలో విమర్శించారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించకుండా పథకాలకు చంద్రన్న అంటూ పేరు పేట్టుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తన బినామీలకు బాబు అక్రమంగా భూములు కేటాయిస్తున్నారని ఆరోపించారు.

రాజ్యసభ అభ్యర్థిగా వైసీపీ నుంచి విజయసాయిరెడ్డి

రాజధాని ప్రతినిధి-హైదరాబాద్ : రాజ్యసభ ప్రభ్యత్వానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి ఉదయం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. విజయసాయిరెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శాసనసభ ప్రాంగణానికి చేరుకుని అక్కడ 11.45 నిమిషాలకు తన నామి నేషన్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె. సత్య నారాయణ (ఏపీ శాసనసభ ఇన్‌చార్జి కార్యదర్శి)కు అందజేశారు. తొలి నామినేషన్ సెట్‌పై విజయసాయిరెడ్డి పేరును పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపాదించారు.

కళత్తూరు నారాయణస్వామి, గిడ్డి ఈశ్వరి, బూడి ముత్యాలనా యుడుతో పాటు పది మంది ఎమ్మెల్యేలు దానిపై సంతకాలే చేశారు. మిగతా 3 సెట్లపై 30 మంది వైఎస్సా ర్‌సీపీ ఎమ్మెల్యేలు విజయ సాయిరెడ్డి అభ్యర్థి త్వానికి మద్దుతుగా సంతకాలు చేశారు.

ప్రకటనలకే రూ.1000 కోట్లా!

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

ఢిల్లీ : నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇస్తున్న మీడియా ప్రకటనలకు 1000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసిందని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఈ ఒక్క కర్యాక్రమాన

విదేశీ పెట్టుబడులకు

ఎర్రతివాచీ..!

- రాజధానిలో పరాయిపెత్తనం తప్పదా..!
- పేరుకు ప్రజలదే రాజ్యం.. • పెత్తందార్లదే భోజ్యం..
- 16 విభాగాల్లో పెట్టుబడులకు రంగం సిద్ధం
- 18శాతం వరకు లాభాలకు గ్యారంటీ

ప్రజా రాజధాని నిర్మిస్తామని చెబుతున్న రాష్ట్ర సర్కారు భూముల నుంచి సేవల వరకు సంస్థలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు చూస్తుంటే.. రాజధానిని విదేశీ కార్పొరేట్ సంస్థలు గుప్పెట్లో పెట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయనే అనుమానాలు కలగక మానవు.

రాజధాని ప్రతినిధి- విజయవాడ : రాజధాని అమరావతి పరిధిలో విదేశీ పెట్టుబడులకు ఎర్ర తివాచీ పరుస్తోంది. ఇప్పటికే మాస్టర్ ప్లాన్, డిటైల్డ్ మాస్టర్‌ప్లాన్, రాజధాని డిజైన్ వంటి కీలక పనులన్నీ విదేశీ సంస్థలకే అప్పగించిన సర్కారు.. మరో అడుగు ముందుకేసి అభివృద్ధి పనుల పేరుతో ఇక్కడ పెట్టుబడులు పెట్టి లాభాలు పొందవచ్చంటూ విదేశీ సంస్థలను ఆహ్వానిస్తోంది. భూములు నుంచి సేవల వరకు అన్నీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.

విదేశీ కార్పొరేట్‌కు అనుకూలంగా ప్రణాళిక...

కొద్దిరోజుల క్రితం సీఆర్‌డీఏ ప్రత్యేకంగా పీడబ్ల్యూసీ ప్రైవేటు లిమిటెడ్ ఇండియా అనే సంస్థతో ఒక ప్రత్యేక కార్యాచరణను తయారు చేయించింది. 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆపర్చునిటీస్ ఫర్ యూకే ఇన్వెస్టర్స్ ఇన్ అమరావతి - ట్వంటీ ఫస్ట్ సెంచరీ కెపిటల్' పేరుతో రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రతిపాదించింది. ఏపీ రాజధానిలో విదేశీ పెట్టుబడులకు కేంద్రం అనుమతితో పనిలేకుండా వెసులుబాటు కల్పించేందుకు సీఆర్‌డీఏ రూపొందించిన కార్యాచరణ నిబంధనావళిలో ప్రతిపాదన చేసింది.

అమరావతిలో 2020 నాటికి 163 ప్రాజెక్టుల ద్వారా రూ. 62, 972 కోట్లు, 2050 నాటికి 2,579 ప్రాజెక్టుల ద్వారా రూ.1,94 లక్షల కోట్ల మేరకు విదేశీ సంస్థల పెట్టుబడులు రాజట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది.

అయితే.. ఆ పేరుతో భూములను విదేశీ సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఒప్పందాలు కుదుర్చుకునే ప్రయత్నాలు, చేస్తుండటం, ఆనక ఆ సేవలను వినియో గించుకునే క్రమంలో రాజధాని ప్రజల నుంచి భారీగా పన్నులు వసూలు చేసుకు నేదుంకు అనుమతులు ఇస్తుందటం చూస్తే.. ఇది నిజంగా ప్రజా రాజధానా? విదేశీ ప్రైవేటు రాజధానా? అనే అనుమానం కలగక మానదు.

16 విభాగాల్లో విదేశీ పెట్టుబడులు... ఇప్పటికే ఇండో - యూకే ఆస్పత్రి ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం విదేశీ సంస్థకు అవసరమైన భూముల కేటాయింపునకు రంగం సిద్ధం చేసింది. లండన్‌కు చెందిన కార్పొరేట్ సంస్థకు 1200 ఎకరాల కేటాయిచేలా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రాజధానిలో 16 విభాగాల్లో విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించి పెట్టుబడులపై దాదాపు 9 నుంచ 18 శాతం లాభాల గ్యారంటీ ఇస్తూ ఒప్పందాలు చేసుకోనుంది.

మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు, కృష్ణా రివర్ ఫ్రంట్ అభివృద్ధి, డర్ట్ యుటిలిటీస్ (రోడ్డు పక్కన ఫైబర్ కేబుల్స్ వేసేందుకు నిర్మాణాలు), వరద నివారణ చర్యలు, వేస్ట్ వాటర్ కలెక్షన్-ట్రీట్‌మెంట్ సిస్టమ్, మంచినీటి సరఫరా విభాగం, విద్యుత్ సరఫరా, ప్రభుత్వ అధికారులకు గృహ నిర్మాణం, ప్రజలకు 14వేల ఇళ్లు, 1300 హెక్టార్లలో పారిశ్రామిక జోన్ అభివృద్ధి, సిటీ ఎక్స్‌ప్రెస్ హైవే అభివృద్ధి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌ముంట్, వైద్య రంగం, నాలెడ్జ్ సిటీలో యూనివర్సిటీలు తదితర విద్యాసంస్థ అభివృద్ధి, మీటింగ్స్ ఇన్సెంటివ్స్ కాన్ఫరెన్స్ ఎడ్యుకేషన్ (ఎంఐసీఈ) వంటి రంగాల్లో విదేశీ పెట్టుబడులను నేరుగాను, పీపీపీ ((ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్), బీవోటీ (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతుల్లో ప్రభుత్వం అవకాశం ఇస్తుండటం గమనార్హం. అదే జరిగితే రోడ్డు వేసి టోల్ ట్యాక్స్ వసూలు చేసినట్టే రాజధానిలో విదేశీ సంస్థలు పెట్టుబడులు రాబడ్డుకునేందుకు, సేవల పన్ను వసూళ్లకు ప్రభుత్వమే నేరుగా అవకాశం కల్పించడంతో రాజధాని ప్రజలపై అదనపు భారం తప్పదు.

ప్రపంచస్థాయి నగరంగా 'అమరావతి'

- వాసిరెడ్డి వెంకటాద్రి పుస్తకావిష్కరణ సభలో సీఎం చంద్రబాబు

రాజధాని ప్రతినిధి- విజయవాడ : శాతవాహనుల కాలంలోనే అతిపెద్ద వాణిజ్యకేంద్రంగా వెలుగొందిన అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకొస్తానని సీఎం చంద్రబాబునాయుడు చెప్పారు. సుప్రసిద్ధ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు రచించిన 'అమరావతి ప్రభువు- వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు' అనేక పుస్తకాన్ని శేషసాయి కళ్యాణమండపంలో సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశాన్ని కొందరు అడుగడునా రాజకీయం చేశారని, తానునూతన రాజధానికి అమరావతి నామకరణం చేసిన తర్వాత ఎవరూ విమర్శించలేకపోయారన్నారు. మన ఆచార సాంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా అమరావతి రాజధాని నిర్మాణం వుంటుందన్నారు. తాను అనుకుంటే రాజధాని మరొకచోట ఏర్పాటు చేసేవాడినని, కాని నాయకులు స్వార్థంతో వ్యవహరిస్తే భావితరాలకు మారుతుందన్నారు. అమరావతి పర్యాటక కేంద్రంగా తీర్యిదిద్దుతామని, చెన్నయ్, లండన్ మ్యూజియంలలో వున్న అమరావతి కళాఖండాలను కూడా తెప్పించి దేశం గర్వించేస్తాయిలో ప్రపంచ బైద్ధ అధ్యయన కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, చంద్రబాబు చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐటీని అభివృద్ధి చేయగా. ఇప్పుడు పోర్టుల అభివృద్ధి దృష్టిపెట్టానన్నారు. ఓడరేవుల ఆధార ఆర్థిక వ్యవస్థగా రూపొందితే ఏపీ భవిష్యత్తు ఉజ్వల రీతిలో వుంటుందన్నారు. రెండు శతాబ్దాల తర్వాత కూడా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడ్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారంటే ఆయన ఎంత ప్రజారంజకంగా పాలించారో అర్థమవుతుందని, ఆయన ధన్యజీవి అని కొనియాడారు. అమరావతి విశిష్టమైనదని, గౌతమీ పుత్ర శాతకర్ణి ఈ ప్రాంతం నుంచే వచ్చారని గుర్తు చేశారు. తాను జపాన్‌లో పర్యటించినప్పుడు అక్కడ బౌద్ధాన్ని ఆచరించేవారు బుద్ధిజం అమరావతి ప్రాంతం నుంచే వచ్చిందని తమకు చెప్పారని తెలిపారు. అలాగే లండన్‌లో పర్యటన సందర్భంగా అక్కడ మ్యూజియంను సందర్శిస్తే గ్యాలరీలుండగా, వాటిలో ఒకటి గ్రీసు, మరొకటి అమరావతి గ్యాలరీ అన్నారు. దానికి అమరావతి గ్యాలరీ అని ఎందుకు నామకరణం చేశారని ప్రశ్నించగా, ప్రపంచంలో అమరావతి ఉత్కృష్టమైనదిగా వారు తనకు చెప్పారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అక్కడ ఇండియన్ మ్యాప్ వేసి అమరావతి చూపించారని, ఆరోజుల్లోనే సౌత్ ఈస్ట్ ఏసియన్ దేశాలకు వాణిజ్య కేంద్రంగా ఇది భాసిల్లిందని తెలిపారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు వ్యక్తిత్వాన్ని అమరావతికి వున్న చరిత్రను వివరించారు. పుస్తక రచయిత పొత్తూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెంకటాద్రి నాయుడిపై దుష్ప్రచారం జరిగిందని, తాను నిజానిజాలు నిర్ధారించు కోవటానికి చిరాత్రిక ఆధారలతో పరిశోధన చేశానని, ఎన్నో అధ్యయనాల తర్వాత ఆ విమర్శల్లో వాస్తవికత లేదని తేలిపోయిందన్నారు.

ఈస్ట్ ఇండియా కంపెనీవారు వెంకటాద్రినాయుడి జమిందారీని బలహీన పర్చటానికి అనేక ప్రయత్నాలు చేయగా, చింతపల్లి వదిలేసి అమరావతిలో తమ వంశానికి భూములున్నాయని, స్మృతి చిహ్నాల ఏర్పాటుకు, అభివృద్ధికి ప్రభుత్వానికి ఇస్తామని వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు బంధువులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఐవైఆర్ కృష్ణారావు, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్యేబొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెస్కో అధిపతి విజయకుమార్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హార్టీకల్చర్‌కు పెద్ద పీట

ఉద్యానవన ప్రదర్శనల్లో సీఎం చంద్రబాబు

రాజధాని ప్రతినిధి- విజయవాడ : వ్యవసాయ రంగానికి హార్టీ కల్చర్ గుండెకాయలా నిలుస్తోందని, రాష్ట్రంలో 40 లక్షల ఎకరాల్లోని సాగు వ్యవసాయరంగంలో 1 కోటి 30 లక్షల ఎకరాల్లో సాగుచేసే వివిధ రకాల పంటల ద్వారా వచ్చే ఆదాయంతో సరిసమానమవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. మన ప్రాంత రైతులు దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనే కాక ఆమెరికా, చైనా, ఆఫ్రికా వంటి దేశాల్లో కూడా విశేషమైన ప్రతిభను కన బరుస్తున్నారని కొనియాడారు. స్థానిక లయోలా కాలేజి ప్రాంగణంలో రాష్ట్రస్థాయి ఉద్యానవన ప్రదర్శనను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా 'హార్టికల్చర్ హబ్' గా రూపుదిద్దుదానని ప్రకటించారు. మార్టీకల్చర్, డెయిర్, ఫషరీన్‌కు ఉజ్వల భవిష్యత్ వుందని, ప్రస్తుతం 40 లక్షల ఎకరాల విస్తీర్ణలో వున్న పండ్ల తోటల సాగుని కోటి 20 లక్షల ఎకరాలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలోనూ, పండ్ల సాగులోను, విస్తీర్ణస్థాయి గణనీయంగా ఉన్న పంటలో నాణ్యత, తక్కువ దిగుబడి వంటి కారణాల మూలంగా ఇక్కడ పండించే పంటలకు సరైన అంతర్జాతీయ మార్కెట్ ధరను పొందలేకపోతున్నామన్నారు.

నాణ్యతతో కూడిన ఉత్తను ఉద్యాన పంటలను రైతు నుండి మార్కెట్ స్థాయి వరకు చేరవేసేలా సంబంధిత కంపెనీలతో సమన్వయం చేసుకునేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు రుణమాఫీ అందించామని, అదే సందర్భంలో హర్టికల్చర్ రైతుల రుణమాఫీపై పలువురు చేసిన విజ్ఞప్తులను, సూచనలను పరిగణలోనికి తీసుకుని ఈ ఏడాది ప్రతి ఉద్యా నవన రైతులకు రూ. 10 వేలు చొప్పున రుణమాఫీని వర్తింపచేశామన్నారు. రాష్ట్రంలో 24 గంటలు విద్యుత్తును అందించగలుగుతున్నామని, నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ మోటార్లను ఇంటి నుండే సెల్‌ఫోన్‌తో నియంత్రించే

సాంకేతికతను రైతులను అందుబాటులోకి తీసుకువస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సేంద్రియ ఎరువుల విధానాన్ని ప్రోత్సాహిస్తున్నామని ఇందుకోసం మెట్రిక్‌లన్నుకు అందిస్తున్న రూ. 1500 సబ్సిడీకి అదనంగా మరో రూ. 500 సబ్సిడీని పెంచుతా మన్నారు. 13వేల గ్రామాల్లో చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని అమలు చేయడం ద్వారా సేంద్రియ ఎరువుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రపంచానికి హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే దిశలో భాగంగా ఇక్కడ రైతులు పండించిన కూరగాయాలు, పండ్లు ఇతర ఉత్పత్తులను విమానాలు, ఓడలు, రైళ్ళ ద్వారా ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేసేందుకు తోడ్పాటు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. వ్యవసాయశాఖ మంత్రి ప్రతిపాటి పుల్లారావు మాట్లాడుతూ హార్టికల్చర్ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జెడ్పీ చైర్మన్ గద్దె అనూరాధ, విజయవాడ మేయర్ కోనేరు శ్రీధర్, పుడ్‌ప్రోససింగ్ సెక్రటిరీ గిరిజా శంకర్, హార్టీకల్చర్ కమిషనర్ చిరంజీవి చౌదరి, పుడ్ ప్రోసెసింగ్ సీఈఓ వై.యస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయపూడిలో టాప్‌లెస్ కార్

పెళ్లిళ్లకు ప్రత్యేకం

రాజధానిగా రంగులు సంతరించుకుంటున్న రాయపూడిలో పెళ్లిళ్ల కోసం టాప్‌లెస్ కార్లను ఏర్పాటు చేశారు కేజీఎన్‌కార్ ట్రావెల్స్ అధిపతి షేక్‌సుభానీ... ఇకపై ఈ మండలంలో పెళ్లికుమారులకు ఎంచక్కా ఈ కారులు అందుబాటులో ఉంటాయి. ప్రసుతం ఆయన దగ్గర మారుతీ డిజైర్ సఫారీ, టవేరా, స్కార్పియో, స్విఫ్ట్, ఫియట్ కారులు ఉన్నాయి. ఈ ట్రావెల్స్ వల్ల ఆరుగురు ఉపాధి పొందుతున్నారని సుభానీ తెలిపారు. తను మొదట కొన్న యాక్సెంట్‌కారును రీ మోడలింగ్ చేసి టాప్‌లెస్ కారుగా మార్చానని, దీన్ని కేవలం పెళ్లిళ్లకు మాత్రమే అద్దెకిస్తానన్నారు. ఈ మండలంలో షేక్ సుభానీ కేజీఎన్ కార్‌ట్రావెల్స్ తెలియని వారుండరు. సుభాని తండ్రి అన్వర్ భాషా ట్రాక్టర్ యజమానిగా అందరికి సుపరిచితుడు. ఎవరి పొలాలు దున్నాలన్నా ఈ మండలంలో అందరూ ఆయన దగ్గరకే వచ్చేవారు. అలా అందరికీ పరిచయమైన అన్వర్ హఠాత్ మరణం తర్వాత సుభానీ ఒక కారు కొనుక్కొని ట్రావల్స్‌కు నడుపుకునేవారు. ఆ తరువాత ఇతని దగ్గర మరో ఐదు కారులు కొన్నారు. అంతేకాదు సరసమైన ధరలకు అద్దెకారులు కావాలంటే సుభానీ కార్లే బెస్ట్ అని ఇక్కడివారంతా అంటుంటారు. హృదయసంబంధిత రోగులకు, పేషంట్లకు, గర్భిణీలకు, అస్వస్థతలో ఉన్న వారికి అర్ధరాత్రి ఫోను చేసినా ఎలాంటి ఛార్జి వసూలు చేయకుండా కారు పంపుతారు. ఒకవేళ డ్రైవర్లు అందుబాటులో లేకుంటే తనైనా వస్తారని, ఇలాంటి వారు తమ ఊర్లో ఉండటం అదృష్టమని ప్రాణాపాయ స్థితిలో నుంచి బయటపడిన వారు చెబుతున్నారు.



రాజధాని ప్రతినిధి - అమరావతి

జూన్ 27 నాటికి అమరావతికి రావాల్సిందే

ఉద్యోగులకు సర్క్యులర్ జారీ

రాజధాని ప్రతినిధి- హైదరాబాద్ : జూన్ మాసాంతం నుండి ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నుండే పూర్తిస్థాయిలో పరిపాలన సాగించాలని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా మరో ముందడుగు వేసింది. జూన్ 27వ తేదీకల్లా వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయానికి హైదరాబాద్ నుంచి తరలి రావాలని హెచ్‌ఒడిలు, ప్రభుత్వ సంస్థల అది ,కారులకు సర్క్యులర్‌ను జారీ చేసింది.



హెచ్‌ఒబిలు, ప్రభుత్వ కార్యాలయాల తరలింపుపై ఆ సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొంది. 9, 10 షెడ్యూల్ సంస్థలు మినహా అన్ని కార్యాలయాలు 27 కల్లా తరలి రావాల్సిందేనని అందులో ఇప్పటికే భవనాల ఎంపికను పూర్తిచేశారని తెలిసింది. ఒక వేళ ఆ భవనాలు నచ్చితే తక్షణమే 3 సం॥ల పాటు వాటిని లీజుకు తీసుకుంటూ ఒప్పందాలు చేసుకోవాలని ఆ సర్క్యులర్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అమరావతికి తరలివెళ్లేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అయితే అక్కడ తగిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఇంకా ఎంతో ఉందని సచివాలయ ఉద్యోగులు పేర్కొంటూన్నారు.

ఇటీవలనే సచివాలయ ఉద్యోగులు, మహిళా ఉద్యోగునులు సైతం ప్రత్యేకంగా బస్సులలో అమరావతిని సందర్శించారు. రాజధాని నిర్మాణ పనులను తిలకించారు. హైదరాబాద్‌కు వచ్చిన అనంతరం తరలే విషయంపై తగిన నిర్ణయాన్ని తీసుకుంటామని ఆనాడు మహిళా ఉద్యోగులు స్పష్టం చేశారు. పది రోజుల క్రితం సచివాలయ ఉద్యోగ సంఘాల జెఏసి సమావేశమై అక్కడ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే అక్కడికి వెళ్లేవారికి వెంటనే బదిలీ ఉత్వర్వులను జారీ చేయాలని తద్వారా టిఎలు, డిఎలతో పాటు ఇంటి సామాగ్రి తరిలింపునకు అవసరమయ్యే మొత్తాలను అడ్వాన్సుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే.

పలువురు ఉద్యో గులు గడువు తేదిలోగా అమరావతికి వెళ్లేందుకు తమ అసక్తతను వ్యక్తం చేశారు. ఇంత వరకు బదిలీ ఉత్తర్వులే ఇవ్వకుండా అప్పటికప్పుడు తరలివెళ్లాలంటే ఎలా అంటూ వారు ప్రశ్నించారు. అంతేగాక తమపిల్లల స్థానిక అంశాన్ని ఇంకా ప్రభుత్వం తేల్చలేదని, అది తేల్చకుండా వెళ్లడం ఎలా సాధ్యమవుతుందని కొందరు జెఏసి నాయకులు పేర్కొన్న విషయం తెలిసిందే. ఎక్కువ మంది మాత్రం డిజెంబరు వరకు ఇవ్వాలని కోరుతుండగా, కొత్తగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారు మాత్రం వెంటనే తరలివెళ్లేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారు. అయితే ఐఎఎస్ అధికారులు మాత్రం డిసెం బరు వరకు గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి.ఠక్కర్‌ను కోరారు.

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.